The Chintamani.

A MONTHLY TELUGU MAGAZINE

PUBLISHED BY N. SUBBARAU B A. & B L.

Vol.5] RAJAHMUNDRY: DECEMBER, 1895. [No. 6.

CONTENTS.

RAJAHMUNDRY

Printed for the Proprietor by K Seshagiri Rao
at the Vivekavardhani Press
1895.

విషయసూచిక.

మాత్రమే కాక ద్రేక్కాణము మొదలయిన యితర యవనపదములుగూడ మన సిద్ధాంత గ్రంథములయందుఁ గనఁబడుచున్నవి ఇప్పటివారివలె మన పూర్వులు తామే సర్వజ్ఞుల మనియు తమపూర్వులు చెప్పినదొక్కటియే సత్యమనియు భావించుకొనువారు కానందున, అప్పటివారు తాము కృషిచేసి శాస్త్రజ్ఞానమును వృద్ధిపఱిచియు తమకుఁ దెలియని దాని నితరదేశస్థులవలన గ్రహించియు నభివృద్ధిచెందుచుండిరి ఇటీవలఁ బండితరాయలని ప్రసిద్ధిఁజెందిన జయసింహ మహారాజుగారి యాస్థాన విద్వాంసుఁడుగా నుండిన జగన్నాథ పండితులవారును సిద్ధాంత సమ్రాట్టను పేరితో నరబ్బీభాషలోనుండి మిజాస్తీనామక గ్రంథమును సంస్కృతమున రచియించెను జగన్నాథపండితులవారు తమ గ్రంథావతారికలో

శ్లో॥ గ్రంథం సిద్ధాంతసమ్రాజం సమ్రాట్ రచయతి స్ఫుటమ్
తుష్ట్యై శ్రీజయసింహస్య జగన్నాథాహ్వయఃకృతీ.
అరబీభాషయా గ్రంథో మిజాస్తీ నామకస్స్థితః
గణకానాం సుబోధాయ గీర్వాణ్యా ప్రకటీకృతః.

అను శ్లోకములతోఁ బయియంశములను విశదపఱిచిరి తామే సర్వజ్ఞులమన్న గర్వమును దామితరులవలన నేర్చుకొన్నచో గౌరవలోపమను దురభిమానమును గలవారెవ్వరును వృద్ధినొందక క్రమక్రమముగా క్షీణదశకువత్తురు. ఇట్టి దురభిమానము మనదేశము నందుఁ బ్రబలి సర్వమును మన శాస్త్రములలోనే కలదనియు మన మితరులవలన నేర్చుకొనవలసిన దేదియు లేదనియు దురభిప్రాయము బలపడ నారంభించినది మొదలు శాస్త్రజ్ఞాన మంతకంతకు వృద్ధినొందక క్రమక్రమముగా క్షీణదశకువచ్చుచుఁ దుదకిప్పటి హీనదశకు వచ్చినది ఈ మధ్యకాలములో నొక్క భాస్కరాచార్యులవారు దక్క చక్కని సిద్ధాంతగ్రంథములను రచియించినవారెవ్వరును లేరు భాస్కరాచార్యులవారు సిద్ధాంతశిరోమణియను జ్యోతిశ్శాస్త్రమును తన కొమారితపేర లీలావతియను గణిత శాస్త్రమును రచియించిరి ఈయన సిద్ధాంత శిరోమణిలోని గోళాధ్యాయమునఁ దాను జననమొందినది శక సంవత్సరము ౧౦౩౬ అనియు, తాను గ్రంథరచనచేసినది ముప్పదియాఱవయేటననియు, ఈ క్రిందిశ్లోకమునఁ జెప్పికొనియున్నాఁడు—

శ్లో॥ సగుణపూర్ణమహీసమశకనృపసమయే ఽభవన్మమోత్పత్తిః
రసగుణవర్షేణమయా సిద్ధాంతశిరోమణీరచితః.

దీనినిబట్టి యీయనపుట్టుక క్రీస్తుశకము ౧౧౧౪వ సంవత్సరమనియు, గ్రంథరచన ౧౧౫౦వ సంవత్సరమనియు స్పష్టమగుచున్నది

మనపూర్వులు గ్రీకులనుండి సిద్ధాంతవిషయముల ననేకములను గ్రహించినను మన సిద్ధాంతములయందు క్రీస్తుశకమునకుఁ బూర్వమున రెండవశతాబ్దమునఁ బ్రసిద్ధుఁ డయియుండిన టాలమీయను గ్రీకుపండితుఁడు వ్రాసిన విశేషాంశము లేవియుఁ గాన రావని చెప్పుచున్నారు. మన పూర్వులు రాశిచక్రము మొదలయినవాని నాతనికాలము

నకుఁ బూర్వమునందే గ్రీకులనుండి గ్రహించియుందురు. లేదా, మనవారి కాలని గ్రంథము లభింపక యితరులు రచియించిన ముహూర్త జాతక సిద్ధాంతగ్రంథములు మాత్రమే లభించినవైన నుండవచ్చును

యూరపుఖండములో ౧౫౪౩ వ సంవత్సరమునందు పరలోకగతుఁడయిన కోపర్నికస్సను జర్మను పండితుఁడు సయుక్తికముగా స్థాపించువఱకును భూభ్రమణ సిద్ధాంతము వ్యాపింపలేదు ఈ భరతఖండములో హూణశక మయిదవ శతాబ్దములో నుండిన యార్యభటాచార్యులవారు వరాహమిహిరాచార్యుల వారికిఁ బూర్వమే భూభ్రమణసిద్ధాంతమును బోధించిరిగాని యది ప్రబలక భూమి మధ్యగా స్థిరముగా నుండి దాని చుట్టును సూర్యచంద్ర నక్షత్రాదులు తిరుగుచున్నవన్న యాసిద్ధాంతమే నేఁటివఱకును వ్యాపించియున్నది గ్రహాదులగతులు మొదలయినవి మన పూర్వులకుఁ దెలియునుగాని వానికిని భూమికిని గల దూరములు సరిగా తెలియవు అప్పుడు సహితము నళికాదియంత్రములు కొన్ని యుండినను, గ్రహవేధకయి యిప్పుడున్నరీతి దూరదర్శక యంత్రాదు లాకాలములో లేనందున నిప్పుడు తెలిసికొన్న యనేకాంశములు వారి కప్పుడు తెలియుట యసాధ్యమయ్యెను.

జ్యోతిశ్శాస్త్రసంగ్రహము.

ఈగ్రంథమును రచియించుటకయి నేనింగ్లీషుభాషలోనున్న కొన్ని జ్యోతిష గ్రంథములను జదువుటయేకాక సంస్కృతభాషలోనున్న సూర్యసిద్ధాంతము సిద్ధాంత శిరోమణి పంచసిద్ధాంతిక మొదలయిన సిద్ధాంతగ్రంథములను సహితము చదివినాను. ఇప్పుడున్న సూర్యసిద్ధాంతమునకును వరాహమిహిరాచార్యులవారి పంచసిద్ధాంతికలో వివరింపఁబడిన సూర్యసిద్ధాంతమునకును బహువిషయములయందు భేదమున్నది ఏకాలమునం దెవ్వ రేయేభాగములను సంస్కరించుచువచ్చినారో నిశ్చయించుట శక్యము కాకపోయినను, ఇప్పుడున్న సూర్యసిద్ధాంతము సంస్కరింపఁబడి వృద్ధిచేయఁ బడినదయినట్టు స్పష్టపడుచున్నది.

ఈ పుస్తకమునందు సాధ్యమయినంతవఱకు పారిభాషిక పదములనువిడిచి సర్వ జనులకును సుగమముగా నుండునట్లు సులభశైలినే యుపయోగించినాను పటములు లేనియెడల విషయము సుబోధముగా నుండదని యాయా సత్యములను వివరించు పటముల నిం దేఁబదింటికంటె నెక్కువగా బహువ్యయముతోఁ జేయించి వేయించి నాఁడను ఈ శాస్త్రజ్ఞానము వ్యాపించనపక్షమున జనులలో నిప్పుడుగల మూఢ విశ్వాసము లనేకములు తొలఁగవచ్చును ఆంధ్రదేశస్థులును విద్యాశాఖవారును నాకు తగినప్రోత్సాహమును గలిగింతురుగాక!

రాజమహేంద్రవరము }
౨౭ నవంబరు ౧౮౯౫ }

కం. వీరేశలింగము.

అమ్మట తాము నందిగర్భములోఁ జేరి రాత్రి నిద్రఁజెందిరి. ఉదయమున నొక వృద్ధాంగనవచ్చి నందికేశ్వరుఁ బూజించి, గర్భములోనున్న స్వాములవారినే దైవముగా భావించి యామె తెచ్చిన పెరుగు బెల్లము మొదలగు పదార్థములను వారికి సమర్పించెను. అందులకు స్వాములవారు సంతసించి, ఆపదార్థముల నన్నిటిని భుజించిరి. పెరుగు మిక్కిలి పుల్లగానుండుటవలన అదివరకు స్వాములవారికి భంగువలనఁ గలిగిన మత్తు వదలెను. తరువాత వారు పర్వతప్రాంతములకుఁబోయి నర్మదానదీ జన్మస్థానమును జేరిరి.

దయానందులవారికి చతుర్వేదములును, యజుర్వేదములోని ఈశోపనిషత్తు తప్ప తక్కిన మతగ్రంథములయందు నమ్మకము లేదు.

౧౮౮౧ వ సంవత్సరములో గౌడ, నవద్వీపము, కాశీమొదలగు పట్టణములలో నుండు ౩౦౦ మంది పండితులు దయానందుల వారితో మతవిషయములనుగూర్చి వాదించుటకై సభఁజేరిరి. అప్పుడు దయానందులవారి యభిప్రాయములకు భిన్నముగా క్రింది నిబంధన లేర్పఱుపఁబడినవి.

(౧) బ్రాహ్మణములు మంత్రములతో సమానములనియును, ఇతర స్మృతులు మనుస్మృతికంటె తక్కువవి కావనియును,

(౨) విష్ణువు, శివుఁడు, దుర్గ మొదలగు హిందూదేవతలపూజ, శ్రాద్ధములు జరిగించుట, గంగాస్నానములు మొదలగునవియు శాస్త్రసమ్మతములనియును,

(౩) అగ్నినిగూర్చి ఋగ్వేదములోఁ జెప్పఁబడిన ప్రథమమంత్రములో 'అగ్ని' అను పదముయొక్క ముఖ్యార్థము నిప్పు అనియును, రెండవయర్థము దేవుఁడనియును,

(౪) మోక్షార్థమై యజ్ఞాదిక్రతువులు చేయఁబడవలెననియు,

ఆ పండితసభలో నిశ్చయింపఁబడినవి. దయానందులవారు వృద్ధాప్యములో నుపన్యసించుటయే కాక, గ్రంథరచనయందుఁ గూడ కాలము గడపుచుండిరి. ఆయన మరణాత్పూర్వము వేదములలో సగభాగము హిందీభాషలోనికి భాషాంతరీకరించిరి. ఆయన ముఖ్యాభిప్రాయములు 'ఋగ్వేదాది భాష్యభూమిక' యను గ్రంథమునందు వ్రాయఁబడియున్నవి. మతవిషయములనుగూర్చియు, సంఘకులాచార విషయములను గూర్చియు, శ్రీ స్వాములవారి యభిప్రాయములను 'సత్యార్థప్రకాశ' మను గ్రంథము నందు వ్రాయఁబడి యున్నవి.

వృద్ధాప్యమందాయన స్థూలకాయుఁడయ్యెను. ఆయన ౫౯ వ సంవత్సరము నందు అజిమిరుపట్టణములో ౧౮౮౩ వ సంవత్సరము అక్టోబరు ౩౦ వ తేదిని కాలధర్మునొందెను. వారి శిష్యబృందము వేదములనుండి మంత్రములను జదువుచు దహ

నాది సంస్కారములను విధ్యుక్తముగా జరపిరి. రెండుమణుగులు చందనము, ఎనిమిది మణుగుల కట్టెలు, నాలుగుమణుగులు నెయ్యి రెండుసేర్లన్నర హారతికర్పూరము దహనకార్యమునం దుపయోగింపఁబడినవి.

హిందూ మతగ్రంథములలో దయానందులవారు ఇష్టమువచ్చినవాని నంగీకరించి తమకుదోఁచిన యర్థములఁ జెప్పుచు, అట్టి యభిప్రాయముల నంగీకరించనివారు మూర్ఖులని భావించుచుండిరి. గడచిన రెండువేల అయిదువందల వత్సరములలోను పండితులచే వ్రాయఁబడిన నిఘంటులు, వ్యాఖ్యానములు మొదలగునవి సరియైనవి కావనియు, తాము చెప్పినదిమాత్రము నిజమనియును దయానందులవారి యభిప్రాయము వారు వాగ్వాదములఁ జేయునప్పుడు, వారి ప్రతిపక్షులనుగూర్చి పరిహసించు శిష్యులనెప్పుడు సన్నిధానమందుంచుకొనుట యలవాటు. వారు కాశీలో వాదము చేసినప్పుడుకూడ నిట్లే చేసిరి. సభ రెండవదినమున ప్రతిపక్షులుకూడ కొందఱిని తీసికొనివచ్చి దయానందులవారు చెప్పినదానినెల్ల నపహసించుచు కరతాళన ధ్వనులు చేయసాగిరి. అటుపిమ్మట దయానందులపక్షము వారిబలముతగ్గి వారి కపజయము కలిగినదట.

వేదము లనంతములనియు, అవి వాని వర్తమానస్థితియందే ప్రథమములోఁ బుట్టినవనియును దయానందులవారి యభిప్రాయము. శబ్దము శాశ్వతమనియు, అందువలన వేదములుకూడ శాశ్వతములనియు, దయానందులవారు వాదించిరి. 'గౌ' శబ్దములో 'గ' అనునదియు, 'ఔ' అనునదియు శాశ్వతములనియును, పృథివ్యాప స్తేజో వాయువులు. ఈ రెండుశబ్దములను కలిపి 'గౌ' అను రూపము నొసఁగినవనియును వారు వాదించిరట. ఈవాదము సరియైనయెడల, ప్రతిగ్రంథము శాశ్వతమనియే చెప్పవచ్చును.

సంహితమాత్ర మీశ్వరప్రేరితమనియు, బ్రాహ్మణములు కావనియు నిశ్చయించుట కేమికారణమని కాశీలోనుండు రాజా శివప్రసాదుగా రొకప్పుడు దయానందులవారి నడిగిరి. అందులకు 'సంహిత ప్రత్యక్షప్రామాణ్య' మని జవాబుచెప్పిరి. అందుపైని 'బ్రాహ్మణములుకూడ ప్రత్యక్షప్రామాణ్యములే' అని శివప్రసాదుగారు చెప్పఁగా దయానందులవారు మాఱుపలుకకైరఁట.

వేదము లీశ్వరప్రేరితములని దయానందులవారి యభిప్రాయము, 'వేదములలో వ్రాయఁబడిన ప్రత్యంశము సత్యమనియును వర్తమానమందుఁగల పొగయోడలుఁ ధూమశకటములు, మొదలగు నవన్నియు వేదములు పుట్టినకాలమునకే జనులకుఁ దెలియుననియు వేదములనఁగా దివ్యజ్ఞానమనియు, వానికి తెలియనిసంగతి లేదనియు' దయానందులవారు వాదించినట్లు మాక్సు ముల్లరుదొరవారు వ్రాయుచున్నారు.

దయానందులవారి వ్యాఖ్యానములు సరియైనవికావనియు, వారికి భూగోళ శాస్త్ర మేమియు తెలియదనియు, ఆయనకు సామాన్య వివేకము లేదనియు, కూడ దొరవారు వ్రాయుచున్నారు.

దయానందులవారి వేదార్థమును సమ్మతించిన కొందఱు ఉత్తరహిందూస్థానమందును పంజాబుదేశమందును 'ఆర్యసమాజముల' ను పేరిట కొన్ని సంఘములు నేర్పఱచి, లాహోరు పట్టణములో వేదపాఠశాలను స్థాపించి, 'ఆర్యపత్రిక' యను పూణవార్తా వారపత్రికను బ్రచురించుచున్నారు.

ఫార్కుహర్ దొరవారు వ్రాసిన 'ఆర్యసమాజ్' అను గ్రంథములో దయానందుల వారి మతాభిప్రాయములనుగూర్చి విశేషముగా వ్రాసియున్నారు.

దయానందులవారి యభిప్రాయములు సర్వజనసమ్మతములు కావనియును, వర్తమానమందు వాని నంగీకరించువారు కొందఱున్నను, క్రమక్రమముగా వారి సంఖ్య తగ్గిపోవుననియు, నాకరు వ్రాయుచున్నారు. వీరి మతాభిప్రాయములను గూర్చి మరొకప్పుడు సంపూర్ణముగా వ్రాయఁదలఁచి ప్రస్తుతమింతటితో విరమించుచున్నాము.

ది హానరేబిల్ కాశీనాథ త్రియంబక తైలాంగు సి. ఐ. ఇ.

౧౮౫౦ వ సంవత్సరమున నొక మర్యాద కుటుంబమునందు టిలాంగుగారు జననమొందిరి. ఈయన సారస్వత బ్రాహ్మణుఁడు. ఈయన తండ్రిగారగు బాబాజీ రామచంద్రగారు ఫోర్బసు కంపెనీలో నొక యుద్యోగస్థులు టిలాంగుగారి పిన తండ్రియు, పాలకతండ్రియునగు త్రియంబక టిలాంగుగారికిఁగూడ ఆకంపెనీలోనే యుద్యోగము. టిలాంగుగారు తొమ్మిది వత్సరముల ప్రాయ మప్పుడే ఎలిఫిన్‌స్టను పాఠశాలకు విద్యాభ్యాసమునకై పంపఁబడెను. ౧౮౬౪ వ సంవత్సరములో ఎలిఫిన్‌స్టను శాస్త్రపాఠశాలలోఁ బ్రవేశించి, అప్పడు ప్రధానోపాధ్యాయులైన ప్రొఫెసరు హ్యూలింగ్సుగారియొద్దను, ప్రొఫెసరు ఆక్సెన్‌హామ్, ప్రొఫెసరు కాండీ, డాక్టరు భూలర్ గార్లయొద్దను విద్యాభ్యాసముఁ జేసిరి. ప్రతిసంవత్సరమును బహుమతుల నందుటయేకాక పరీక్షలలోఁ గృతార్థుఁడయ్యెను. ౧౮౬౮ వ సంవత్సరమునందు పట్ట పరీక్షలోఁ గృతార్థుఁడయి, రెండుసంవత్సరములకుఁ దరువాత యమ్. ఏ. పరీక్ష యందుఁదేరి మరుచటివత్సరము యల్. యల్. బి పట్టమందెను. ఇరువది సంవత్సరముల ప్రాయమప్పటికే శాస్త్రపాఠశాలలోని పరీక్షలన్నిటిలోను కృతార్థుఁడయ్యెను. తరువాత అయిదు సంవత్సరములవరకు ఎలిఫిన్‌స్టన్ కాలేజీలో కొన్నిదినములు సహాయోపాధ్యాయుఁడుగాను, మరికొన్నిదినములు 'దక్షిణఫెల్లో' గాను పనిచేసి,

ఆలోపున రెండుసంవత్సరములు హైకోర్టులో పనిచేసి, ౧౮౭౨ వ సంవత్సరము ఏప్రియల్ నెలలో అడ్వొకేటు పరీక్షకుఁబోయెను. ఆ పరీక్షకుఁబోయిన వారాసంవత్సరమునందింకెవ్వరు లేనందున, పరీక్షకులగు ఆనరేబిల్ జస్టిస్ బెయిలీదొరగారును, అప్పుడు అడ్వకేటు జనరల్ గారగు జె. యస్. వైటుదొరగారును, అపి ల్లేటుసైడు రిజిస్ట్రారుగారగు సర్ రైమండు వెస్టుదొరవారును టిలాంగుగారిని మిగుల కఠినముగాఁ బరీక్షించినను, ఆపరీక్షయందు మిగుల గౌరవముతోఁ గృతార్థుఁడయ్యెను. తరువాత హైకోర్టులో నీయనను మూఁడవ అడ్వొకేటుగాఁ జేర్చుకొనిరి. వీరికి పూర్వులిద్దరు బాల్ మంగేష్ వాగిల్ గారును, మహాదేవ గోవిందరానడీ.గారును, అయియున్నారు.

౧౮౭౩ వ సంవత్సరము ఏప్రిల్ నెలలో టిలాంగుగారు ఎలిఫిన్‌స్టను కాలేజీతో సంబంధంబు వదలుకొని అడ్వొకేటుగా పనిచేయుటకుఁ బ్రారంభించిరి.

ఆయన విద్యాధిక్యము హిందూ ధర్మశాస్త్రమందలి యసమాన పాండిత్యమునకును న్యాయవాదులందరు మిగుల నాశ్చర్యమునొందిరి. సర్ మైకెల్ వెస్ట్రాపుగారును, సర్ ఛార్లెస్ సార్జంటుగారును, సర్ రైమండు వెస్టుదొరవారును కూర్చున్న, బెంచిలో నొక గొప్పవ్యాజ్యము టిలాంగు గారు చక్కఁగ వాదించి ఆకేజులోని హిందూ ధర్మశాస్త్రాంశములు బాగుగ వాదించినందులకు ఛీఫ్ జస్టిసుగారివలన మిగుల మెప్పువడసెను. ౧౮౭౮ వ సంవత్సరము ఏప్రల్ నెలలో జరిగిన మరియొక కేజులో అప్పటి ఛీఫ్‌జస్టిస్‌గారగు సర్ మైకల్ వెస్ట్రాపుగారు తమ తీర్పులో టిలాంగుగారి విషయమై ఈక్రిందిసంగతులను వ్రాసిరి. "మనకు పండితమిత్రులును, సంస్కృతభాషా ప్రవీణులును నగు కె. టి. టిలాంగుగారు సంస్కృతమూల గ్రంథ వ్యాఖ్యానములలో మనకుఁ జేయు సహాయసంపద కెంతయుఁగృతజ్ఞులమైయున్నాము" అదిమొదలు టిలాంగుగారియెడల ఛీఫ్ జస్టిస్‌గారికి మంచి యభిప్రాయము కుదిరెను. టిలాంగుగారు వాదించిన ప్రతివ్యాజ్యములోను ఛీఫ్ జస్టిస్‌గారు వారిని శ్లాఘించుచుండిరి. తీర్పులలోఁగూడ వారివిషయమై వ్రాయుచుండిరి. అసలు అప్పీలుకోర్టులలో టిలాంగుగారికి త్వరలోనే వ్యాపారము వృద్ధియయ్యెను. ఆయనయందు న్యాయాధిపతులకు, న్యాయవాదులకు, ప్రజలకుఁగూడ అధికమైన యనురాగము కుదిరెను. టిలాంగుగారు హైకోర్టు జడ్జిపని చేయఁబోదురనియు, ఆయుద్యోగము నాయనకిప్పించుటకు తాము తగిన కృషిచేయుదుమనియు, ఛీఫ్ జస్టిస్‌గారు అనేక పర్యాయములు చెప్పుచుండిరి. అప్పటి అడ్వొకేటు జనరల్‌గారగు లాథంగారికికూడ వీరియందు మంచి యభిప్రాయము. (సశేషము) ఆ. సుందరరామయ్య.

క. ఎలుకలు నఱకినఁ గొమ్ములఁ । బెకలించఁ బోలేనిగిరిని బెగడినకరి ని
త్తఱిఁదలఁపించెదు తేజం । బఱి యింతయవస్థవచ్చెనా నీకకటా.

చ. అదియునుఁగాక గంధకరియాకృతి రేపటిఁబట్టియొక్కటిం
గదకపిరాట్పమూకఁ బలికావనవాటిఁ బెకల్చియాడి తిం
త దడవుదాఁక మాపటిలినాఁడవు కయ్యముసేయ నెల్లి వ
చ్చెద విపుడేమిదప్పె నిలుచేరి సుఖంబుననుండు నేఁటికిన్

వ. పుత్రమిత్రకళత్రాదులతో విభవానుభవంబున నున్న నిన్ను నీయధర్మంబె దరిద్రోక్షించెం గదా యని యానతిచ్చి తద్దయానిధి యతనిం బొమ్మని యనిచి హనుమదంసావతరణంబొనర్చి వేంచేసి యనుజునిం దేర్చినఁ బౌలస్త్యుండును నచటనుండక చనుచో వనచరులు తన్ను వెన్నదగిలి దుమ్ముదోయలించి చల్లువారును జప్పట్లఁ జఱచువారును నడ్డంబరిగి వెక్కిరించువారునునై చేరిచేరి కేరికేరి నవ్వ నందఱిం జెవిసరులం జెదరం జేయుచుం బరాభవఖిన్నుండును భయాపన్నుండునునై వేరొక్క తెరెక్క పురంబు చొరంబఱచి తన నగరివాకిట నరదంబుడిగ్గి యాప్తపరివృతుండై పోయి యేకాంత మంటపంబునం గూర్చుండి కొండొకసేపు చింతించి కుంభకర్ణుం డుండఁ గురకుర విచారంబులేలయని యతని లేపి కొనితెండని యనిచిన ననేకులు యూపాక్షాదులు భక్ష్యభోజ్యాదులు పట్టించుకొని చని దివ్యమణిమరీచి స్మారితతటి ద్వారంబైన తదీయశయన గుహాద్వారంబుఁ జొచ్చి పోవంబోవ.

సీ. తాత్కాలికతదీయ ఘూత్కారమారుతం బెత్తినైచినఁ దూలి యెల్లవారు
వచ్చి వాఁకిటఁబడి వక్షంబు పగిలినవాఁడుఁ గేలిలికినవాఁడుఁ గాలి
కీలు దొలంగ మొగ్గినవాఁడు మొనముక్కు చెక్కుఁబోయినవాఁడుఁ బ్రక్కయెముక
విఱిసినవాఁడును మొగము దోఁగినవాఁడునై నొచ్చియల్లన నలపుదేఱి
గహ్వరముఁ ద్రమ్మఱంగఁ జొచ్చి కడలఁదప్పి । తెరువులిడికొని తలయంపి దెసకుఁ జేరి
యనిఁగపులుఁ దారుఁ జావనేట్లాడు నంత । లేసిరా లెత్తి వ్రేసియు లేపలేక

గీ. ముక్కుఁ జెవులు నూరు మువ్వేవుర సురల । నూర్పువెడలకుండ నొత్తిపట్టఁ
బనిచి కడుపుమీఁద బండులు దొలించి । రిటులు దొలఁగా నీల్గి యొకింత దెలిసి

వ. కనువిచ్చిచూచి లేచినవానికిం బొట్టనిండఁ దిండివెట్టి వేఱుకడవల కావెనుపోతుల నల్లకలిపినకల్లు దప్పికి నిచ్చి తృప్తునిం జేసిన నతం డబ్బమాత్ర విపులవృత్తారుణతారకంబులు ఘూర్ణమానంబులుగాఁ గదలి గవి గ్రక్కదల హుంకరింపుచుం దనులేపిన పని తెఱంగు యూపాక్షాదులచే విని వెడలి విపణివీధి నేతేర నాతనిపొడవు కోట లోపలి బలీముఖులు గనుంగొని కనుకనిం బఱవం దొడంగి రిట్లు కుంభకర్ణుండన్న

కొలువునకువచ్చి యతనికిం బ్రణమిల్లి దేవా నన్నుఁ దెలిపితెచ్చుట యెందులకు నానతిమ్ము.

క. నాకముఁగూల్చుటకో భూ । లోకముఁగాల్చుటకొ యురగలోకము నీకుం
గైకొల్పుటకో నాకుం । జాకొల్పెదుకోఁతిపోరు వాక్రువ్వకుమీ

వ. అనవుడు మనఃఖేదంబుమఱచి మందోదరీ మనోహరుండు

క. నాచేసికొనిననేరమి । నీచేతుల మఱుఁగుఁజొచ్చి నీగెదఁ గృపనా
రాచానలకృతవేదనఁ । బాచెన్భవదీయవచన భంగులునాకున్

వ. మకుటంబులును మరల మస్తకంబులకువచ్చినయవియ మత్కృతంబులెల్లఁ జెల్లించె దవుగాక నీవేమి విభీషణుండవే విడిచిపోవుటకునని యంతయు సూచించిన విని యతండు కటకటంబడి పాకశాసన ప్రముఖప్రతీక్ష్య సేవావసరుండవైయుండు నీకాయీశాటియ రావణేశ్వరా నానిదురగదా యింతకుందెచ్చెఁ దెచ్చెంగాక తజ్జాడ్యంబు భవత్ప్రేషితులచేతం గొంతదీఱెఁ గడమఁగవులు దీర్చెదరు తదీయ భూజాపర్వతపాదపాది పాతంబులచే లెస్స మేలుకాంచి నపుడు నీకు నిర్బంధా పాదియైన పగ మామక జఠరానలంబున జీర్ణంబయ్యెనని నమ్ము ముష్కలికంబు విడువు మని పలికె యగ్రజానుజ్ఞాతుండై కదలి పురంబువెడలివచ్చువానింజూచి రఘు వీరుండు విభీషణుంబిలిచి వీఁడెవ్వండు వియద్వలయపటకుటీరంబునకుం జాలిన యొంటికంబంబువలె నున్నవాఁడని పల్కిన దేవా యితండు కుంభకర్ణుండు దశ ముఖుని డాసినవాఁడు దీర్ఘదేహుండు పుట్టినప్పుడ పొట్టచిచ్చునకునై జగదఖిల జంతుక్షయం బొనర్ప నేర్పడిన నెదుర్పడి పురుహూతుండు చేతి వజ్రాయుధంబున వైచనదిఱొమ్మున నెుడ్డి వమ్ముపోవంజేసి చౌదంతికొమ్ములు గురుసులకు విఱిచి దానం గొనివైచి యవ్వాసవుందఱిమెఁ బ్రపంచ పరితాపంబొనరించి బ్రహ్మశాపంబు గాంచె దానంజేసి యితండు నిద్రించుట కాఱునెల లాహారవిహారంబులుగాంచు టకు దినద్వయంబునునైయుండు నిన్నిద్రాళువు మిలినిండక మేల్కన్నం జెడు ననియుం బరమేష్ఠియె పలికినాఁడు నేఁడు బలాత్కారంబున లేపి పంచినం జను దెంచినాఁడని విభీషణుండు విన్నవింప విభుండు వెఱఁగంది చూచుచుండెనంత.

సీ. కదియమట్టిన కుంభకర్ణునిపైఁ గపుల్ సంఫుల్లభూరిభూజముల నైవ
నతనివక్షఃపీఠి నవిచూర్ణమైమరందరసంబు జిగటమై విరులునిలిచి
పూవుగట్టున గందవాడివోలెఁ బరిమళభరితమై నెఱయ వారరిదియనుచు
గట్టెత్తివైవ మోఁకాళ్లమోఁచేతులఁ దుమురుగాఁ దట్టుచు దూఱియతఁడు

వైచుకొనఁగఁ జొచ్చె వదనబిలంబులోఁ। నురక యొడిసి యొడిసి యూథపతులఁ
గాయభీరువులు తదీయకర్ణఘ్రాణ। వివరమార్గములను వెడలవెడల

వ. ఇది గాదని యయ్యఖిలభీకరుండు దండుమీఁదం బడి పది నూఱు వేయి మొదలైన లెక్కలతో నెక్కువతక్కువం జిక్కినకొలంది కపులం గరంబులం జమిరి పిసికి ముద్దలుచేసి సవ్యాపసవ్యంబుల వైచుకొని మ్రింగం దొడంగిన ముంగలిమూఁకలు వెఱచఱచి పఱచినం గనికనలి యనిలతనయాంగద గవయ ద్వివిద శరభ శతబలి గజ గవాక్షాది వృక్షచరశ్రేష్ఠులు భూయిష్ఠమాత్సర్యంబులం బైకిలంఘించిన జంఘాజాను జఘనభాగంబులను వీపుల మూఁపులం జాపుచేతులం జెవులం జెక్కుల ముక్కు మీఁదనుం గలయఁ బ్రాఁకిన నతండు గొండొకవడి నిండువనంబు తోడికొండవోలె పదంపడి యొడలు జాడించి తూలించినం జాలించక ముంచుకొని ముందఱం బిఱిఁది వంకను ఇలపలం దాపలం బోనీక పొదివిన నెఱికి పిడికిటం బొడిచియుం దిరిగి కాలుచేతులం గుమ్మియు నొరగి యొరతన్నులు తన్నియు నఱచేతం జఱచియుఁ బెడచేత నడిచియు నందఱం దూఁగియాడం జేసినం గని యోసరింపక వానరరాజకుమారుండు మాఱుకొని యొక్కటిం గొనినం గినిసి నిశాచరుం డద్దండి దారయురంబు శూలంబునం బొడిచి వెల్లకిలం ద్రోచినం బోయెఁ బోయెం దీఱెఁ దీఱెం బసయని వనచరసేన దీనాననయై పెదవులు దడుపుచునుండె రక్కసుండు నక్కపిరాజు చచ్చెనేయని తమ సేనికిం గానుకపట్టువాఁడై కొని పురంబునకుం బోవుచునుండె నాంజనేయుండా చకిత కపులతోఁ బతి మూర్ఛితుండింతియ తేఱియుమ్మదోన్మత్తు నువ్వెత్తున మోసపుచ్చి వచ్చుం జూచుచుండుండు వేఱొండుగారాదటులైన వీనిం గొట్టి విడిపించుకొనం జాలనే విభుం డభిమాని తానే విడివడుం గాక యని యొప్పం జెప్పుచుండె నంత

గీ. కోటలోనఁ బోవు కుంభకర్ణునిమూఁపు। మీఁదివాఁడు దేఱి మిహిరసుతుఁడు
లంకయిందిరి వియత్తలంబిది నడుమ నా। యునికి యెందుమీఁద నెక్కొ యనుఁగ.

క. కయ్యంపువేళ గాదని। యయ్యెడఁ దలపోసి తెలిసినయై నర్థమెటో
యయ్యెనగుం గాక యిపుడీ। దయ్యమునకు బుద్ధిచెప్పి దాఁటెదననుచున్

గీ. అసురభటులయార్పు లడుగువట్టిచనంగ। నతనిచెవులు గాబలంటఁ బెఱికి
ముక్కు గొఱికికొని దుముక్కునఁ దనసేన। సరసకు నెఱికి రామచంద్రుఁ గాంచె.

గీ. దశముఖానుజండు దనకర్ణఘ్రాణల। ప్రోల్లఁగుమ్మరించు ముదురునెత్తు
రెల్లపొడవుఁ గడప నెఱసంజఁ బడమటి। మిన్ను వెలిఁగినట్లు మేను వెలుఁగ

వ. గిరుక్కున మరలి యీడువెడలి తన బ్రతుకుమీఁద నుమియుచు తెఱఁగు దోఁప విలూన ఘ్రాణగళితంబై వాతెఱకు వచ్చు నెత్తురుఁ గుతుప్పుతుప్పున నుమియుచు రక్షోవీర పరి

వ్యథితుండై కవిసినంగని కపులు తెంపుచేసి తన గుంపుమీఁదఁబడిన నతండాసందడి
కయ్యంబులోనఁ దనవారు వారిఁబారనక దొరకిన వారినెల్లం దునుకలుచేసి బొక్కుచుం
ద్రొక్కుచు నెక్కడనున్నవాఁడు విరాధవిరోధి యనుచు వలకేల ముద్గరంబును
డాకేల నొక్కతరువునుం గైకొని డీకొని సౌమిత్రియేయు నేటులు దనునాటిన గీటు
గొనిన పాటిగాక పోకకు నిక్కాకం బోక రాకాసిం దునుము తూపుగన్గొనకోయని
వేల్పులు వెక్కసపడి మూడం జేరువాడుచుం జేరంబోయి రఘువీరునితో నిట్లనియె.

క కలతూపులేవి యేయుదు । పలుగుట్టుం బుడక లివియె పార్థివనాకుం
బలుఁగ్రోఁతుకు దంష్ట్రాంతర । ములలోఁ జిక్కుకొని యూడిపోవిదె తూపుల్.

వ అని పలుకునంత.

క తరుముద్గరభరితకరు । స్థిరతరసవ్యాపసవ్య దోర్దండములన్
ధరఁగూల్చె రఘువరేణ్యుఁడు । మరుద్రఘువ దేవతాక మహితాస్త్రములన్.

వ అక్కలుంగవ ప్రక్కం జిక్కుమిక్కిన మర్కటులు రక్కసులు పెక్కండ్రు గల
రది యట్లుండె సందిళ్లు కొలందులకుం దెగినయట్ల్చూళ్లు రెండు నతండార్చియెత్తినం
జిల్లునం జిమ్మనగ్రోవులం బారుతీరున నెగయు రుధిరధార లూర్ధ్వలోకంబులం
దడిపికొనుచుంబోయె నప్పుడప్పుడమిఱేఁడు వెడందవాడితూపుల నతని కాళ్లు కత్తి
రించి యయ్యుత్తరమునుత్తరముం గుఱుచపఱిచిన నవుడు గటిచి హుంకరణభయం
కరుండై మ్రింగ నప్పళించు నద్దానవుండు

క. తొంటినడగుంటువడినం । బంటుతనము గుంటుపడక పరుషధ్వనితో
మింటికినిమ్ముగనంగిటి । గుంటదనుక నూరుదెఱచికొనియున్ముఖుఁడై

వ జరిగిజరిగి గిరిగదలివచ్చు గతివచ్చుచో నచ్చెరువంది పరేతరాజ శరమరింబోసి
యా రాకాసి జేనిగళంబునకుం బూన్చి తెగనిండఁదిగిచి జగతీవల్లభుండేసెనంత

మహాస్రగ్ధర తెగితన్మస్తకంబు దంష్ట్రాధిగత ధగధగద్దీప్త లిప్తాభ్రమై వ
క్త్రగుహాగర్జావశేషోద్గగనచలిత గంధర్వ విద్యాధరంబై
నగరప్రాకారకేళీ నగశిఖరసరత్న స్ఫురచ్చంద్రశాలల్
పగులంగాఁ దాఁకికొంచుం బలువిడిఁజని తత్ప్రాంత పాథోధిఁగూలెన్.

క నడుమొండె మదియు నతనిది । కడలన్ సగముపడి యొకసగం బిలఁబడనం
దడవులఁ గొండలుఁ గ్రోఁతుల । తుడుములుఁ బెక్కొక్క పరిగె తుత్తుమురయ్యెన్.

వ అత్తఱిం బరమానందభరితులై దివ్యులు దుంధుభులు మొరయింపుచుం బుష్ప
వర్షంబులు గురియించి జయజయశబ్దంబులతో రఘువీరుం బ్రశంసించిరి తప్పిపోకకుం
దప్పి నిలిచిన తరుచరులు తలలువట్టిచూచుకొనిరి యంతనచ్చట రావణుండు నిజా

నుజవధప్రకారంబు హతశేష నిశాచరులు దెలుపక తొలుతనె యతని తలవీటికిం
దాటిపోవుటచేత నెఱింగికొనియు

క. వినమిన్ విచికిత్సాయుత । మనస్కుఁడై యుండియుండి మఱివెనుకం దా
వినియున్ విచికిత్సాయుత । మనస్కుఁడై యుండె నురకప్రమాన్పాటోదవన్

వ. వెండియు నతండు తమ్మునిం దలఁచి తలఁచి యెలుంగెత్తి పిలుచుచుం దజ్జయంబుల
లుగ్గడింపుచు హాయనుచు నేలంబుసుకుచుఁ బొరలుచుఁ బెక్కువగలం బలవించుచుఁ
దనతోడంగూడఁ బుత్రమిత్ర కళత్రాదు లడలియడలి తమంతనతాలిమిఁ దెచ్చు
కొని తనుం దెలుపం జొచ్చినం దేఱ నేరక యూరక పొగులుచు విభీషణు నీతివినక
చెడితింగా యనియుం బుద్ధిచెప్పిన ప్రహస్తుని ప్రాణంబులుగొంటింగా యనియుఁ
గడపట నీలావు నమ్మితిఁగా తమ్ముఁడా యనియు వాపోవుచున్నం జేరవచ్చి త్రిశిరుండు
దేవా నీవంటిమానధనున కిదిపాటియే యొప్పనివారునవ్వా నిత్వోతలు తలపోసికొనం
బాడియె నీ కెవ రెవ్వండు.

సీ. విధివితీర్ణంబైన విశ్వంబు విఱిగెనే దొనఁ దొంగిచూడుమా దనుజనాథ
విశ్వంబు నేఁడు నీవింటికి వెఱవదే రాముఁ డెక్కడివాఁడు రాక్షసేంద్ర
కుంభకర్ణునితోడఁ గూలె నెల్లఁ గ్రుంగెనే యరులకేమోహమే యసురరాజ
యతికాయదేవనరాంతకుల్ చిఱుతలే యంపుమా నాకుఁ దోడా సురేశ
యనినవారు నట్లయగు మాకు సెలవిమ్ము । దేవయనిన సమ్మతించి యతఁడు
చనుఁడు మీకు సమరమున మహోదర మహా । పార్శ్వులెట్టుఁ దోడుపడెదువారు.

చ. అనియనుపన్ మహోదరుఁడు హస్తి హయంబు నరాంతకుండు స
న్ననలువురుం బ్రభావపరిణద్ధ రథంబులనెక్కి సేనలం
గొని బహుతూర్యముల్ మొరయఁ గొల్లఁగొనం జనువైఖరింజనన్
వనచరులాజిఁ బీనుఁగుల వట్టుగఁ జంపిరి తద్బలంబులన్

క. అంతఁ ద్రిశిరోతికాయ న । రాంతక దేవాంతకులు మహాపార్శ్వుఁడు రు
ద్రాంతుఁడగు మహోదరుఁడు ది । గంతప్రకటాట్టహాసులై పైఁబడినన్.

సీ. అరదాలతోఁ గూల్చె నిరుగాలఁ దన్ని దేవాంతక త్రిశిరులననిలసుతుఁడు
తత్తడితో నెత్తి తలక్రిందుగా వైచి యనినరాంతకుఁ దీర్చె నంగదుండు
కరటితో సరిపెక్కఁ గటికి కౌఁగిటనుగ్గ నదిమి మహోదరు నగ్నిసుతుఁడు
సారధితో వ్రేసి చంపె మహాపార్శ్వదానవు వృషభాఖ్య వానరుండు
నప్పుడతికాయుఁ డౌరౌర యద్రిచరులు । జమిలి చంపులు చంపి రిచ్చటనటంచుఁ
దచ్చమూమధ్యమునకు రథంబుదోలి । నూకి పాపిటవుచ్చి లోనుసలఁ జొచ్చి

క. ఇరుఁగెలఁకులకపులుం దన । శరములనోడెలు వడంగఁ జనియెన్ సమరో
ద్ధురుఁడట యేఁడీ రఘువరుఁ । డరుదేరుఁడు చూడుఁడేయుఁడనుచుం బెలుచన్
క ఇటులఁ జనఁదత్పరాక్రమ । పటుత్వమీక్షించి రామభద్రుఁడు విల్లం
దుటయును లక్ష్మణుఁడాయన । నటునిలుమని మ్రొక్కి వాని కడ్డముదాఁకెన్
ఉ తాఁకినఁ జూచి వాఁడతనిఁ దారసిలంగ రథంబుదోలి నీ
యాఁకకునిల్వదీయరదమన్నఁ బిఱిందికిఁ బోవఁగా నెగల్
దాఁకెడు దేవదంతిఁ బడఁదాఁకె దురంబునఁ బొల్లినావుడున్
ద్రేఁకపునారసంబుల హరించెనతండు శతాంగవేగమున్
వ అప్పుడతికాయుండు.
చ సునిశితనిష్ఠురంబయిన సోనధనుర్జనితంబుగా నెవ
ర్చినదిమించె మించుటయు నీతఁడుఅంది సమీరసాయకం
బున నెడలించి యట్టిశరము ల్నిగిడించినఁ ద్రుంచుచుం గనం
గనగనమన్విధాత్ర విశిఖంబునఁ ద్రెంచెఁ దదీయమస్తమున్
క తద్వార్తాకర్ణనమపు । దుద్వేగము వెనుప వెచ్చనూర్చి నముచి భి
ద్విద్వేషియనికిఁ ద్రిదివా । పద్వర్ధనుమేఘనాదుఁ బయనము చేసెన్.
వ అంత.
శా దిక్కుల్ పుక్కిటఁబట్టఁగాఁ బ్రబలవాదిత్రధ్వనుల్ సైన్యముల్
పెక్కుల్ గొల్వఁగ దాశకంఠిబిరుదుం బేర్వాడుచుంబోయి తాఁ
దక్కం దక్కినమూఁకనెల్లఁ గపియుద్ధక్షోణిఁ గోల్పోయి యా
చక్కిన్నిల్వక మిన్నుచొచ్చి కొని గర్జాఘూర్ణితాజాండుఁడై
సీ అమ్ములుబ్రహ్మమంత్రాభిమంత్రితములు మినుగ్రక్క ననిపించి మునుఁగఁ గురియ
గజ గంధమాదన గవయ గవాక్ష కేసరి నీల శతబలి శరభ రంభు
లాదిగాయూథపు లర్వదియేడుకోటులు దేవతాసంభవులు బలంబు
తోఁజచ్చిరి నజాంగదులు గతాసువులైరి రామలక్ష్మణులు మూర్ఛలమునింగి
రంతరవిగ్రుంకె మరతె మాయావి బ్రహ్మ । జపముచే హనుమద్విభీషణులు దేఱి
విపదపాయంబు దలఁగింప వెరవెఱుంగ । కజసుతుని జాంబవంతుని నడుగఁ జనిరి.
గీ. అతఁడుగొఱప్రాణమాననుండిహరువుదెరువు । లావటిలఁదెల్పఁజని వాయుదేవసుతుఁడు
క్షీరవారాకరోత్తరతీరభూమి । నుండు దివ్యౌషధంబుల కొండఁదెచ్చె.
సీ తెచ్చినప్పుడదాన దీపించునౌషధీ లతలగాడ్పులుసోఁక హతజనంబు
లగ్నశల్యములూడి భగ్నసంధులుగూడి మిసమిస పసలెచ్చి యసువులువచ్చి

వారలెల్ల దాశరథులతోడనే లేవ గట్టుతం డచటనె పెట్టివచ్చె
సూర్యోదయం బయ్యె సురలాదిగా నెల్లవారుఁ బేర్కొనిరి సామీరిమహిమ
తిరుగ రేవాకఁ గోరుచుండిరి ప్లవంగ | వీరులంతట రవి గ్రుంకె వెలిఁగెఁ దార
లిరులు నిండె సురారి పీడెరియఁ బెట్టె | రయ్యనర్థి భుజశౌర్యులార్చిచొచ్చి

గీ. ఇట్టి వానరపరివార మేసరేఁగి | వైచుచిచ్చుల లంక యేవంకఁ గనిన
గోడమన్నింటికొయ్యయుఁ గోటరాయి | మొదలుగాఁ గాలె నది పఙ్క్తిముఖుఁడు చూచి.

మ. అనిచెఁ గుంభనికుంభులంగపులతో నాలంబు చేయం బ్రజం
ఘుని యూపాక్షుని శోణితాక్షు మకరాక్షుం గపనుం గూర్చి వా
రును దూర్యంబులు మ్రోయ సైన్యములుఁ దారుండాఁకి యంతః ప్రవి
ష్టనటద్వానరసేన వెల్వఱిచి వెంటం బెట్టి బెట్టార్చినన్

వ. సుగ్రీవాంగదాంజనేయ మైందద్వివిధులు వివిధవీరాలాప విజ్ఞాపిత నిజాభిధానులై యడ్డంబుసొచ్చిరందుఁ గుంభుండు జంభారిసుత సోదరుం డాఁకె వీఁకం బెనంగి పెనంగి యతని పిడికిలి పిడుగువడినం గణతపగిలి చచ్చె నికుంభుండంభోరాశిలం ఘన విశృంఖలజ వాలుం గదిసి తదస్త్రప్రాయనఖరముఖ విదారితవక్షఃకుక్షియై నేలం గూలె నకంపన ప్రజంఘు లంగదుం గని మార్కొని యతని ముష్టిప్రహారంబుల కుపహారంబులైరి యూపాక్ష శోణితాక్షులు మైందద్వివిధులకు లివయడంగు పాటిగాఁ బోరి వారికిం బేరలుకదెచ్చి తచ్చపేటంబులకుఁ బ్రాణంబులిచ్చిరంత నత్యంత కోపాటోపంబున వచ్చి మకరాక్షుండక్షీణబాణ పరంపరాపరాభూత వానరవీరుండయి మాఱులేక యొక్కరుఁడ జూవినం దానయ్యెయున్నం గనుంగొని ఖరవిరోధి వాని పురోవీధి న్నిలువక తనవెనుకకువచ్చు యోధనాథుల కభయంబిచ్చి విలువుచ్చుకొని టంకారంబున నద్దనుజవీరుం జేరంజేరి సమీరసఖసాయకంబునం దేరుతోడన నీఱు గావించెనంత సూర్యోదయం బయ్యె నయ్యవసరంబున.

సీ. వెండియు మేఘనాదుండు తండ్రికి నేఁడ పగదీర్తునని పెక్కుబాసలిచ్చి
సన్నద్ధుఁడై వచ్చి సకలయూథపులకు నృపులకుఁ బాడకట్టి నిమిషమునను
మినుదూఱ తేరితోడ నదృశ్యుఁడై యేయఁ జొచ్చి రామునికల్కఁదెచ్చి యతని
దివ్యాస్త్రములమాయ తెగి యాకసము లెంకి యరదమందఱుఁ జూడ నవనిఁ బడిన
వెఱచిపఱవఁ గపులు వెన్నాడఁ గుహనామ | హీజనొర్తువారి యెదుటఁ జంపి
శోకమగ్నమానసులఁ జేసి వ్రేల్మికి | నతఁడు చనె నికుంభిలాటవికిని

వ. పావనిముఖులగు వలీముఖు లద్దాశముఖి యెటుపోవుటయు నెఱుంగక జానకిం జంపెనేయనుచు నడలుచుం జని విన్నవించినఁ బలవించు కాకుత్స్థులం గనుంగొని

విభీషణుం డిది మేఘనాదుని మాయ వాఁడు మాయారణహోమంబునకుం జనినవాఁ
డివి నిక్కంబది విఘ్నంబుచేసి యిప్పు డప్పగతుం బరిమార్చుట నీతియనినం దేవి
జానకీవిభుండును నవ్విభీషణ హనుమజ్జాంబవదాదులం గాంచి వానిమీఁదికి సౌమిత్రిం
బనిచె నంత.

మ. అతఁ డుంబోయి నికుంభిలాటవి నిశాటానీకినీరక్షుఁడై
హుతభుక్సన్నిధి ముక్కుపట్టుకొని కూర్చున్నట్టి యయ్యింద్రజి
ద్దితిజుం బోరికిఁ జీరి చంపి మరలెన్ దేవేంద్రుఁ డుప్పొంగ న
క్కతలెల్లన్విని పంక్తికంఠుఁ డడలల్గాంచెం జెనుద్వేలుఁడై

చ. వెనుకన్నపాలురం గపులవేలము చొచ్చి వధింతు మున్న య
జ్జనకజ ద్రుంతుఁ గాకదియుచంపె ననేకులనంచ శోక కా
ననమున నైకోరగమునంబునఁ బోవ సుపార్శ్వుఁడాదిగా
ననుఁగులు మాన్పఁగా మరలి యాజికి వెల్వడెఁ బెక్కురీవులన్

గీ. వెడలియసురాధినాథుండు కొడుకుతోన । తెగె నింకో దీమసంబునఁ బేరుడిగ్గి
యెల్లపరివారమునకుఁ జేయెత్తి మ్రొక్కి । నడుపుఁడీ వేళ యిదె నుండి నాకు మీరు

మ. అనినన్మంత్రులు నాప్తులున్ దొరలు దేవామ్రూఁకులన్ రాలఁ దే
రనె యెంతేనలవడ్డయానిమితకాంద్రన్ భానుపుత్రాదులన్
వినుమీ చంపక పట్టితెచ్చి దినము న్నీయింటి కౌ మాటవుం
బనికిం జొచ్చెద మన్న దాఁకనిడె చెంపల్ వ్రేతు మత్యుగ్రతన్

వ. మీరు తేరెక్కి యిటు విచ్చేసి కనుంగొనుం డనవుడు నుత్సాహంబుతో నతండట్ల
యాచరించె నద్దానవవీరులును భీకరాకారులై తేరులు వారణంబులు వారువంబులు
ఘోరమృగంబులుం దమకు వాహనంబులుగాఁగొని నానావిధ తూర్యంబులు
మ్రోయఁ దలకడచి నడచినం గపిసేనలుం గలియఁబడియెనప్పుడు.

చ. శిలలను గుప్పచప్పుడును జేతుల హేతులు త్రిప్పచప్పుడున్
బెలువుడు దెల్పుచప్పుడును దేరులు నూరెల రొప్పుచప్పుడుం
బలములఁ ద్రిప్పుచప్పుడును బర్వఁగ నజ్జగడంబు ముజ్జగం
బులు వినియెన్ నిశాచరచమూజితులై రిప్లవంగసైనికుల్

క. విఱిగినకపులం గనుఁగొని । వెఱవకుఁడని విల్లుపూని విభుఁ డిడిం నికిన్
దఱియని గంధర్వాస్త్రం । బఱిమి తినరిఁ బోసియేసె నసురులమీఁదన్.

వ. ఏసిన నద్దివ్యాస్త్ర మహిమంబున.

చిత్రభారతము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీలక్ష్మీకుచపారిజాతకలికాశ్లిష్టోరువక్షుండు దే
వాళీమౌళిమణిప్రభారుచిరపాదాంభోజుఁ డుద్యద్దయా
లీలన్ ధర్మపురీశ్వరుండు గుణశాలిన్ మాదనాంభోనిధి
ప్రాలేయద్యుతిఁ బెద్దనప్రభు సమగ్రశ్రీయుతుం జేయుతన్. ౧.

చ. మనసిజుఁ గన్నతల్లి నెఱమాటలతొయ్యలి యత్తగారు చం
ద్రుని సయిదోడు శంకరునితోయజలోచనతోడి జోడు క
న్గొనల సిరుల్దొలంకు హరికోమలి యెప్పుడు నిల్చుఁ గాత శ్రీ
యినుములపల్లి మాదసచివేశ్వరు పెద్దనమందిరంబునన్. ౨.

మ. దినముల్ పర్వతజాతమీఁది యనురక్తింబాయఁగాఁజాలకే
తనదేహంబున నొక్కపాలొసఁగి తత్తచ్ఛీలచేతన్ దన
ర్చిన లోకంబులకెల్లఁ దల్లియును దండ్రిం దానయౌ దేవుఁ డిం
పున శ్రీయిన్ములపల్లి పెద్దవిభునిం బ్రోచున్ దయాయుక్తుఁడై ౩.

చ. పొలుపుగ నల్లవేల్పు నునుఁబొక్కిటి తామరపువ్వుముద్దుఁ గో
డలిచెలువంబుఁ జూచి పొగడ న్ముఖపంకజమొక్కటెట్లు నా
కలవడునంచు మోములు రయంబున నాలుగుదాల్చి మెచ్చు నా
నలినజుఁ డిచ్చుఁ గాతఁ గృతినాథునకర్థిఁ జిరాయురున్నతుల్. ౪.

సీ. అనువత్సరంబు బ్రాహ్మణులకు గోసహస్రములిచ్చు నృగనరేశ్వరునిరీతిఁ
గంధులనెనయు పాకాలచెర్వాదిగాఁదగు చెఱువులునిల్పు సగరుకరణి
దీవ్యత్ప్రతాపుఁడై దిగ్విజయంబు గావించు మాంధాతృ భూవిభునిలీల
దేవభూదేవతార్థి శ్రేణికగ్రహారములిచ్చు భార్గవరాముపగిది
నిందుశేఖర పాదారవిందయుగళ । భావనాపరుఁ డంగనాపంచబాణుఁ
డతుల ధైర్యాభిభూతహిమాచలుండు । మానభూనాథ చిత్తాబ్జభానుఁ డతఁడు. ౫.

సీ. సర్వసర్వంసహా సంరక్షణక్రియా చాతుర్యసప్తమ చక్రవర్తి
హరిదంతకరిదంత హరిరాజసురభూజ తారకాసర్మలోహారకీర్తి
దుర్వారపరిపంథి గర్వగాఢాంధకారచ్ఛటాహరణ మార్తాండమూర్తి
హేమభూధేను గంధేభఘోటకదాన ధారాకృతాంభోనిధానపూర్తి

యాతఁడింపొందులాట కర్ణాటచోట । ఘూటకరహాట పాండ్యపానాటచోళ
గౌళ మళయాళరాజ సఖ్యాయమాన । మానధనుఁడైన చిత్రాబ్జభానువిభుఁడు. ౬.

శా. ఆ... ...శేఖావతంస నిజబాహాయుక్త విశ్వంభరా
ధౌరేయుండు విరోధి మంత్రముఖ ముద్రాదక్షుఁ డుద్యద్దయా
పారీణుండు పటీరతారకసుధాపాణింధమ శ్రీయశో
హారుం డిమ్మలపల్లి మాదవిభు పెద్దామాత్యుఁ డుల్లాసియై. ౭.

సీ. లలితశాస్త్రాగమాలంకార నాటకాభ్యాసన దక్ష విద్వజ్జనంబు
లత్యంత మధురవాక్యప్రౌఢ కావ్యనిర్మాణబంధుర కవిగ్రామణులును
శ్రవణసమ్మోద సంజనన కారణ హృద్యగానవిద్యాభిజ్ఞ గాయకులును
దత్తిలభరతమతంగాది మునికృతనాట్యకళా ప్రౌఢనర్తకులును
బాంధవులు సోదరులు హితుల్ భామినులును। వందిమాగధవరులుఁగొల్వఁగ వినూత్న
చంద్రకాంతశిలానద్ధ సౌధరత్న । పీఠికాసీనుఁడై మనః ప్రేమమీఱ. ౮.

సీ. కౌండిన్యగోత్ర దుగ్ధసముద్రచంద్రు నాపస్తంబసూత్ర శోభనగరిష్ఠు
సర్వవిద్యాభిజ్ఞుఁ జరికొండ తిమ్మనామాత్యాగ్రణికి మాదమకునుగూర్మి
నందను నతిశాంతు నారాయణధ్యాన తత్వజ్ఞు శ్రీరంగధామసదృశ
భట్టపరాశరప్రభు రంగగురుపాద నీరేజబంభరు నిర్మలాత్ము
ధర్మనాహ్వయు సత్కవితాధురీణు । దాంతు శతలేఖనీ సురత్రాణబిరుద
కలితు ననుపేర్కొఁ బిలిపించి కరుణమీఱఁ । దేనియలుగుల్క నిట్లనియానతిచ్చె ౯.

ఉ. శతలేఖిన్యవధానపద్యరచనా సంధాసురత్రాణ చి
హ్నితనామా చరికొండ ధర్మసుకవీ! నీవాగ్విలాసంబులా
శితికంఠోజ్జ్వలజూటకోటరకుటీ శీతాంశురేఖాసుధా
న్వితగంగా కనకాబ్జ నిర్భరరసావిర్భూత మాధుర్యముల్ ౧౦.

గీ కావున విచిత్రగతి నలంకారసరణి । మీఱ రసములుచిప్పిల మెప్పలారఁగఁ
దనరఁగు గావింపు నా పేర ననఘసుకవి । ధీరులరుదందఁగాఁ జిత్రభారతంబు. ౧౧.

వ. అని యానతిచ్చి కర్పూరతాంబులంబుతోడఁగూడ జాంబూనదాంబరాభరణ సంకు
మద మృగమద గంధసారంబులు దోరహత్తులుగా నొసంగి యనిపిన నేనును భుజబల
భీమప్రతిగండభైరవ యురువంతు గండగోపాళ గండరగండ ...ండలీక మృగవేఁట
కాఱ సమయరాహుత్తరాయ సంగ్రామధనంజయ కోదండ విద్యాపాండిత్య
రఘురామ యపరిమిత భూదాన పరశురామ నిరంతరభోగసుత్రామ యష్ట
దిగ్రాజ మనోభయంకర దుష్టలాంకుశలారూసరిగజాంకుశ వాప్పత్తెరుదండి

యర నాయక్కరతలగుండుగండ హొన్నుకొట్టి కొదిరికట్టి పంచళీకరగండ రాజౌ
రందగండ సర్వబిరుదులకోమల వేశ్యాభుజంగ యనవరత కనక కర్పూరదాన
ధారాప్రవాహ రవ్యనేకబిరుద ప్రశస్తమధ్యమ మండలాధీశ్వర భోగయశః
పారావార రాకాసుధాకర శ్రీశీతాద్రి ఘనమహేంద్ర దక్షిణబాహూపరి విల
ద్విశ్వవిశ్వంభరాభార ధౌరేయుండును సుజనవిధేయుండును భాషానిర్జిత
భోగీంద్రుండును భోగవినిర్జిత దేవేంద్రుండును ధరణీమండల వదాన్యాగ్రణి
యును బంధుచింతామణియునగు నమ్మంత్రిమణివాక్యంబు లంగీకరించి మద్విరచిత
కావ్యకన్యకాకంఠ మంగళసూత్రాయమానంబగు తదీయవంశక్రమం బభివర్ణించెద.

సీ. కీర్తింపఁగాఁ ద్రిలోకీపాలన క్రియాదక్షుఁడై యెవ్వాని తనయుఁ డమరె
సకలభుజంగమచయసంహతి క్రియాదక్షుఁడై యెవ్వాని తనయుఁ డమరె
భువనత్రయీపదాంభోజమానక్రియాదక్షుఁడై యెవ్వాని తనయుఁ డమరె
సర్వసర్వంసహా సంవాహనక్రియాదక్షుఁడై యెవ్వాని తనయుఁ డమరె
నతఁడు మునికోటిలో మొదలైనమేటి । జంగమస్థావరములకు జన్మభూమి
పుణ్యచరితుండు విపులతపోధనుండు । ప్రబలుఁడైమించి కశ్యప బ్రహ్మ వెలసె. ౧౨.

క. ఆమ్నాయుల దుగ్ధాంబుధి । సోముఁడు భువనప్రపూర్ణ శుద్ధ యశశ్శ్రీ
కాముఁడు పద్మాక్షీజన । కాముఁడు చెన్నప్రధానఘనుఁ డుదయించెన్. ౧౩.

చ. ధరపయిఁ జెన్నమంత్రి వనితామణి కాంచనమాంబకున్ సదా
సురుచిరకీర్తి నారయ విశుభ్రయశోనిధి లక్కరాజు శ్రీ
హరిచరణారవింద యుగళార్చనశీలుఁడు వల్లభన్న సు
స్థిరమతి సింగమంత్రియు నృసింహువరంబునఁ బుట్టిరున్నతిన్. ౧౪.

క. అందగ్రజుండు నరహరి । కుందేందు సమానకీర్తి గుణవతి లక్ష్మాం
బం దగ వివాహమై స । ద్వందిత సుజనులను మువ్వురు తనయులఁ గనియెన్. ౧౫.

వ. వారెవ్వరనిన.

ఉ. ధీరుఁడు సింగమంత్రియును ధీజనవర్యుఁడు ధర్మరాజు ల
క్ష్మీరమణీశ పాదసరసీరుహభక్తుఁడు తిమ్మనార్యుఁడున్
ధారుణి నల్లసిల్లిరి వదాన్యగుణంబుల నంచు సర్వధా
త్రీరమణస్తుతుం డనఁగఁ దిమ్మనమంత్రి చెలంగు నున్నతిన్. ౧౬.

క. చెన్నగ నా తిమ్మన య । మ్మన్నవలనఁ గనియె రూపమదనుల గుణసం
పన్నిధుల సత్యధారుల । నన్నయమంత్రీంద్రు వెంగళార్యుని బ్రేమన్. ౧౭.

వ. అందు.

క. అన్నయ్య యర్థికోటికి । నన్నయ్య సమస్తవాంఛితార్థప్రదుఁడై
మున్నీఁడులేనిసంపద । మున్నీటితెఱంగునను సమున్నతిఁదనరెన్. ౧౮.

ఉ. అమ్మహనీయమూర్తికిఁ బ్రియంబగు తమ్ముఁడు వెంగళన్న రూ
పమ్మున దానసంపదను బాహుబలంబున రూఢిమించఁగా
నెమ్మదిలజ్జనొందుదురు నీరజసంభవుఁడైనమేటి పెం
దమ్ముఁడు సాగరాత్మభవతమ్ముఁడు ధర్మతనూజతమ్ముఁడున్. ౧౯.

గీ. తజ్జనకపూర్వజుండగు ధర్మరాజు । ధర్మపథమున విహరించు ధర్మరాజు
శ్రీరమాధీశపాద రాజీవభక్తుఁ । డై తనర్చెను శుకయోగియట్లుధరణి. ౨౦.

వ. అందగ్రజుండు.

చ. నరహరిమంత్రిసింగఁడు దినంబును విప్రులకోర్కులీయఁ ద
ద్గురుతరకీర్తిమించి సురకోటుల నద్భుతమందఁజేయఁగాఁ
బారిఁబారిఁగల్పకంబు లుడివోయెను వెల్వెలఁబోయె మబ్బు చం
దురుఁడునుగందె సాగరముతోడనె భంగముఁబొందె సిగ్గునన్. ౨౧.

క. ఆమంత్రి కులవరేణ్యుని । భామామణి సింగమాంబ పతిహితసుగుణ
స్తోమావలంబగనియెన్ । హేమాచల ధైర్యయుతుల నిరువురసుతులన్. ౨౨.

సీ. పరమదయాసక్తి హరిపాదభక్తులు మానితాచారంబుగానొనర్చి
గురునమస్కార భూసురపురస్కారంబు లనుదినవ్రతముగా నాదరించి
శిష్టరక్షణమును దుష్టశిక్షణమును నిత్యకృత్యంబుగా నిర్వహించి
సత్యభాషణమును సజ్జనపోషణంబును నిజవృత్తిగాఁ బొందుపఱచి
శౌనక వ్యాస శుక పరాశర వశిష్ఠ । నర విభీషణ గాంగేయ నారదాది
పరమభాగవతోత్తమ స్ఫురణమించు । వారు నారయ మాదయ్యగార లవని. ౨౩.

శా. వందారువ్రజ దోషమేఘపవనుల్ వారాశిగంభీరు నా
నందాత్ముల్ హరిపాదభక్త నిఖిలామ్నాయజ్ఞు విశ్వంభరా
మందారక్షితిజాతము న్నిగమ సన్మార్గ ప్రతిష్ఠాపరుల్
కందాళాప్పగురుల్ వివేకనిధి లోకఖ్యాతు వర్ణించుచున్. ౨౪.

క. ఆదేశికపదకమలము । లాదరమున హృదయవీధి ననవరతంబున్
మోదమున నిలిపి శ్రీలల । నాధవుభజియింత్రు నారనయు మాధవుఁడున్. ౨౫.

వ. అందు.

సీ. ఏమంత్రి కులదైవ మిందిరావల్లభుం డళహసింగరి దయాయత్తమూర్తి
యేమంత్రిమందిరం బెల్లభూసురసుహృజ్జన సమూహములకు మనికిదేశ

మేమంత్రిమానస తామరసంబు సత్యదయాగుణముల కాస్థానసీమ
యేమంత్రిపతి పన్నగేంద్ర పంకజగర్భ చిత్రగుప్తాదుల సిగ్గుపఱుచు
నతఁడు సతతాన్నదానపరాయణుండు । బ్రహ్మవిద్యాభినవ బాదరాయణుండు
రత్నపూజాప్రహృష్టనారాయణుండు । శ్రీయుతుఁడు సింగమంత్రినారాయణుండు.

క. క్షమఁ గొల్లఁదాఁ జిగిఁ గొని । కమలాక్షపదాబ్జభక్తి గలిగి సదా భో
గములం బొలుపొందెడి యనం । తమహిమచే సింగమంత్రి నారయ వెలయున్. ౨౭.

గీ. కోరి యాతండు శ్రీవత్సగోత్రజాతుఁ । డైన యప్పలనారయ యతివ సింగ
సానిఁ గాంచిన చెన్నాంబికా చంద్రవదనఁ । బరిణయం బయ్యె సంతోషభరితుఁ డగుచు.

సీ. వనజాక్షపదభక్తి ననసూయయాటచే నఖిలప్రపంచసమాత్మ యయ్యె
ననిశంబు ధర్మవర్తన నరుంధతియాటఁ బరమపాతివ్రత్య మహితయయ్యె
శ్రీసర్వమంగళాకృతిఁ దనర్చుటఁ జేసి సత్కుమారోదయస్థానయయ్యె
నసమక్షమారూప మంగీకరించుట నధికగోత్రాశ్రయాఖ్యాతయయ్యె
నరయ నారాయణప్రియయగుటకతన । లక్షణాన్వితలావణ్య లక్ష్మియయ్యె
ననుచు నందఱుఁ గొనియాడ నతిశయించుఁ । జిర యశోగుణ నికురుంబ చెన్నమాంబ.

క. ఆ జంపతులకుఁ గలిగిరి । తేజోవిభవమున విమలదీధితిభాస్వ
ద్రాజులు వైభవనిర్జర । రాజులు నరసింగవిభుఁడు రంగప్రభుఁడున్. ౩౦.

సీ. అమితప్రభావసౌఖ్యాకారములయందుఁ బ్రతిపోల్ప నశ్వినీ సుతులనంగఁ
బరమకృపావిష్ణుపాదార్చనలయందు గణుతింప రామలక్ష్మణులనంగఁ
జండకోదండదీక్షాసాహసములందు సవతింపలవకుశసములనంగ
నురుతరబాహుబలోపాయములయందు వివరింప రామకేశవులనంగఁ
దగిలి వర్తించుపువ్వులుఁ దావియనఁగఁ । దనువుఁ బ్రాణంబు ననఁ బొగడ్తలకు నెక్కి
పాయరానట్టి చెలిమి సౌభ్రాత్రమహిమఁ । జెంగలింతురు నరసింగరంగఘనులు.

ఉ. వారలలోన నగ్రజుఁ డవారితశౌర్యధురంధరుండు ది
గ్వారణదంతసంకలిత భద్రయశోవిభవుండు దీనమం
దారుఁడు సంగరస్థల విదారితశాత్రవుఁ డంగనామనో
హారుఁడు నారసింహసచివాగ్రణి మించు వసుంధరాస్థలిన్. ౩౨.

ఉ. సాగర యక్షరాజ జలజాతహితాత్మజ వారివాహ తా
రాగణనాథులం దెలియరాక కవుల్ వెలిదాతలందు రా
యేగురి దానసంపద లవేగుతి సంతతభోగ వైభవ
శ్రీగుణశాలి నారయనృసింహుని త్యాగముఁ జేరుకొన్నచోన్. ౩౩.

సీ. పట్టించె వేద్యసద్విద్వన్మహ బ్రాహ్మణ యాచకతతికి నానార్థములను
పట్టించెఁ గలన సామ్రాజ్ఞి తేజీలచే మత్తారిరాజన్య మస్తకములఁ
బెట్టించె నెవ్వారైన పృథ్వీస్థలంబుల ధర్మసత్రంబు లుద్యానములును
గట్టించె నమృతాంశు కంజాప్తతారక స్థిరిమీఱఁ జెఱువులు దేవళములు
నాతఁడిమ్మలపల్లి వంశాంబురాశి । తోషకరనిత్య పరిపూర్ణ తుహినకరుఁడు
దనరు సర్వాంసహాధీశ దండనాథ । మకుటమణియైన నరసింగమంత్రివిభుఁడు. ౩౪.

ఉ. ఆనరసింగమంత్రికిఁ బ్రియంబగు తమ్ముఁడు రంగనాథుఁ డం
భోనిధికన్యకారమణ పూజనశీలుఁడు పద్మలోచనా
మానసరాజహంసము సమస్తదిశా పరిపూర్ణకీర్తిల
క్ష్మీనిధి దండనాథ కులశేఖరుఁడై విలసిల్లునుర్వరన్. ౩౫.

గీ. రజతభూమిధరంబుతోఁ బ్రతిఘటింప । దేవళముగట్టి స్పృహాగిఁ బ్రతిష్ఠఁజేసెఁ
గురువిపురమాన వైభవస్ఫురణమెఱయ । మంత్రినారయ రంగనామాత్యుఁడు.

సీ. నాగేంద్రకేయూర నరసింహఫల్గున విఖ్యాతమే మంత్రి విక్రమంబు
ధవళనీరేరుహ తారేశ తారేశ సంకాశమే మంత్రి చారుయశము
సాగరస్వర్థేను సంతానభూరుహ విశ్రుతంబే మంత్రి వితరణంబు
పరనృపస్త్రీకుచోపరిహారపరిహార కారణంబే మంత్రి ఖడ్గలతిక
యతఁడు సౌందర్యవిజిత దేవాధిరాజ । తనయ ధననాథజాత కందర్ప నిమథ
రాజు సకలాగమజ్ఞాన భోజరాజు । బ్రహ్మవంశాంబుధిరాజు రంగరాజు. ౩౭.

క. ఏతజ్జనకానుజుఁడగు । నాతత నయశాలి మాధవార్యుఁడు పుణ్యో
పేతగుణంబుల వెలయుధ । రాతల కల్పకమని కవిరాజులు పొగడన్. ౩౮.

సీ. జనవినుతాచారమున నిమ్మహామంత్రిఁ జెప్పి వశిష్ఠునిఁ జెప్పవచ్చు
ననుపమకారుణ్యమున నిమ్మహామంత్రిఁ జెప్పి శ్రీరాములఁ జెప్పవచ్చుఁ
బుణ్యపాపవివేకమున నిమ్మహామంత్రిఁ జెప్పి వైవస్వతుఁ జెప్పవచ్చు
వనజాక్షుపాదభావన నిమ్మహామంత్రిఁ జెప్పి శ్రీశుకయోగిఁ జెప్పవచ్చు
వసఁగభూమియందు నతిశయకీర్తుల । వెలయు నుభయకుల పవిత్రుఁడగుచు
నిద్ధచరితుఁడైన నిమ్మలపలి సింగి । మంత్రి నందనుండు మాధవుండు. ౩౯.

గీ. అతఁడు కౌశికగోత్ర విఖ్యాతుఁడనఁగఁ । దనరు గొబ్బూరి లక్ష్మయధర్మపత్ని
చెన్నసానమ్మగన్న రాజీవపత్ర । నేత్రఁ గృష్ణాఖ్యఁ బెండ్లాడె నిందుప్రేమ ౪౦.

సీ. శుభలీల మంగళసూత్రంబు మోసిన యతివలకే లేమ యగ్రగణ్య
యొడిఁబూని కలిమి నొప్పుచు సంతసిలునట్టి యువిదలకీ భామ యోజబంతి

యనవరతము మాధవారాధనము సేయు ముదితలకీరాము మొదలిపేరు
కొడుకుల చల్లనికడుపునఁగాంచిన పొలఁతులకెబోటి తిలకలక్ష్మి
దీనజనతతిఁ బ్రోచి వర్ధిలినయట్టి । చెలువలకునెల్ల నీయింగి శేఖరంబు
అనుచు జనములుకొనియాడ నాదిలక్ష్మి । కరణివిలసిల్లి కృష్ణాంబ ధరణి వెలసె. ౪౧.

క. ఆ లేమ గని యొకీర్తి । శ్రీలలనావనుల రూపరేఖావిజిత
ప్రాలేయాంశుల విద్యా । నాళీకోద్భవుల సుతుల నలువుర వారల్. ౪౨.

సీ. సిద్ధబుద్ధిప్రభాజితకావ్యజీవ కుంభీనసకులరాజు పెద్దిరాజు
నానావిధోపాయ నయకళావిజ్ఞాన జితవైరి నృపమంత్రి సింగమంత్రి
యమృతధారాళ నానార్థసంపద్వచస్సితిరమావరునయ్య తిరుమలయ్య
యఖిల భూదేవతాహ్లాద కారణసముద్యమ పుణ్యసంచారుఁ డన్నగారు
ననఁగ శ్రీహరి భుజముల యనువు దోఁప । మానవత్వంబుఁ బొందు నంభోనిధాన
ములన మహిమలు గాంభీర్యములుఁ దలిర్ప । మీఱు సురు సద్విలక్షణోదారులందు. ౪౩.

మ. అనతారాతి వసుంధరారమణ దుష్టామాత్యమంత్రక్రియా
వనదావానలుఁ డార్యహృద్వనజభాస్వన్మూర్తి మందాకినీ
వనజారాతిపటీరహారహర శశ్వత్కీర్తి ధైర్యోల్లస
త్కనకక్ష్మాధరు నన్నగారిఁ బొగడంగా శక్యమే యేరికిన్. ౪౪.

క. కడు చిన్నయయ్య గుణముల । పొడవై దీనార్థి విబుధభూరుహమై యే
ర్పడు ధర్మస్థితి చేన । ల్గడలన్నుతికెక్కె నన్నగారు ధరిత్రిన్. ౪౫.

గీ. రామలక్ష్మణ భరతులార సీదినంబు । మనుపఁ జెలువొందు శత్రుఘ్నుమహిమ మీఱ
నన్నలెల్లను దనుఁ బ్రేమ నాదరింప । నన్నగారును శత్రుఘ్నుఁడై తనర్చు. ౪౬.

సీ. నలకూబరేందు కందర్ప సౌందర్యంబు మీఱు నెవ్వాని యాకారరేఖ
పరిపంథి మేదినీపతుల దేవతలఁ గాఁ జేయు నెవ్వాని కౌక్షేయకంబు
సకలభూసురవనీపకుల దౌర్గత్యంబుఁ ద్రుంచు నెవ్వనికటాక్షాంచలంబు
పుండరీకమరాళ పూర్ణచంద్రులభంగి విలసిల్లు నెవ్వాని విశదకీర్తి
యతఁడు హరివాసరార్చితక్షితినిలింప । జాలకృతసార్థ కాశీర్వచఃప్రవర్ధ
మానమానిత సంపత్సమర్థుఁడగుచు । గరిమఁ జెలువొందు నలయన్నగారు ధరణి. ౪౭.

తదగ్రజుండు.

అనిశంబుఁ దమ్ముల కాప్తుఁడై పూర్ణుఁడై కందనిద్విజరాజు గలిగెనేని
సతతంబు గోత్రరక్షకుఁడై యజారుఁడై వెలయు దేవేంద్రుఁడు గలిగెనేని

మధుపాశ్రయముగాక మాటుననుండక చెలఁగు మందారంబు గలిగెనేని
యొరుచేతఁజిక్కక తిరుగుడుపడక యూర్మలులేక తగునబ్ధి గలిగెనేని
గళలఁబెంపున నతులభోగముల దాన । గరిమ గాంభీర్యసంపద సరిసమానుఁ
డీడుజోడని పోల్పంగ నెసఁగు మాద। మంత్రిశేఖరు తిమ్మనామాత్యవరుఁడు ౪౮.

చ. మదనవిలాసుఁడైయడరు మాదయ తిమ్మనమంత్రిచంద్రుఁ డ
భ్యుదయమునొంద శాత్రవసమూహ ముఖాంబుజముల్ ముణింగె స
మ్మదమునఁగీర్తిచంద్రిక సమస్తదిశావళినిండె సత్కళా
స్పద మహిమంబునం జెలఁగె బాంధవకైరవకోటులున్నతిన్. ౪౯.

మ. అలఘుప్రాభవుఁడైన మాదవిభు తిమ్మామాత్యముఖ్యుండు తా
నెలయూరన్ రజతాచలంబుగతి లక్ష్మీశాలయంబర్థి ని
శ్చలభక్తిన్వెలసిల్లఁజేసి మఱిహంబాళీశ్వరప్రాంగణ
స్థలిఁగట్టించె సువర్ణకుంభ విలసత్సౌధంబునోజంబునన్. ౫౦.

వ. తదగ్రజుండు.

సీ. అతులితైశ్వర్య దుర్గాధీశుఁడయ్యు లక్ష్మీసమాకలితుఁడై చెలఁగినాఁడు
నిశ్చల సత్యహరిశ్చంద్రుఁడయ్యు విశ్వామిత్రదమనుఁడై యలరినాఁడు
భూరిలోకావన పురుషోత్తముండయ్యుఁ బుణ్యజనాప్తుఁడై పొలిచినాఁడు
శ్రీకరాంగప్రభా లోకబాంధవుఁడయ్యుఁ గువలయాహ్లాదంబు గూర్చినాఁడు
తనరిపరిపంధిమంత్రి మంత్రప్రభావ । తిమిరసంహారకారణ తిగ్మకరుఁడు
సర్వసర్వంసహానాథ సచివముఖ్య । మౌళిమణియైన సింగనామాత్యవరుఁడు. ౫౧.

సీ. తనప్రతాపాగ్నిశాత్రవ సమిత్తతినేర్చి భూరిభూమీధ్రంబుఁ బుటము వెట్టఁ
దనకాంతిచంద్రిక జననేత్రకువలయంబులనేలి మరుముఖాంబుజము ముడువఁ
దనదానమేఘమర్థినికాయ చాతకావళిఁబ్రోచి చంద్రబింబంబుఁబొసువఁ
దనకీర్తిలతదిశాదంతి దంతంబులకడఁబ్రాఁకి కల్పవృక్షంబుఁ బాడువ
నలరుఁజిత్రాబ్జభానుదయాత్తహేమ । చామరాందోళికాగ్దునచ్ఛత్రపీఠి
కా కరండకరోట భృంగారకాది । రాజచిహ్నాంచితుఁడు సింగరాజుభువిని. ౫౨.

క. గరిమందక్కిన సచివులు । సరియగుదురె సింగమంత్రి చంద్రునకు మహీ
వరసుతునకు సామిద్రోహ । హరగండాంకునకు మాదయ కుమారునకున్. ౫౩

వ. ఏతదగ్రజుండు.

క. బాహుబలభీముఁ డశ్వా । రోహణరేవంతుఁ డధికరూఢి యశస్సం
దోహవనిర్జితరిపు వీ । రాహంకారుండు పెద్దనార్యుఁడు వెలయున్. ౫

నాటకుఁ డొకపక్షిని జేతఁబట్టి, లేచి నిలువఁబడునంతలో, దాని జతపిట్ట వెంటనే యెగిరి, వాని చేతిమీద వాలుచుండును. ఆ రెంటిని విడిచి మరియొకదాని నెత్తి దూరముగ నొక మేడమీఁదికి విసరఁగా, వెనుకనే దాని సహకారియు నెగిరి, యామేడ మీఁదవాలి, రెండు నొక్కమారు మరల రంగమునకే తెంచి మేయఁజొచ్చును. నాటకుఁ డొకపక్షినిబట్టి, దాని కాళ్లు రెక్కలును సన్నని నూలుతో విరిచికట్టి, నడచుటకును నెగురుటకును వల్లగాకయుండునట్లు చేసి, రంగమధ్యమునం దుంచఁగా, దాని జతపిట్ట పరుగెత్తివచ్చి, దుఃఖసూచకములగు నరపులరచుచు, దానిని మెల్లనఁ దన ముక్కుతో గదిలించుచు. దానిచుట్టును దిరుగును. ఇటునటుఁ జూచును. నాటకునివంకఁ జూచి యరచును. బోరయెత్తి యాకాశమువైపుఁ జూచి మొరవెట్టును. తక్కినపక్షులెల్లను దాని సమీపమునకు రాక, మేతలుమాని, దుఃఖకరముగ నరచుచుండును. పాపము! ఆ పరమదుఃఖ మనుభవించుచున్న యాపక్షి తన జచ్చెలి యెంతకును లేవకయుండుటఁ జూచి, యది చచ్చినదిగా భావించి, యరచియరచి, తుదకు నిరాశఁ జేసికొని, తన తలను క్రింది యిసుకలోఁ జొప్పించి, చచ్చినట్లు పడియుండెను. అదిచూచి పరమ దయాళువైన రామరాజు జాలిపడి "ఇట్లు జతలు విడఁదీసి యేల దుఃఖపెట్టెదవు? విడువుము విడువుము" అనెను. అదివిని గారడీవాఁడు "మహాప్రభూ! తమకును జతలు విడఁదీయుట దుఃఖకరమనియే తోచినదా?" అని నిర్భయముగ నడిగెను. అందఱి శ్లేషనుగ్రహించినవారెల్ల నవ్విరి. అప్పుడు నాటకుఁడా పిట్ట కట్లువిప్పి విడువఁగా, నది పరుగెత్తి తలపాతుకొనియున్న పక్షిని గదలించెను. అప్పుడు రెండును లేచి పరమానందము నొందినట్లుగ రుతములు సేయుచు, నొండొంటిం జూచుకొనుచు, రెక్కలు జాడించుచు, మిక్కిలి సమీపముగాఁ జేరి, మేతకు మొదలుపెట్టెను. నిజము ...శ దాంపత్యము విషయమై గువ్వలు మిక్కిలి ప్రసిద్ధిఁ జెందినవి. జతయందొకటి కారణముచేతనైనఁ జచ్చినచో, రెండవదియు వెంటనే చచ్చునని యనేకులు ...్రుదురు. అట్లు చావకున్నను మరల రెండవదానితో జతకట్టదు. మేతనైనను ...న్నగ మేయదు. ఎప్పుడును దుఃఖించుచునే యుండుటచేఁ గాలక్రమమునఁ గృశించి చిరకాలములోనే చచ్చును. సాధారణముగాఁ దోటలయం దిక్కపోతములు ంద్వములై తిరుగుచు, మేయుచుండుటయు, నొకటి యెగిరిపోయినంతనే రెండయు దానివెంటనే పోవుటయు, మనము చూచుచున్నాము. తనజాతిపక్షులన్నియులు జతలుగ మేయుచుండ, నొక్క కపోతము మేతమాని, గొంతెత్తి యరచుచు, ...లుసూచుచు, నొక్కొక్కగింజ యేరితినుచు, మరల తలయెత్తి యిటునటుఁ ...చుచు, నెంతయో వ్యసనపడుచుండుటయు, బహుతరముగ నది కృశించియుండు

టయు, గొన్ని సమయములందు మనము చూడవచ్చును. తప్పక అది తన జతదాసిని బోఁగొట్టికొనినదని నిశ్చయింపవచ్చును అట్లా గారడి ముగిసినతరువాత, మహారాజ గారు వానికిఁ దగిన బహుమతియిచ్చిపుచ్చి, మంత్రులతోఁగూడ కోటలోని సభామందిర మునఁ బ్రవేశించిరి. వారికందరికిని మాలతి రచించిన పద్యమును, గారడివాఁడు చెప్పి పాడిచిన మాటయు, మనస్సులందునాటి బాధింపఁజొచ్చినందున శీఘ్రముగ మాలతిని గృహప్రవేశమునకుఁ దీసికొని రావలయునని యోచించిరి. ఆయాలోచనను బలపరచుచు వీరసమంత్రి 'మాలతీదేవి రచించిన పద్యములును, పాటలును, శృంగారరసభూయిష్ఠము లయ్యును లేశమైన నీతికి వ్యతిరిక్తములై యుండలేదు. అదియే యందలి శ్లాఘనీయ మైన విషయము. పాపము! ఆపద్యము వినఁగానే నాకుఁ గన్నులయందు నీరు గిరగిరఁ దిరిగెను. ఆమె మనసెట్లుండునో!' అని కొంత ప్రోత్సాహపరచెను. రాజు సోమ యాజినిజూచి 'అయ్యా! మీరీకార్యము చేయవలెను. మీరు వెళ్లినయెడల, పద్మనాభ రాజు తనకొమార్తె నంపుటకు మరియొకయడ్డుచెప్పఁడు.' అనెను. ఈనియోగము నకుఁ గొంత సంశయించి, తుదకు రాజాజ్ఞ నల్లంఘింపఁజాలక, మరునాఁడే మిత పరివారముతో బయలుదేరి, యొరంగల్లునకుఁబోయి, పద్మనాభరాజగారిని దర్శించి, చెప్పవలసిన బంధుసరళిమాటలు చెప్పి, తాను వచ్చినకార్యముం దెలియఁజేసెను. అందుకు పద్మనాభరాజు మిక్కిలి యానందించి, తనకూతును దగిన యరణములతోను, ఆభరణములతోను, ధనముతోను, మాధవి మొదలగు దాసీజనముతోను సిద్ధముచేసి, యాగురువుగారివెంట నంపెను. వీరందఱు కాంచీపురముం జేరినతోడనే గృహ ప్రవేశోత్సవము తగు విభవముగ నడిచెను. రాఘవుఁడు తన కనుమూతలుమాత్ర మేమరియుండలేదు. పేదపెన్నిధానమును జూచినట్లు మాలతి తన ప్రాణనాయకునిఁ జూచియుఁ గన్నులకు మూతలుండుటచే గుండెలదర నపార దుఃఖసాగరమున మున్గెను. ఇంటివారు నూరివారును 'ఈమె గ్రుడ్డిదికాదు, కన్నులు చక్కముఁ నున్నవి' అని వేయినోళ్ల ఘోషించుచున్నను, వీరందఱుం దన వ్రతభంగము సే చున్నారనియెంచి, రాఘవుఁడు దనకు సానిదిచెప్పిన బ్రహ్మోపదేశమునే స్మరించుచు ఇంటనున్నప్పుడు కనుమూతలుతీయక ధరించుచు, దినదినముం దన పరదేవతయ రామామణిని దర్శించుచు, తానింటఁ గనపరచుచున్న పట్టుదలవిషయమై గొప్ప జెప్పుచు, దాని యానందమును వృద్ధిచేయుచుఁ జిరకాలము గడపెను.

పదియవ ప్రకరణము.

మాలతి పురుషవేషముతో వర్తకముచేయుట.

ఎంతకాలమైనను దన భర్తమనసు కుదురుబాటుకు రాకయున్నదని విచారించుచు నమ్మఁదగిన మరియొక యుపాయము చింతించి యొకనాఁడు మాలతి తన యత్తగారివద్దఁ గూర్చుండి యూరక ముఖమువంచి విలపింపఁజొచ్చెను.

అత్త—(కోడలినాదరించి)అమ్మాయీ! నీస్థితికి నాకెంతయువిచారమగుచున్నది. నాకేకాదు. మీ మామగారును, మహారాజులుంగారును, వీరనమంత్రి మొదలగు వారందరు, నీవిషయమై దుఃఖపడుచునేయున్నారు. వీరనమంత్రి యనేకవిధముల నాకుమారునికి బుద్ధిచెప్పుచునేయుండును. ఏమిప్రయోజనము? కోరి వేడి కొడుకును గనఁగా మూఁగవెఱ్ఱి ముంచుకొనివచ్చినదట. లేక లేక యొక్కకుమారుఁడు గలిగినందుకు, ఈవిచారమేల భగవంతుఁడు తెచ్చిపెట్టవలెను? ఎన్ని యుపాయములు చేసినను వ్యర్థములగుచున్నవి. నేనేమిచేయఁగలను? వీఁడు పుట్టుటకై యెన్నినోములు నోచితిని! ఎన్ని దానములుచేసితిని! ఎందరు దేవతల నారాధించితిమి! ఎంత గ్రహజపముచేయించి—

కోడలు— (ఆత్రముతో) అన్నట్లు మీరు గ్రహజపమనఁగా జ్ఞాపకము వచ్చినది. పూర్వ మొకప్పుడు ఒరంగల్లులో నొక బ్రాహ్మణుఁడు మానాయనగారియొద్దకు వచ్చి నా జన్మరాశికి శని పండ్రెండవయింటఁ బ్రవేశింపనున్నాఁడనియు, నది మొదలేడేండ్ల వరకు నతిదుఃఖ మనుభవింపవలెననియు, గ్రహజపముచేయించినయెడల శాంతించుననియుఁ జెప్పియున్నాఁడు. అదియంతయు నిప్పుడు నిదర్శనమగుచున్నది.

అత్త— అట్లయినయెడల రేపటినుండి జప మారంభముచేయింతము.

కోడలు— నేను మరల నచ్చటికేపోయి యాబ్రాహ్మణునిచేతనే జపము చేయించినయెడల బాగుండునని తలఁచెదను.

అత్త— ఏమి? ఇక్కడమాత్రము మన సోమయాజి లేఁడా?

కోడలు— లేరా? అనేకులున్నారు. నేను చెప్పినబ్రాహ్మణుఁడు మిక్కిలి యోగ్యుఁడు దేవతాప్రసన్నమునొందినవాఁడు. ఒకనాఁడాయనజపమునకుండఁగా, [illegible]ంటలు పరుగెత్తివచ్చి 'స్వామీ! మీ చిన్నవాఁడేటఁబడి కొట్టుకొని పోవుచున్నాఁడు' అని చెప్పినను లేవలేదు. కన్నువిప్పలేదు. మరికొంతసేపటికా చిన్న వాఁడే సురక్షితుఁడై యింటికివచ్చెను. ఇది నిజమైనసంగతి యని విన్నాను. మన సోమయాజి యాపాటి సమర్థుఁడా?

అత్త — కాఁదు. (కొంతదడవు చింతించి) ఈ యాలోచన నేఁడు మీమామ గారి కెఱింగించెదను. వారి యుద్దేశ మెట్లుండునో.

అట్లామె రామరాజింటికి వచ్చినతరువాత నాతనితోఁ దనకోడలియభిప్రాయముఁ జెప్పెను. అందుకా రాజు సమ్మతించి, యామరునాఁడు దన కోడలిని బ్రయాణము చేసి, మార్గవ్యయములకై కొంతధనమిచ్చి, తగిన పరివారముతోఁ బుట్టినింటికంపించి తానును సోమయాజిచే గ్రహజపములు చేయించుచుండెను.

అట్లు మాలతీదేవి మాధవి మొదలగు చెలికత్తెలతోడను, దన సొంత పరిచారికలతోడను, రామరాజుగారిచ్చిన పరివారముతోడను బయలుదేరి యొరంగల్లుకుఁ బోవుచు మార్గవశమున నొకనాటి సాయంకాలమునకుఁ గృష్ణానదియొక్క దక్షిణ కూలమునుజేరి, యక్కడనున్న యొకతోటలో గుడారములువేయించి, నాఁటిరాత్రి యచ్చట నివసించెను. మార్గమందలి వాడుకప్రకారము నడుమను మాలతియొక్కయుఁ జుట్టును చెలికత్తెలయొక్కయు పటకుటీరములును, ఆచుట్టు నొక పటావరణమును, ఆచుట్టును భటులయొక్క చిన్నచిన్న గుడారములును వేయఁబడి, యెవరితావున వారు బసచేసికొనియుండిరి. ఆరాత్రి వంటలు భోజనములునుజేసి, యందఱు నిద్రించినతరువాత, కావలివార్లుమాత్రము వంతులవరుసను గాచికొని చుట్టుఁదిరుగుచుండ, లోపల మాలతి మాధవిని పరిచారికలను దన సమీపమునకుఁబిలిచి, యొకయుక్తిపన్ని యది నడిపెడురీతి వారికందరికి మూఁడు యామములవఱకును బోధించెను. వారు మంచి నమ్మఁదగిన పరిచారికలును, మాలతికై తమ ప్రాణములైన సమర్పింపవలసిన వారునుగాన, దమకు నియమింపఁబడిన పనులయం దతిజాగ్రతగలవారై యుండిరి. తెల్లవారుజామున మాధవి యా గుడారమునఁ బరచియున్న వరిగడ్డి నొక నిలివెడు బొమ్మగాఁజుట్టి, దానిచుట్టును పోలిక తగులకుండునట్లు గుడ్డచుట్టి, క్రింద నొక చాపపరచి, దానిమీద నీబొమ్మను దక్షిణపు తలయంపిగానుంచి, యామీద నొక సన్నమైన దుప్పటికప్పి, యక్కడఁ గూర్చుండి యేడువనారంభించెను. అంతకుము మాలతి యా సమీపముననున్న చెట్టుయొక్క తొఱ్ఱలో డాగికొనెను. ఈ బొమ్మచెం నందఱునుంజేరి యొక్కపెట్టున గొల్లున నేడువసాగిరి. అదివిని చుట్టునున్న భట పరుగెత్తివచ్చి, యేమియని యడిగిరి. ఎవ్వరు నొకమాటయైనఁ జెప్పక యా బొ మీఁదఁబడి మొత్తుకొనుచు మొఱ్ఱపెట్టుచుండిరి. ఆయేడ్పులందు వచించెడి వాక్యము విని, మాలతి పాముగరచుటచేఁ గాలధర్మమొందెనని యెంచి, పరివార జనులెల్ల దుఃఖింపఁజొచ్చిరి. తెల్లవారినవరకు నొక్కతీరున నేడ్చుచున్నవారి నందఱిని నివారించి, యుదయముకాఁగానే మాధవిమాత్రము బయటికివచ్చి, భటులలోని

యజమానునిబిలిచి "ఏమో దైవానుగ్రహముచాలక కాఁగలకార్యమైపోయినది. ఎక్కడనుండివచ్చెనో మాయపాము! పాముమంత్రములో నాకంటె నెక్కువ తెలిసినవారుండరని నేను నమ్మను. ఆయువు చెల్లినప్పుడు మనమంత్రములు నౌషధములు నేమిచేయఁగలవు? ఇంతకును విధి యిట్లున్నది. ఇఁక నీవిచారముతో నిట్లున్నఁ బ్రయోజనమేమి? ముందుసాధన మాలోచింపుము." అనెను. వాఁడును మిక్కిలి దుఃఖపడి, నలుగురు భటులనుబంపి, యాతోఁటయందుండెడు సెండుకట్టెలనుగొట్టించి, తెప్పించి చితిపేర్పించెను. మాధవి దాసివాండ్రచే మాయశవమును మోయించి, చితిమీఁదఁబెట్టించి, మీఁది గడ్డియుఁ గరయే యామీఁద మఱికొన్ని కట్టెలువేయించి, యేడ్చుచుఁ దానగ్నిముట్టించెను. మఱియొక్కమారు స్త్రీలందఱు చితిచుట్టుముంబడి మొఱ్ఱలువెట్టిరి. ఆతయుఁ దీఱినతరువాత మాధవి పరిచారక భటుల నుద్దేశించి "యిఁక మీరు మీపురమునకుఁబోయి జరిగినగతిని రామరాజుగారితోఁ జెప్పుఁడు. మేమందరమును మాయూరికింబోయి పద్మనాభరాజుగారి కెఱిఁగించెదము" అని చెప్పెను. అప్పుడా స్త్రీపురుషులందఱును కృష్ణానదిలో స్నానములుచేసి, మాలతి పేరుచెప్పి తర్పణములు విడిచిరి. భటసమూహము బయలుదేఱి పోయినతరువాత, మాలతి నవ్వుచుఁ జెట్టుదిగివచ్చి "మీరు నేను నేర్పిన నాటకమును జక్కఁగా వినికిడి చేసితిరి. ఇఁక మీరారంగపల్లికిఁబోయి నా తల్లిదండ్రులతో మాలతి పాముగరచుటచే మరణమునొందెనని చెప్పుఁడు. ఈగుట్టు ఎవ్వరికైనఁ దెలియనిచ్చెదరుసుమీ. నాకీ మాధవిమాత్రముచాలును. ఈమెను నాకు విడిచిపెట్టి మీరందఱు పొండు." అని మాధవితప్ప తక్కినవారి నంపించివేసెను. తరువాత నచ్చేడియ లిద్దఱు పురుషవేషములుధరించి, మాలతి మాల్యవంతుఁడనియు, మాధవి మాధవుఁడనియు, నామధేయములను మార్చుకొని, వర్తకమునకై తమవద్దనున్న ధనమును, అలంకారములను మూటగట్టి పట్టుకొని బయలుదేఱి, కాలుమార్గముగ ముందు తంజావూరుఁ జేరి, యచ్చట మాలతి యొక్క హారములనువిప్పి, కొన్ని రత్నములను విక్రయించి, కావలసినవర్తకసామగ్రిఁ గొని, కొందఱు సేవకులను జేర్చికొని బయలుదేఱి పాండ్యరాజులు నివసించు మధురాపురమునఁ గొన్నినాళ్లుండి, యచ్చట చాయబట్టలు మొదలగునవి తీసి, యచ్చటినుండి యాదారిని రామేశ్వరమునకునుబోయిరి. అచ్చట వారికొక యాటంకము సంభవించినది. పాంబంకాలువలో పడవయెక్కి పోవుచుండఁగా నాకస్మి... గా గాలి వాన వచ్చుటచే పడవ రామేశ్వరముచేరుటకు మారుగా నాసవ... యొకదీవికిఁ జేరినది. ఐనను ప్రాణములతో సురక్షితముగఁ బోత్తునకు మరి యేయపాయమును లేనందుకును, సంతసించి,

సింపవలెనని యెంచి, యొక చెట్టుక్రింద బసచేసిరి. ఆదీవియంతయు తాటిబ్రాకులతో దట్టముగ నిండియున్నది. వేరుచెట్లు లేవు. దీవియంతయు వెదకఁగ నొకచోట చిన్నగోతిలో కొంచెము మంచినీళ్లు కనిపించినవి, గాని, లేనియెడల నాదు వారికందరకు నెట్టియుపద్రవమగునో. ఆనీళ్లు తెచ్చి, యొక చెట్టుక్రింద మాధవి వండుట కారంభించెను. అట్టిసమయమున సముద్రతరంగములమీఁద నొక తాటియాకుల గొడుగు తేలి యాడుచుండుటఁజూచి, యది యేమియోయని భ్రమించి, మాలతి యావంకకు నడిచిచూచుచుండ, నొకరోగి మూలుగుచున్నట్లు వినవచ్చెను. ఇదియేమి! అని యిటునటుఁజూడ నొకచోట రెండు తాటిచెట్లను నడుమ నొక పొదయందుఁ జిక్కుకొని యక్కడనుండి తప్పించుకొని వెలికి రాఁజాలక పడియున్న యొక నల్లని మనుష్యుఁజూచి, కనికరించి సమీపమునకుఁబోయి, పరిశోధించెను. వాఁడు ప్రాణావసాన కాలమున పిక్కలుపుట్టినవానివలె వెక్కుచు, మాలతినిజూచి, మనసున సంతోషమునొంది, మ్రొక్కుటకయి చేతులెత్తఁబోయి, శక్తిలేమిచే మరల నెప్పటియట్ల చేతులుపడవైచెను. మాటలాడఁజూచెనుగాని అదియుఁగష్టతరమయ్యెను. అప్పుడు మాలతి వానినిఁదనసేవకులచే వెలికిఁదీయించి యప్పుడే అన్నమువార్చుచున్న మాధవిని బిలిచి కొంచెము చల్లార్చి మిల్లిగంటెడుగంజి వానినోటిలో వేసెను. వాఁడు మెల్లన నది మ్రింగెను. ఇట్లు కొంతగంజి కడుపునఁ బడినప్పటికి వాఁడు మాటలాడుటకు సమర్థుఁడై మెల్లన నిట్లనియె. „ఆహా! నాప్రాణములు నిలిపితిరి. మరికొంచె మాలస్యమైనయెడల నేనక్కడఁ జావవలసినదే.” „నిన్ను రక్షించినవాఁడు పరమేశ్వరుఁడు” అని మాలతి బదులుచెప్పి వానికి శరీరము స్వస్థపడువఱకు మూడురోజు లచ్చటనే నివసించి వానికిఁ గావలసిన గుడ్డలు మొదలగునవి యిచ్చి యొకనాఁడు „నీవెవ్వఁడవు? నీకీగతి గలుగుటకుఁ గారణమేమి?” అని యడిగెను. „అయ్యా! నాచరిత్రము వినుండు. భీమునిపట్టణమునయున్న హిమాంసాహేబు అను నోడవర్తకునియొద్ద చిరకాలము సేవకుఁడనైయున్నాను. నాపేరు మల్లిగాఁడు. కొన్నిరోజులక్రిందట నా యజమానునియోడ బొంబాయినుండి భీమునిపట్టణమునకుఁబోవుచు నీదారినివచ్చినది. అప్పుడు గాలి ప్రతికూలముగా నుండుటంజూచి నాయజమానుఁడు సింహళద్వీపమున కును దేశమునకును నడుమనున్న మార్గమున నోడ నడిపించెను. అప్పుడు నేను „అయ్యా వద్దువద్దు ఈమార్గమున సముద్రపులోతుచాలదు. ఇది చిన్నచిన్న పడవలు పోఁదగినదిగాని యిట్టి పెద్దయోడలు పోఁదగిన మార్గముకాదు,” అని యె

ఁ జెప్పినదంతయు వ్యర్థమయ్యెను. తప్పక యోడ దరిచాకి పగిలిపోవ

నశించిరి. నేనీతనేర్చినవాఁడ నగుటచే సముద్రములోఁబడి న

తేలితిని. ముందుకు పదిగజము లీదునప్పటికి నొక్కతరంగమువచ్చి తలక్రిందుచేసి యిరువదిగజములు వెనుకకుఁ గొనిపోవుచుండెను. ఏమిచేయఁగలను! తుదకు బలముడిగినది. కాలుసేతు లస్వాధీనములైనవి. ఇఁక నీదుటకు శక్తిలేక చావు నిశ్చయము చేసికొని యూరకుంటిని. అప్పుడు సముద్రుఁడే దయ తలఁచి యొక్క పెద్దతరంగముచే నన్నీ దరిఁ జేర్చెను. అయిననేమి! ఆకలిచేతను అలసటచేతనుం జావనున్న నన్ను మీరు రక్షించితిరి. ఇప్పుడు తమ దయవల్ల మరలఁ బలముకలిగినది. మీరును వర్తకులే గావున నన్ను మీభటునిగఁ జేకొని పోషింపవలెను. మీరును నావికాయాత్ర చేసినయెడల సింహళద్వీపమునందు కొళంబో, గాలీ మొదలైన తావులయందు నెనరిగిన వర్తకులున్నారు. వారితో సమావేశము చేయించెదను. ఇంకను—" అని చెప్పచుండ మాలతి "ఎందుకు? ఓడవర్తక మక్కఱలేదు. కొన్నిరోజులలోనే యిల్లు సేరవలసియున్నది. నీవిదివఱకు వర్తకప్రమార్గము తెలిఁగియున్నవాఁడవుగాన నావద్దం గొంత కాలముండుము." అనిచెప్పి, యక్కడనుండి రామేశ్వరముపోయి, మఱలివచ్చి యాపాండ్యరాజ్యమునఁ దిరునెల్వేలి మొదలగుతావులయందు సులభముగా దొరకెడు మంచిముత్యములుకొని, తరువాత కేరళరాజ్యమునఁ బ్రవేశించి, యచ్చట ఏలకులు లవంగములు, జాజికాయలు, మిరియాలు, మొదలగువస్తువులుతీసి, క్రమక్రమముగ వచ్చి, కొంకణదేశమునం గొంత వర్తకముచేసి, ఘూర్జరదేశమునందుఁ బ్రవేశించెను. అక్కడ నొక యుపద్రవము సంభవించెను. మాలతికిం బ్రతిదేశమునందును విశేష లాభమే కలుగుచుండెను గాని యచ్చట లాభమునకుమారుగా నష్టమేయయ్యెను. తుదకుఁ బ్రాణములతో గుజరాతుదేశమువిడిచి సింధుదేశమునఁ బ్రవేశించుటయే కష్టమయ్యెను. ఢిల్లీచక్రవర్తియగు అల్లాయుద్దీను అప్పుడాదేశముమీదికి దండెత్తివచ్చి, గొప్పయుద్ధముచేసి జయించుచుండెను. మహమ్మదీయులచే ననేకులు భాగ్యవంతులు దోచుకొనఁబడిరి. అహమదాబాదునందుఁ బ్రవేశించునప్పటికి మాలతియుం దోచుకొనంబడెను. అప్పుడు మాలతియు మాధవియుఁ జిన్ననాఁడభ్యసించిన యశ్వారోహణము నాయుధవిద్యను వినియోగపరచిరి. దొమ్మియుద్ధమునందు రాతులు తెగిపడి పోఁగా, పల్లములతోఁగూడ పరుగులెత్తుచున్న కొన్ని గుఱ్ఱములనుజూచి, మాలతి యొకగుఱ్ఱమునెక్కి, తనకత్తిని జేతఁబట్టి యుద్ధమునకారంభించెను. అదిచూచి వెంటనే మాధవియు నట్లుచేసెను. తుదకు శత్రువులను జయించుట కసాధ్యమై ముఖ్యమైన బంగారును రత్నములును మూటలుగట్టి యదివరకే భుజములందుఁ [illegible] కొనియున్నందునఁ, దక్షిణ వర్తకసామగ్రులను విడిచి, మాలతియు మాధవియు గుఱ్ఱములను వెనుకకు మరలించి, యొక్కపరుగున నహమదాబాదును విడి

పోయిరి. వారితో సిద్ధభటులుమాత్రము తప్పించుకొని వచ్చిచేరిరి. వల్లిగాఁడు మొదలగు తక్కిన సేవకులును దక్కిన వర్తకసామగ్రులును శత్రువులపాలయ్యెను. అట్లు మాలతి సింధుదేశమునందు రెండు శ్రేష్ఠములైన గుఱ్ఱములు నాక యష్ట్రమును మాత్రముతీసి, యా యుత్తరహిందూదేశమునందు మొగలాయీలకును అల్లాయుద్దీనుకును యుద్ధములు తరుచుగా జరుగుచుండుటయు, దేశమునందు నెమ్మదిలేకయుండు టయుఁ జూచి, వర్తకమును విరివిచేయుటమాని, శీఘ్రప్రయాణములుసేయుచు, నక్క డక్కడ వెలపొడుగు వస్త్రములు రత్నములుమాత్రము తీయుచుఁ, గ్రమముగా పంజాబు, ఢిల్లీ, ఆగ్రా, ప్రయాగ, కాశి, గయ, మూర్షదాబాదు, కలకత్తా, మేదినీ పురము, బాలేశ్వరము, కటకము, గంజము, రాజమహేంద్రవరము మొదలగు తావుల యందు, తనదేశపు జనులకుఁ బ్రియకరములగు వస్తువులను గొనుచు, విశేషలాభము వచ్చెడు వస్తువులను విక్రయించుచు, వచ్చి రాజమహేంద్రవరమునుండి పశ్చిమోత్తర ముగా నోరంగల్లుమార్గమునఁబోక, దక్షిణముగాఁ దిరిగి, మణలం గాంచీపురమునఁ బ్రవేశించి, యొక విశాలమగు లోగిలి యద్దెకుఁదీసి, యందుఁబ్రవేశించి, యంగడివేసి, యున్నమట్టుకు బంగారునగలును, రత్నములును, కాశ్మీరపుశాలూలును, బనారసుబట్ట లును విక్రయించుట కారంభించెను.

పదునొకండవ ప్రకరణము.

వర్తకవేషముతోనున్న మాలతికిని రాఘవునికిని సమావేశమగుట.

మాలతియొక్క వర్తకము పట్టణవాసులందరికిఁ దెలిసి, వచ్చుచుఁ గావలసిన సామగ్రులు గొనుచుండిరి. మాలతి వర్తకముచేయుటయందే యిచ్ఛగలదికాదు గావున వచ్చినవారి నందరిని రాఘవరాజు వృత్తాంతమడిగి తెలిసికొనుచుండెను. ఏవిధముచేతనైనను రాఘవునికిని రామామణికిని మిత్రభేదముగల్పించి, రాఘవుని దన యింటికి రప్పించవలెనని మాలతి యూహించుచు ననేకప్రయత్నములుచేసియు విఫలము లైనందున, నొకనాఁడు మరియొక యుపాయముచేసెను. వాసుదేవుఁడు తనయిల్లు విడిచివచ్చి రామామణియున్నవీథిలో నొకయింట నివసించియున్న సంగతిదెలిసి నాఁడొకబీదబ్రాహ్మణుఁడు ఆమార్గమునం బోవుచుండఁగా, వీధి యరుగుమీఁద నడియున్న మాలతి యిట్లనియె "స్వామీ! నమస్కారము. నేఁడు నా మీరు దానపాత్రులుగఁ గనఁబడుచున్నారు. కొంచెము లోపలికిరం

ఆఱవ ప్రకరణము.

ఇంతవఱకును త్రివిక్రమునిఁగూర్చి వ్రాసితిని. అట వెంకటేశ్వరుఁడును, సీతమ్మయు రామారావును నెట్లుండిరో ఆకథను విడనాడరాదు అట్లు వెంకటేశ్వరుఁడు త్రివిక్రముని వెతకుటకై నలుదిక్కులకును గూలివాండ్రనంపి కార్యముఁగానక చింతించుట వెఱ్ఱితనమనియు నిదియంతయుఁ దనలోపమువలననే వచ్చినదనియు, నెఱిఁగి రామారావు విషయమై తగుజాగ్రత తీసికొనుచుండెను పాపము! ముసలి బ్రాహ్మణుఁడు కాన భయమెక్కువగదా ఇట్లుండఁగా నొకనాఁడు వెంకటేశ్వరుని మేనమామకొడుకు చిన్నం వేదమూర్తిశాస్త్రులు తునినుండి రాజమహేంద్రవరమువచ్చి త్రివిక్రముఁడు రసూలుకొండవద్ద అడవులలో నొక పులివాతపడెనని చెప్పెను ఆమాట వినఁగానే వెంకటేశ్వరుఁడు గుండె గుభుల్లుమన నేలఁగూలఁబడి కొంత వడికిఁ దెప్పిరిలి ఇట్లు మాటలాడ నారంభించెను

వెం—అయితేను వేదమూర్తీ! నిజమేనాయిది? ఇది నీకెలాతెలిసింది?

వేద— వాడు తునిమీఁదుగానే నీవు వెళ్లమన్నావని చెప్పి విజయనగరం వెళ్లాడు అక్కడ మహారాజులంగారి దరిశనం చేసుకుని వారివల్ల చాలా గౌరవం పొంది, వారి అనుగ్రహంవల్ల అనేకులు బంట్రోతులతో కాశికి బయలుదేరి తోవలో రసూలుకొండదాటి పోతూండగా యితనిబండి వెనకపడినది మళ్లా కనపడలేదట కాని, తక్కినబళ్లల్లోవాళ్లు మళ్లా వెనక్కివచ్చి వెతికితే, ఒక మహారణ్యంలో ఒక వీరిబండి పెట్టెలు, రెండుమనిషిపుర్రెలువున్నాయి. మనుష్యులులేరు కనక మనవాడు చనిపోయినాడని అనుకున్నారు

వెం— అది సరిలే ఈసంగతి నీకెలాతెలిసింది?

వేద—నేను మొన్న విజయనగరంవెడితే అక్కడ కూడా వెళ్లిన బంట్రోతులు అన్నీచెప్పారు మనవాడు అవధానంచెయ్యడం, యింటిపేరు, పేరు, ఆనవాళ్లు, పురస్థలం ఒకటా— అది వింటూనే, నేను నీకు చెప్పాలని బయలుదేరివచ్చాను

వెంక—(గుండెలు బాదుకొని కొంతసేపేడ్చి) వేదమూర్తీ! ఇదంతా నావల్ల నైనదిసుమీ నేను వాణ్ని కోసుకుతినేవాణ్నంటే నమ్ముతావో నమ్మవో నాపోరు పడలేక వాడు పారిపోయాడు.

వేద— అలాగా? అయితే నువ్వుద్రోహివి. నీముఖంచూడరాదు. నాకు తెలియకవచ్చాను లక్ష్మిందేవమ్మఅక్క వున్నన్నాళ్లు ఆవిడను యేంచేసేవాడవో అంచేతనే ఆవిడ గోదావరిలో పడిచచ్చింది నీవు మంచివాడవనుకున్నాను ఛీ! ఛీ!

ఖండాలుఁడా (అని యొక తాటియాకును మొలనుండి తీసి అక్కడ పడవైచి) నేను యిక నీయింట్లో వుండను ఇదుగో వెళ్లిపోతున్నాను (అని పోఁబోయెను)

వెంక— నాయనా! కష్టాలు వచ్చినప్పుడే, నాకొంప తప్పకండి ఇదుగో వంటయినది సొలుగుమెతుకులు నోట్లో వేసుకుని మరీవెళ్లు చాలా దూరప్రయాణముచేసి వచ్చినావు నాలుగురోజులువుండి పోరాదా?

వేద— నేను వేరే అత్తిసరువేసుకు నేందుకు వొప్పుకుంటే వుంటాను

వెంక— సరే

అని అతనికి సరిపోయిన సామగ్రి మొదలగువానికి ప్రయత్నములుచేయించి కూతురును కొడుకును స్నానముచేయించి తానును స్నానముచేసియేమియుఁ దోఁచక యొకపెట్టున నేడుచుచుండెను.

ఇంతవరకును కుమారుఁ డెచ్చటనో బ్రతికియున్నాఁడని వెంకటేశ్వరుని తలంపుకాని యీచావుకబురు నెఱుంగఁడయ్యెను దీని విన్నతోడనే 'నాయనా, కాని దేశములలో కాఅడవులలో అపమృత్యువుపాలైతివా?' అని యిట్లు ప్రలాపించుచుండెను. రామారావు సీతమ్మలుకూడ నీతని జూచి వలవల యేడ్వసాగిరి ఇంతలో నూరి యమ్మలక్కలు కొంతమందిపోగయిరి అందు,

కామాయిగారిబుచ్చి— తాతగారూ! ఏడుస్తారేఁదుకు సంగతియేమిటి?

వెంక— ఏమీలేదమ్మా రసూలుకొండ అడవులు మా పెద్దవాణ్ని పొట్టలోఁ బెట్టుకున్నాయి (అని తాను విన్నదంతయుఁ జెప్పెను)

పెద్దింటిమంగమ్మ— (బుగ్గనుచేయిడి) అయ్యో యెంతఖర్మమే త్రివిక్రముఁడు పాపము చిలకలాగుండేవాఁడు వాడికేం యేమైత్తువచ్చిందమ్మా! చావుదలకు పారి పోయాడు! వాడికేమిటి కాశియేమిటి—

హనుమాయిగారి రామి— (చేతితో గడ్డమునుపట్టుకొని) ఓసెమ్మా! ఇంకా వస్తాడనుకున్నాను! వాడికిలా మృత్యువ తోసికొచ్చి ఊఁ సెట్టురూంటే యేంజేస్తాఁ మృత్యువు! అయ్యో!

సీతాయిగారి సుబ్బి— అవునే కాకపోతేను నేను ముఖంయెదుట చెపుతా మనపెద్దలు కాశికిపోయినవాడూ కాటికిపోయినవాడూ ఒకటని వూరికే అన్నాఁ వాడి దుండగీడుతనంచేత అలా పోయాడుకాని

వేదాంతం వెంకమ్మ— అయినదేమో అయిఁది తాతగారూ! ఏడిస్తే వాళ్లువస్తారూ! వాడిఋణంతీరింది వాడు పోయాడు! ఈసంసారం అదీఁ ఋణానుబంధం! ఇక ముందుపని చూడాలిగాని యేడిస్తే యేమయినట్ల

వుపాయం యేమయినావుంది! ఎందుకు వ్యర్థంగాను

వెంక— (మఱింత యేడ్చుచు) వెంకమ్మా! నీవంటే తెలిసినదానవు కనక అలా అంటావు పామరులకు మాకు ఆవూహతోస్తుంది! అయినా—

మాయలమారి మల్లమ్మ— అవునూ? మీరింతమందీ వేడుకచూడ్డానికివచ్చారా లేక నిజమైనవిచారంతోవచ్చారా? ఆ బ్రాహ్మఁడు మూడుఝాములై యింకా తిండి తినక మాడుతూంటే చంటిపిల్లలనైనా (అని రామారావు నెత్తుకొని) 'నాయనా యేడవకు' (అని కన్నులు ముక్కు తుడుచుచు) చంటిపిల్లలనైనా చూడక వూరుకున్నారేం? ఎవరైనా కొంచెం అత్తిసరు వేసిపెట్టండి? అమ్మలక్కలిందుకున్నారు? (అని ఒకవేళ నెవరైనను తన్ను వంటచేయుమందురను భయముతో) సడే! శాబాసు! (అని చిత్రముగా శిరస్సును త్రిప్పుచు వెడలిపోయెను)

సుమతుల మంగమ— హుఁ ఔనమ్మా! వెంకమ్మచెప్పినట్టేఅయింది. మొన్న మా యింటిదగ్గిర ప్రశ్నకూడా అడిగాను అతఁడు అనుమానిస్తూ అనుమానిస్తూ చెప్పాడు

రాద్ధాంతం పుల్లమ్మ— ఏమనిచెప్పాడమ్మా? వస్తాడన్నాడా? తప్పుచెపితే చూడు వాణ్ని—!

సుమతుల మంగమ్మ— ఏమిటో యేమనడం — ఇప్పుడామాట యెందుకు గడియక్రిందట మనమిదిమెఱుగం ఘడియ మనదిగాదు. క్షణం మనదిగాదు అంతా స్వామికటాక్షం ఏమిటో ఇలా రోజులువెడుతూంటాయి

ఈవిధముగా నూరిపేరక్కలు నాఁడు నాలుగుగంటలవరకునువచ్చి పరామర్శలు చేయుచునేయుండిరి ఆవెనుక వెంకటేశ్వరుఁడులేచి చంటిపిల్లలకిద్దరకు నింత అన్నము పెట్టెను కానిఅతఁడు తిండితిననేలేదు చేతికెదిగిన చెట్టంతకొడుకు పోయినప్పుడు ఎవరి కేమితోఁచియుండును ఆపిమ్మట త్రివిక్రమునకు జరిగించవలసినదినవారక్రియలుజరిగించెను

ఇట్లు కొంతకాలము పోగాపోగా వెంకటేశ్వరుని మనస్సును కొంతవఱకు స్వస్థమాయెను ఆవెనుక రామారావున కుపనయనమును, సీతమ్మకు వివాహమును చేయ వయస్సువచ్చినందున సీతమ్మ వివాహమునకుఁదగిన సంబంధమును మాటలాడు చుండెను. సీతమ్మ విద్యావంతురాలు కావున తాను విద్యాధికుని వివాహముచేసికొన లెనని తలంపు వెంకటేశ్వరునికి ధనవంతుని జూడవలెననితలంపు 'ధనసంపాదనము చేయవలెనన్న విద్యనేర్చుకొనవలెనుగాని, ధనసంపాదనముచేయు నవసరము లేని సమయమున విద్యయేల' నని వెంకటేశ్వరుఁడు వాదించును విద్యావంతుఁడయి నను నేలాగో యీ వెంకటేశ్వరునకీపిచ్చి అవును. కళాన్వితుఁడయినను చంద్రుని యందు కళంకములేదా? అందముకలదైనను గురివిందపూసకు నలుపువర్ణ మొక్కటిం

చుకలేదా? అట్లే యీ విద్యావంతునకిప్పించి యొక్కటున్నది. అంతటఁ గొంచెమించు పదిసంవత్సరముల వయస్సుగల యీ సీతమ్మతండ్రిపలని ప్రయోజనము లేశమాత్రము లేదని యెఱింగియు, నిట్లు ప్రస్తావింపఁదొడఁగెను

సీత— నాన్నగారూ! తమరు నాకు కొంచెమో గొప్పో చదువుచెప్పినారు దీఁకి చక్కగా సరిపోవునట్లు నాకొక చదువుకొన్నవరుని నిచ్చి పతిభిక్షపెట్టితిరా నాబ్రతికియున్నంతకాలము సంతోషిస్తాను వివాహమనగా ముచ్చటలకు జేయునది కాదు. వెయ్యేళ్లపంట

వెంక— అమ్మాయీ! నీమాట నిజమే కాని చదువుకొనడము డబ్బుసంపాదనకుఁగదా డబ్బున్నవాఁడికే నిస్తాను. నీకాలిప్పలెందుకు

క "పలుచదువులు చదివినచో । బలుగాకియటంద్రు నరుని, పలుగాకులకీ

వంతురె తనయలఁ దండ్రులు । వలదు చదివిచెడెడి చెడుగు బాలురఁ గొనఁగన్."

అని వెనుక నేను పద్యముచెప్పినప్పుడందరు నిది దివ్యముగానున్నది నీమాటున్ని చదువురానివారికిచ్చుకోమన్నారు నేను సరేనంటే అంతాఆమోదించారు చూచావా నామాట సర్వజనసమ్మతము. నిన్ను చదువురాకపోయినా భాగ్యవంతుడికిస్తాను. చదువెందుకే యేడవను —

సీత— నాయనగారూ! అదిగాదు విద్యవిషయమై శాస్త్రులు యేమంటున్నారో వినండి

"విద్యానామనరస్య రూపమధికం, ప్రచ్ఛన్నగుప్తం ధనం
విద్యాభోగకరీ, యశస్సుఖకరీ, విద్యాగురూణాం గురుః
విద్యా బంధుజనో విదేశగమనే, విద్యాపరాదేవతా,
విద్యారాజసుపూజితా, నహి ధనం విద్యావిహీనః పశుః"

"విద్యనిగూఢగుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్యయశస్సుభోగకరి విద్యగురుండు విదేశబంధుఁడున్
విద్యవిశిష్టదైవతము, విద్యకుసాటిధనంబులేదిలన్
విద్యనృపాలపూజితము, విద్యనెఱుంగనివాఁడు మర్త్యుఁడే,

భర్తృహరి పైనచెప్పినట్లు వ్రాశాడు

వెంక — వేలెడున్నావో లేదో నాతో వాదించబోతున్నావే? నీ ప్రమగ్రంథమే నేను ప్రమాణగ్రంథంగా తీసుకుంటాను ఆగు ఈ శ్లోకంవిను

యస్యాస్తి విత్తం స నరః కులీనః । సపండితస్సశ్రుతవాన్ గుణజ్ఞః
స ఏవ వక్తా, సచ దర్శనీయ । స్సర్వేగుణాః కాంచన మాశ్రయంతే

‘ఏనరునకు విత్తముగలదా। నరుఁడు కులీనుఁ డధికుఁ డార్యుఁ డతండే
ధీనిధి ధన్యుఁడు నేర్పరి। నానాగుణగణము కాంచనంబున నిలుచున్’
దీనికేంజవాబిస్తావు?

సీత— ఎంతడబ్బుంటేనేం ఒక్కమాటు ఒక్క దొంగ దోచుకుపోతే మష్టి చిప్ప చేతకొస్తుంది. మళ్లా చదువస్తే గణించుకుంటాడు కాని లేకపోతే యేముంది అందుకే యీశ్లోకం పద్యం విను

“హర్తుర్యాతినగోచరం కిమపిశంపుష్ణాతియత్సర్వదా
హ్యర్థిభ్యః ప్రతిపాద్యమానమనిశం ప్రాప్నోతి వృద్ధింపరామ్
కల్పాంతేష్వపి నప్రయాతి నిధనం విద్యాఖ్యమంతర్ధనం
యేషాంతాన్ప్రతిమాన ముజ్ఝతనృపాః కస్తైః సహస్పర్థతే”
“కనఁబడ దెవ్వరేబలిమిఁ గైకొనవచ్చిన, నిచ్చలున్ సుఖం
బెనయఁగఁజేయు, నర్థులకు నిచ్చినహెచ్చు, యుగాంతవేళలం
దును జెడదట్టివిద్యయను సూత్నధనంబు గడించుకొన్న వా
రిని సవరింపనేరని కుభృత్తులతోడ విరోధమేటికిన్

వెంక— నీవుచెప్పినది బాగానేవుందిగాని, వెనుక నేను పదిమందిలోను అలా వొప్పుకొని యిక మాట తిరగలేను నూరను వెయ్యను అని వెడలిపోయెను

ఏడవ ప్రకరణము.

అంతట సీతమ్మ తనతండ్రి యభిప్రాయము నెఱిఁగినది కావున నెట్లయినఁదనకుఁ దగిన వరుని తానే చూచుకొన నిశ్చయించెను ఆ ముసలివాఁడు ఇదివఱకుఁ బెద్ద దెబ్బలను బెక్కింటినిఁ దినుటఁగియు నింకను తప్పుత్రోవనే పోవుచు, ఒప్పుతెలిసి నను, తప్పుపనులనుజేయ నేయూహించుచునుండెను ఎంతకాలము తెలివితక్కు వగా ప్రవర్తింతురో అంతకాలమును నష్టములేవచ్చును. ఇప్పుడు సీతమ్మచేయుచున్న మూహకుఁ గారణభూతుఁ డాతఁడేకదా? ఈవఱకు రాజమహేంద్రవరమున సూరి శ్వనాథశాస్త్రులవారి కుమారున కింకను వివాహముకాలేదు అతఁడు మంచి విద్యాంతుఁడు. ఎట్టి ఘనపండితులనైనను జయించి యనేక బిరుదముల నందినవాఁడు అతఁడు మంచి విద్యాగంధముగల స్త్రీని వివాహమాడవలెనని తలఁచుచుండెను ఒకనాఁడు సీతమ్మ తమబడిలో దాసితో నేమో మాటాడుచుండఁగా.

దాసి— సీతమ్మగారూ! మీపెళ్లెప్పుడు

సీత— (సిగ్గుతో) ఆమాట నీకెందుకు; ఊరుకోందూ.

దాసీ— కాదమ్మా! ఆతమాత్రమడగ కూడదా. ఎవరి బొట్టెడమ్మా.

సీత— పోవే నీవేమిటి (అని దీనికేమైన సంబంధము తెలియునేమోయని) ఇంకా యెక్కడా కుదరలేదు మానాన్నగారు మంచి చదువుకున్నవాడి కిస్తాడట. వారెక్కడా దొరకడంలేదు

దాసీ— అయ్యమ్మగారు. మన ముఖ్యప్రాణరావుగారున్నారే ఇశ్వనాథయ్యగారికొడుకు. ఎన్ని పిరుదులున్నాయమ్మా? ఆయనకు.

సీత— (నవ్వుచు) ఎన్నిపిరుదులే వుంట?

దాసీ— అయ్యొమ్మా పండితుల్ని గెలిస్తే ఏసినారు కారమ్మా. మనిషి సక్కగ సుక్కలాగుంటాడు ఏంగొంతుకమ్మా పదమాడితే ఊం, పాములు రావాలె

సీతమ్మ ఆమాటలను విని లోపలకుపోయెను ఆ దినమే ముఖ్యప్రాణరావుగారి యింటి యెదుటనుండు తన స్నేహితురాలగు లక్ష్మీబాయమ్మగారియింటికిఁ బోయి, అక్కడ నామెతో వీధియరుగున లెక్కవేసికొనుచుఁగూరుచుండెను ఇంతలో సాయం కాలము చల్లగాలికై ముఖ్యప్రాణరావు లోపలినుండి బైటకువచ్చెను ఆయనను చూచినతోడనే అతఁడే తన మనోనాయకుఁడని భావించి తన స్నేహితురాలితో నాయన యెవరయినది తెలిసికొనుటకై,

'అదుగో మీ బావగారు' అనెను

లక్ష్మీ— మీ బావగారు మాబావగారేం

సీత— మీయింటిదగ్గిర వున్నారుకనుక

లక్ష్మీ— ఈమాటలు ఆయన వింటున్నారే బాగుండదు. ఊరుకో. (అని రహస్యముగాఁ జెప్పెను)

ఆమాటలను వినుచున్న ముఖ్యప్రాణరావు ఈ యిరువురు బాలికలను జూచి లక్ష్మీబాయమ్మతో,

'లచ్చీ ఈపిల్ల యెవరిపిల్లే చాలా ధైర్యంగా మాట్లాడుతోంది'

లక్ష్మీ— విస్సా వెంకటేశ్వరుఁడు శాస్త్రిులుగారి కూతురు

ముఖ్య— మన త్రివిక్రమరావు చెల్లెలుకాదూ?

లక్ష్మీ— అవును మంచి బుద్ధిమంతురాలు

ముఖ్య— ఏతరగతిలో చదువుతోంది

లక్ష్మీ— మాతరగతే, మా పాఠశాలలో మగవాళ్లలోనూ, ఆడవాళ్లలోనూ యింత తెలివిగలవారు మఱొకరులేరు. తెలుఁగు సంస్కృతం రెండు బాగావచ్చును.

ఉభయభాషలలోను కవిత్వం చెప్పుతుంది. వ్యాకరణానికి నిధి లెక్కలు ఒ నక్కరే లేదు.

ముఖ్యప్రాణరావు ఆమాటలనువిని చాల సంతసించి తనకీపిల్ల కుదిరిన బాగుండు ననియెంచి, యెట్లయిన ప్రయత్నించుచుదమని యనుకొనుచు ఆమె లెక్కలపుస్తకము వైపు తొంగిచూచెను సీతమ్మ అక్షరములు ముత్యములవలె చక్కగానుండెను ఆమె వ్రాత నేర్పునుచూచి యాపుస్తకమును చేతినుండి తీసికొని అందు కొన్ని లెక్కలను చూడఁగా నాతనికామె తెలివితేటలత్యాశ్చర్యమును గలిగించెను ఎంత కఠినమైన లెక్కలైనను సులభముగా కొద్దిపాటి ప్రయాసముతోనే చేయుట కామెచేతనే కనిపెట్టఁబడిన కొన్నిమార్గములను జూచునప్పటికి ఆతనికి ఆమెయందుగల సౌహృద భావము హెచ్చెను అంతట 'నీకు సంస్కృత మేపాటివచ్చునో పరీక్షించెదను ఈశ్లోకము నన్వయించుము' ని ఈ క్రిందిశ్లోకమును చదివెను.

'పాయాద్వః కరణో రణో రణ రణో రాణో రణో రావణో
గత్వాయేన రమా రమా రమరమా రామా రమా సారమా
శ్రీరామానుదయో దయో దయదయో దామోదయో దేదయో
విష్ణుర్జిష్ణు రథీ రథీ రథిరథీ రాథీరథీ సారథీ'

ఈశ్లోకముచే ముఖ్యప్రాణరావు ఇదివఱ కెంతమంది పండితులనో ఓడించి యుండెను సీతమ్మయు నాశ్లోకము నాతని మఱల చదువు మనకుండఁగనే యొప్పఁ జెప్పి తనకుఁ బూర్వ మెప్పుడో యాశ్లోకమునకు వ్యాఖ్యానము వచ్చియున్నట్లు గడగడ దానికర్థముఁ జెప్పెను. ముఖ్యప్రాణరావును చూడఁగానే యామె మనస్సు అతనియందుఁ దగులుకొనెను ఆయన రూపరేఖావిలాసము లీమెకచ్చెరువును ఈయమ సౌకుమార్య సుశీలాదులాయన కద్భుతమును గలుగఁజేసెను పేదకుఁ బెన్నిధియబ్బిన మాడ్కి నీ ముఖ్యప్రాణరావున కీమె లభించుటచే నాతనికి అమితమగు నానందము గెను తమ కిరువురకును వివాహము స్థిరమాయెననియె యాతని యుద్దేశము సీతమ్మ నిని వీక్షించినను నాతఁడు విద్యావంతుఁడో, లేక సామాన్యుఁడో యను నొక మనస్సున నుకొని యాతనితో నిట్లనియె

సీ— అయ్యా! తమరు నన్ను కొంతవఱకు పరీక్ష చేసినారు. తమరిని నేనొక ౨ మడిగెదను సదుత్తరమిచ్చిరా మీరు విద్యావంతులని మెచ్చుకుందును అని గర్భముగా లక్ష్మీబాయమ్మ తెలిసికొననేరకుండునట్లు తన యభిప్రాయమును పనకు వెల్లడిచేసెను.

ముఖ్య— అలాగే నీవు మెచ్చుకొని నాకిచ్చునదేమున్నది ఆ బహుమతులు

ం కపోవునా?

సీతమ్మ ఆమాటలను విని యాయనకుఁ దన్ను వివాహము చేసికొన నిచ్ఛలేదేమో యని చింతించి, ఎట్లయిన వీరిని వలలో వేయవలెనన్న ప్రయత్నముతో—

సీ— మీకు నేనీయవలసిన బహుమతులేమున్నవి? అయినప్పటికి మీ విద్యాధిక్యమును చూచి చాలా తెలిసినవారని మెచ్చుకుంటాను అంతకంటె నేను చేయున దేమున్నది మీయెడల నేనే గౌరవముతో నడువవలెనో అట్లు నడిచెదను ఇంక నేమైన నున్నదా ఇప్పుడు మిమ్మును పరీక్షించిన మీ యాదరణకుఁ బాత్రురాలను 'కాఁగలను. ఆపైని మిమ్ము నేను బుధుల కుపచర్య చేయవలసినరీతిని, మీ కుపచర్య చేసెదనేమో?

ముఖ్యప్రాణరావు ఆమాటలను చక్కగా పరిశీలించి అందలి యర్థమును సీతమ్మ యభిప్రాయమును గ్రహించి యామెకుఁ దన యభిప్రాయమునుగూడ వెల్లడిపఱచఁ దలఁచి యిట్లనియె

ముఖ్య— సరే తెలిసినది నన్ను నీవు పరీక్షచేసి యోడించితివేని, ముందెల్ల కాలమును నాకు మాటలువచ్చునట్లు చేతువేమో నేను మహాపండితుఁడనా ఐనా నీ ప్రశ్నబలముఁగూడఁ జూచెదను ఏదీ! ఏమి యడిగెదవు.

సీత— (నవ్వుచు నాతని యభిప్రాయమును గొంతవఱకు గ్రహించి) మీరు చదివినదానిలో రసవంతములగు కొన్ని శ్లోకములను చదువుడు ఇదియనాప్రార్థన. ముఖ్యప్రాణరావు అంత విద్యావంతురాలు దొరకినదను సంతోషముచే నెన్నియో మంచిశ్లోకములను మధురవాక్కులతోను, కలశ్రావ్యనినాదములోను జదువనారంభించెను. ఆ కంఠస్వరమును, అర్థగాంభీర్యముగల యీ శ్లోకముల చమత్కారమును, శ్లోకార్థము లన్నియు నన్యాపదేశములుగాఁ దన్ను వివాహమున కిష్టపడుమని గట్టిగాఁ జెప్పుటయు, వీనినన్నిఁటినిఁ దిలకించి సీతమ్మ యీపద్యమును చదివెను

ఉ మున్నలభీష్మకుండు దన ముద్దుకొమార్తెను దుష్టశీల సం
పన్నునకీఁదలంప, నది భావమునం దలపోసి కాంత దాఁ
గ్రన్ననఁ గృష్ణుపాలికి స్వకార్య ఫలేప్సితయాచు బ్రాహ్మణుం
బన్నుగఁ బంపదో యతఁడు భద్రతఁగావఁడొ? చింతలేటికి?

ముఖ్యప్రాణరావు ఆ పద్యమునువిని, యామె యభిప్రాయమును, నింటివద్ద నామె తవలన రాఁబోయెడి యిక్కట్టులను, నందులకుఁ దాను జేయవలసిన ప్రయత్నము నీమె చెప్పెనుగదా యని యెన్నికొని, ఇంక నటఁ గూరుచుండిన నెరు లనుమానపడ రనియు, నింతవఱకును లక్ష్మీబాయికి కన్నుమూసితిమనియు సీతమ్మతో నర ~ ము

శా. పోనీ నే వెలయాలనా యిటులు నీవాగ్బాణముల్ చాలుఁ బో
పో నవ్వేరెవరైన విన్న నిట నేర్పుల్సూపఁగావచ్చితో
నానాథుం డిది విన్నయంతఁ దనకున్నాకన్నహానిరా
దే నావంటికులాంగనామణికి న్యాయంబౌనె యీమార్గముల్. — ఆ. ౭.

మ. ఎలనాగా! తలయెత్తిచూడఁగదె నీవెవ్వారు నీపేరు మేమి కా
వలెనే యంచని యమ్మలక్కలిటు త్రోవన్ వేఁడ నీమైఁడి చా
యలచే మించు నతండు నామగఁడు యియ్యానంచుఁ తటన్ సిగ్గుచేఁ
దలవంచన్ మహిఁ కన్యనారలడె యాతం డెవ్వఁడంచున్నగన్. — ఆ. ౫.

ఉ. ఓ యిగురాకుబోఁడి! కనవో వినవో యిది యేమి చెల్ల నీ
ప్రాయపుఁ దోయజాక్షు లెదఁ బాయరొ కష్టపు ప్రాణనాథులం
బ్రాయముఁ గిత్తఁ బుత్తురటె పల్కవె నీమది నున్నయట్టి యా
నాయకుఁ దెల్పవే త్రిదశనాయకుఁ గోరినఁ దెచ్చి కూర్చెదన్ — ఆ ౯.

శా. రంభాభోగముఁ గోరి యాగముల కర్థంబెల్ల వెచ్చించుటో
యంభోదమ్ముల జాడ చెర్వు లమాద్యంతంబు వల్లించుటల్
సంభోగేచ్ఛ జనించెనేని మఱి వేశ్యారత్నముల్లేరొకో
సంభోగించఁగరాదె కానరు జనుల్ జ్ఞానంబు సామాన్యమే. — ఆ. ౧౦.

అప్పుడూరి - కిచ్చయ్య.

ఈ కవి కాళిదాస ప్రణీతమయిన రఘువంశ మహాకావ్యమును పదియాశ్వాసముల గ్రంథముగా రచియించెను. కిచ్చయ నియోగిబ్రాహ్మణుఁడు, గురవయామాత్యపుత్రుఁడు, హారితసగోత్రుఁడు, చెన్నకృష్ణశాస్త్రిశిష్యుఁడు. ఇతఁడు నూఱు నూటయేఁబది సంవత్సరములక్రిందట నుండినట్లు తెలియవచ్చుచున్నది. ఆంధ్రరఘువంశకావ్యము సంస్కృతకావ్యమంత మనోహరముగా లేకపోయినను మొత్తముమీఁద రసవంతముగానే యున్నది. కవిత్వశైలి తెలియుటకయి రఘువంశమునుండి రెండుమూఁడు పద్యముల నిందుఁ బొందుపఱుచుచున్నాము—

ఉ. ఉన్నతమర్త్యలభ్యపదమొందెద నన్మతి నూర్ధ్వబాహుఁడై
యున్న సగర్వఖర్వ మనుజో[illegible] మందబుద్ధినై
కొన్న నరుండు సాధుకవికుంజర కీర్తి నహింపనెంచినన్
సన్నుతిచేయఁబోవు నరరోకా సత్కృతులైన సమస్తమాజనుల్. — ఆ. ౧.

చ. పొలఁతిరో! విన్ము ముత్తియపుఁ బూసలఁబోలెడు బాష్పవారిబిం
దులఁ బరిపంథిధాత్రిపవధూస్తనపాళిని బ్రసరించు నీ
కలితమహారాజుఁడైన మహీకాంతుని చేత సమర్పితంబులై
యలరె గృహీతసూత్రకములై తగుమౌక్తికతారహారముల్. — ఆ. ౪.

మ. తనపై విశ్వసనంబు పంక్తిముఖసూనృతత్వంబున న్మున్పచెం
దని యీభూజనులెయ్యెడన్ నిజచరిత్ర బందు విశ్వాస మొం
దిన మీయాజ్ఞఁ బరిగ్రహింతుఁ దనయార్తిం గాంచి శోధిల్లు న
జ్జనకక్ష్మావిభు కూర్మిపుత్రిననికౌసల్యాతనూజుండనన్ — ఆ. ౫.

ఈకవి రఘువంశముగాక మాధవాభ్యుదయమను మఱియొక ప్రబంధమునుగూడ రచియించెను. ఈక్రింది రెండుపద్యములును మాధవాభ్యుదయములోనివి—

ఉ. అంతటనాకనాఁడు చతురాస్యుఁడు వేదచయంబుఁగానమిన్
వంతమరంతచింత బలవంతము శాంతము సంతసిల్ల శ్రీ
కాంతనితాంతకాంత పదకంజయుగంబు మదిన్ ఘటించి య
క్రాంతభరమైక భక్తిఁ గరసారసముల్ముకుళించి యిట్లనున్.

శా. త్రుంతున్ సోమకు నుద్ధరింతు నిగమస్తోమంబు లంచున్ రమా
కాంతుండొందె సువర్ణసంఘటిత జాగ్రత్పుష్పవర్ణీకృతా
తాంతోత్తాలకరాళవాలహతి ధూతప్రోదసీశాప్రుష
త్సంతానాహతినిష్పతత్సురతరూద్యత్సూనమీనాకృతిన్. — ఆ. ౧.

రోసనూరి - వేంకటపతి.

ఈకవి కృష్ణమాయావిలాసమను మూడాశ్వాసముల పద్యకావ్యమును రచియించి దానిని వేంకటగిరి సంస్థానప్రభువయిన శ్రీవెలుగోటి బంగరు యాచమనాయని కంకితముచేసెను. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు; లింగనామాత్యుని పౌత్రుఁడు; గంగనమంత్రి పుత్త్రుఁడు, కాశ్యపగోత్రుఁడు. కృతిపతి తండ్రియైన కుమారయాచభూపాలుఁడు తనకు "తిక్కయజ్వ" యను బిరుదము నిచ్చినట్లు కవి యీపద్యమునఁ జెప్పుకొన్నాఁడు—

మ. నను శ్రీభూపతిలింగపాద భజనానందున్ గుమారేచ భూ
జనపాలాగ్రణి తిక్కయజ్వయనుచుం జాలంగఁ బేరిచ్చి ప్రో

శా. పౌనా నే వెలయాలనా యిటులు నీవాగ్జాలశ్రీ చాలుఁ బో
పో నవ్వేరెవరైన విన్న నిట నేర్పుల్సూపఁగా వచ్చితో
నానాఘుం డిదివిన్నయంతఁ దనకున్నాకన్న హోహో నిరా
ఘా నా వంటికులాంగనామణికి న్యాయంబౌనె యీమార్గముల్. — ఆ. ౭.

మ. ఎలనాగా! తలయెత్తి చూడఁగదె వీరెవ్వారు వీరేమి కా
వలెనే యంచని యమ్మలక్కలట త్రోవన్ వేఁడ నీపైఁడి చా
యలచే మించునతండు నామఱఁది యానంచుం తటన్ సిగ్గుచేఁ
దలవంచన్ మహికన్యనారలదె యాతం డెవ్వరంచున్నగన్. — ఆ. ౮.

ఉ. ఓ యిగురాకుబోఁడి! కనవో వినవో యిది యేమి చెల్ల నీ
ప్రాయపుఁదోయజాక్షు లెడఁబాయరె లోకప్పుచు ప్రాణనాథులం
బ్రాయము రిత్తఁ బుత్తురటె పల్కవె నీమది నున్నయట్టి యా
నాయకుఁ దెల్పవే త్రిదశనాయకుఁ గోరినఁ దెచ్చి కూర్చెదన్. — ఆ ౯.

శా. రంభాభోగముఁ గోరి యాగముల కర్థంబెల్ల వెచ్చించుటా
యంభోదమ్ములఁ జూచి చెర్వు జలమాద్యంతంబు చల్లించుటల్
సంభోగేచ్ఛ జనించెనేని మఱి వేశ్యారత్నముల్లేరొకో
సంభోగించఁగరాదె కానరు జనుల్ జ్ఞానంబు సామాన్యమే. — ఆ. ౧౦.

అవుడూరి - కిచ్చయ్య.

ఈకవి కాళిదాస ప్రణీతమయిన రఘువంశ మహాకావ్యమును పదియాశ్వాసములగ్రంథముగా రచియించెను. కిచ్చయ నియోగిబ్రాహ్మణుఁడు, గురవయామాత్యుని పుత్రుఁడు, హరితసగోత్రుఁడు, చెన్నకృష్ణశాస్త్రిశిష్యుఁడు. ఇతఁడు నూఱునూట యేఁబది సంవత్సరములక్రిందట నుండినట్లు తెలియవచ్చుచున్నది. ఆంధ్రరఘువంశకావ్యము సంస్కృతకావ్యమంత మనోహరముగా లేకపోయినను మొత్తముమీఁద రసవంతముగానేయున్నది కవిత్వశైలి తెలియుటకయి రఘువంశమునుండి రెండుమూఁడుపద్యముల నిందుఁ బొందుపఱుచుచున్నాను—

ఉ. ఉన్నతమర్త్యలభ్యపదమొందెదనన్మతి నూర్ధ్వబాహుఁడై
యున్నసగర్వఖర్వ మనుజోత్తము వైవడి మందబుద్ధి నై
కొన్ననయుండు సాధుకవికుంజర కీర్తి నహింపనెంచినన్
సన్నుతిచేయఁబోవుదురొకో సత్కృపులైన సమస్తభూజనుల్, — ఆ. ౧.

చ. పొలఁతిరో! విన్ము ముత్తియపుఁ బూసలఁబోలెడు బాష్పవారిబిం
దులఁ బరిపంథిధాత్రిపవధూస్తనపాళిని బ్రస్తరించు నీ
కలితమహారాజుఁడైన మహీకాంతునిచేత సమర్పితంబులై
యలరెఁ గృహీతసూత్రకములై తగుమౌక్తిక తారహారముల్. — ఆ. ౪.

మ. తనపై విశ్వసనంబు పంక్తిముఖసూనుత్వంబున న్మున్ను చెం
దని యీ భూజనులిర్వ్యెడన్ నిజచరిత్ర బందు విశ్వాస మొం
దిన మీయాజ్ఞఁ బరిగ్రహింతుఁ దనయాప్తింగాంచి శోభిల్లు న
జ్జనకక్ష్మావిభు కూర్మిపుత్త్రినని కౌసల్యాతమూజుండనన్. — ఆ. ౮.

ఈకవి రఘువంశము గాక మాధవాభ్యుదయమను మఱియొక ప్రబంధమునుగూడ రచియించెను. ఈక్రింది రెండుపద్యములును మాధవాభ్యుదయములోనివి—

ఉ. అంతటనాక్రనాఁడు చతురాస్యుఁడు వేదచయంబుఁ గానమిన్
వంత నురంతచింత బలవంతము నంతము సంతసిల్ల శ్రీ
కాంతనితాంతకాంత పదకంజయుగంబు మదిన్ ఘటించి య
శ్రాంతభక్త్యేక భక్తిఁ గరసారసముల్ముకుళించి యిట్లనున్.

శా. త్రుంతున్ సోమకు నుద్ధరింతు నిగమస్తోమంబు లంచున్ రమా
కాంతుండొందె సువర్ణసంఘటిత జాగ్రత్పుష్పవర్షీకృతా
తాంతోత్తాలకరాళవాలహతి ధూతప్రోదిసీశాపృష
త్స్రోతానాహతినిష్పతత్సురతరూద్యత్సూనమీనాకృతిన్. — ఆ. ౧.

రోసనూరి - వేంకటపతి.

ఈకవి కృష్ణమాయావిలాసమను మూడాశ్వాసముల పద్యకావ్యమును రచియించి దానిని వేంకటగిరి సంస్థానప్రభువయిన శ్రీవెలుగోటి బంగరు యాచమనాయని కంకితము చేసెను. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు; లింగనామాత్యుని పౌత్త్రుఁడు; గంగనమంత్రి పుత్త్రుఁడు, కాశ్యపగోత్రుఁడు. కృతిపతి తండ్రియైన కుమారయాచభూపాలుఁడు తనకు "తిక్కయజ్వ" యను బిరుదము నిచ్చినట్లు కవి యీపద్యమునఁ జెప్పుకొన్నాఁడు—

మ. నను శ్రీభూపతిలింగపాద భజనానందున్ గుమారేచ భూ
జనపాలాగ్రణి తిక్కయజ్వయనుచుం జాలంగఁ బేరిచ్చి ప్రో

శా. పోనీ నే వెలయాల నా యిఁకలు నీవాదల్ బళీ చాలుఁ బో
పో నవ్వేరెవరైన విన్న నిట నేర్పుల్సూపఁ గా వచ్చితో
నా నాథుం డిది విన్నయంతఁ దనకున్నాక్షన్మహోహో నిరా
చా నా వంటికులాంగనామణికి న్యాయంబౌనె యీ మార్గముల్. — ఆ. ౭.

మ. ఎలనాగా! తలయెత్తి చూడఁగదె వీ రెవ్వారు వీ రేమి కా
వలెనే యంచని యమ్మలక్కలట త్రోవన్ వేఁడ నీ పైఁడి చా
యల చే మించు నతండు నా మఱఁది యానంచంతటన్ సిగ్గుచేఁ
దలవంచన్ మహికన్యవారల డెయ్యాతం డెవ్వరంచున్నగన్ — ఆ. ౮.

ఉ. ఓ యిగురాకుఁబోఁడి! కనవో వినవో యిది యేమి చెల్ల నీ
ప్రాయపుఁ దోయజాక్షు లెడఁబాయ రొకప్పుడు ప్రాణనాథులం
బ్రాయము రిత్తఁ బుత్తురటె పల్కవె నీ మదినున్న యట్టి యా
నాయకుఁ దెల్పవే త్రిదశనాయకుఁ గోరినఁ దెచ్చి కూర్చెదన్ — ఆ. ౯.

శా. రంభాభోగముఁ గోరి యాగముల కర్థం బెల్ల వెచ్చించుటో
యంభోదమ్ములఁ జూచి చెర్వు జలమాద్యంతంబు చల్లించుటల్
సంభోగేచ్ఛ జనించెనేని మఱి వేశ్యారత్నముల్లేరొకో
సంభోగించఁగరాదె కానరు జనుల్ జ్ఞానంబు సామాన్యమే. — ఆ. ౧౦.

అప్పుడూరి - కిచ్చయ్య.

ఈ కవి కాళిదాస ప్రణీతమయిన రఘువంశ మహాకావ్యమును పదియాశ్వాసముల గ్రంథముగా రచియించెను. కిచ్చయ నియోగి బ్రాహ్మణుఁడు, గురవయామాత్యుని పుత్త్రుఁడు, హారితసగోత్రుఁడు, చెన్న కృష్ణశాస్త్రి శిష్యుఁడు. ఇతఁడు నూఱు నూటయేఁబది సంవత్సరముల క్రిందట నుండినట్టు తెలియవచ్చుచున్నది. ఆంధ్ర రఘువంశకావ్యము సంస్కృత కావ్యమంత మనోహరముగా లేకపోయినను మొత్తముమీఁద రసవంతముగానే యున్నది కవిత్వశైలి తెలియుటకయి రఘువంశమునుండి రెండు మూఁడు పద్యముల నిందుఁ బొందుపఱుచుచున్నాను—

ఉ. ఉన్నత మర్త్యలభ్యపద మొందెద నన్మతి నూర్ధ్వబాహుఁడై
యున్న సగర్వఖర్వ మనుజోత్తము నైపడి మందబుద్ధినై
కొన్న నరుండు సాధు కవికుంజర కీర్తి వహింప నెంచినన్
సన్నుతి చేయఁబోవు నరొకా నగ్గవులైన సమస్తభూజనుల్, — ఆ. ౧.

చ. పొలఁతిరో! విన్ము ముత్తియపుఁ బూసలఁబోలెడు బాష్పవారిబిం
దులఁ బరిపంథిధాత్రిపవధూస్తనపాళిని బ్రస్తరించు నీ
కలితమహోజుఁడైన మహికాంతునిచేత సమర్పితంబులై
యలరె గృహీతసూత్రకములై తగుమౌక్తికతారహారముల్. — ఆ. ౪.

మ. తనపై విశ్వాసనంబు పంక్తిముఖభూ రత్నంబున న్మున్నుచెం
దని యీ భూజనులియ్యెడన్ నిజచరిత్రం బందు విశ్వాస మొం
దిన మీయాజ్ఞఁ బరిగ్రహింతుఁ దనయాప్తిం గాంచి శోకిల్లు న
జ్జనకక్ష్మావిభు కూర్మిపుత్రి నని కౌసల్యాత్మజుండనన్. — ఆ. ౯.

ఈకవి రఘువంశముగాక మాధవాభ్యుదయమను మఱియొక ప్రబంధమునుగూడ రచియించెను. ఈక్రింది రెండుపద్యములును మాధవాభ్యుదయములోనివి—

ఉ. అంతటనొక్కనాఁడు చతురాస్యుఁడు వేదచయంబుఁగానమిన్
వంతనురంతచింత బలవంతము శంతము సంతసిల్ల శ్రీ
కాంతనితాంతకాంత పదకంజయుగంబు మదిన్ ఘటించి య
శ్రాంతభరైకభక్తిఁ గరసారసముల్ముకుళించి యిట్లనున్.

శా. త్రుంతున్ సోమకు న్వధించితు నిగమస్తోమంబు లర్పిమన్ రమా
కాంతుండొందె సువర్ణసంఘటిత జాగ్రత్పుష్పవర్షీకృతా
తాంతోత్తాలకరాళవాలహతి ధూతప్రోదినీశాప్యవ
త్స్వాంతానాహతినిప్రతత్సురతరూద్యత్సూనమీనాకృతిన్. — ఆ. ౧.

రోసనూరి - వేంకటపతి.

ఈకవి విష్ణుమాయావిలాసమను మూడాశ్వాసముల పద్యకావ్యమును రచియించి దానిని వేంకటగిరి సంస్థానప్రభువయిన శ్రీవెలుగోటి బంగరు యాచమనాయని కంకితము చేసెను. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు; లింగనామాత్యుని పౌత్రుఁడు; గంగనమంత్రి పుత్రుఁడు, కాశ్యపగోత్రుఁడు. కృతిపతి తండ్రియైన కుమారయాచభూపాలుఁడు తనకు "తిక్కయజ్వ" యను బిరుదము నిచ్చినట్లు కవి యీపద్యమునఁ జెప్పుకొన్నాఁడు—

మ. నను శ్రీభూపతిలింగపాద భజనానందున్ గుమారేచ భూ
జనపాలాగ్రణి తిక్కయజ్వయనుచుం జాలంగఁ జేరిచ్చి ప్రో

లల్లో నెల్లఁ దాను దోఁపుడి వారికి జయముకలిగింతుననియుఁ బరికినట్లొతని చెవులకు వినఁబడెనఁట! -బేతాళుఁ డాతనికిఁ బ్రత్యక్షమయి వరములిచ్చెనన్నవార్త దేశమునం దంతటను వ్యాపించి యచిరకాలములోనే కాకతీయప్రభువయిన గణపతిరాజు చెవి సోఁకఁగా, అతఁడా చెవిరెడ్డిని దనరాజధానియైన యోరుంగల్లునగరమునకు రప్పించి లక్షరూపాయలువచ్చు గ్రామములిచ్చి తనవద్ద సేనాపతినిగా నియమించి "పిల్లలమఱ్ఱి బేతాళనాయఁడు" అన్న బిరుదు పేరిచ్చి గౌరవించెను. ఇది ౧౨౫౦వ సంవత్సర ప్రాంతమయియుండును.

ఈతఁడు చేసిన నియమముల ననుసరించి యీతనివంశమువారు నేటివఱకును యాచనామము గూడఁ దమపుత్రుల నామములకుఁ జేర్చుచు, తమయింట వివాహము జరపుటకుముందుగా నొక మాలవానికిఁ బెండ్లిచేయుచు, పూర్వ మర్యాదను జెల్లించుచున్నారు. చెవిరెడ్డియొక్క ద్వితీయపుత్రుఁడయిన ప్రసాదిత్యనాయఁడు గణపతి రాజుయొక్క మరణానంతరమునం దాతనిభార్యకును బుత్రికకును సహాయుఁడయి యుండి రాజ్యమన్యాక్రాంతము కాకుండఁ గాపాడి కాకతిరాయ రాజ్యప్రతిష్ఠాపనాచార్యుఁడని బిరుదందెను. చెవిరెడ్డి యింటిపేరు రావువారు. ఈ రావువారు మొదట నోరుగల్లురాజ్యమునందేయుండి పేరొందినను, తరువాతఁ దమ పౌరుషము వలన నన్యసీమ లాక్రమించుకొని సంస్థానప్రభువులయిరి. ఈ వంశమువారిలో నొకఁడగు తిరుమలనాయఁడు కృష్ణదేవరాయలరాజ్యకాలములో వెలుగోటిరాజ్యమును సంపాదించి వెలుగోటిపట్టణము తనకు రాజధానిగాఁ జేసికొన్నందున, ఆతని వంశము వారప్పటినుండియు వెలుగోటివారనఁబడుచున్నారు. విష్ణుమాయావిలాస కృతిపతియొక్క తాతయైన పెద్దయాచమనాయఁ డపరుల కన్యాక్రాంతమయిన వేంకటగిరిపురమును మరల స్వాధీనపఱచుకొని దానిని స్వరాజధానిని జేసికొనఁగా నాఁటినుండియుఁ దత్సంతతివారి కదియే రాజధానిగానున్నది. చెవిరెడ్డి వంశజులలో నొక్కఁడగు సర్వజ్ఞసింగమనాయఁడు బమ్మెర పోతనామాత్యునివలన నద్దండభోగినీ దండకమును శ్రీనాథునివలనఁగొన్ని కృతులనుబొందుటయే కాక తాను పండితుఁడయి సింగభూపాలీయమను నలంకారశాస్త్రము మొదలగు సంస్కృతగ్రంథములను సహితము రచించెను. ఆతని వంశజులలో నొకఁడగు రాయపనాయఁడు ౧౬౨౧ వ సంవత్సర ప్రాంతములయందు భానుమతీపరిణయము కృతినందెను. ఈ వెలుగోటివారిప్పటికిని తెనుఁగు కవుల నాదరించుచున్నారు. కవిత్వరీతి తేటపడుటకయి విష్ణుమాయావిలాసములోని రెండుపద్యములఁ జూపుచున్నాను—

చ. ఇటువలెనే నియోపయన మిప్పుడు మీరఖిలేశ నాయలన్
బటువగు విష్ణుడంచనెడు పల్కులు సిద్ధము సుందరీక్రియా
కుటిలశిరోమణియైన హరిగొబ్బునఁ జూచితిరేని మీకు ను
క్కటుటఁ జపలత్వమైనతతి గౌరవమెట్లగునో తలంపుఁడీ.— ఆ. ౧.

చ. వనయువతీవసంతుల వివాహమహోత్సవవేళ నెమ్మదిం
దనరు కుతూహలంబున లతాలలవల్కర పల్లవంబులన్
ఘనముగ నేసవెట్టుటకుఁ గా ధరియించిన సూత్రికంబులో
యనవిలసిల్లె నెల్లెడ మహాసుకుమారక కోరకావళుల్.— ఆ. ౩.

తక్కెళ్లపాటి - లింగన్న.

ఆధునికుఁడైన యీ కవియొక్క కాలమెప్పుడో నిశ్చయముగాఁ దెలియలేదు గాని యితఁ డించుమించుగా నూఱు నూటయేఁబది సంవత్సరముల క్రిందట నుండినట్లూహించఁదగియున్నది. నూఱు సంవత్సరముల క్రిందట రచియింపఁబడిన లక్షణగ్రంథములలో సహితమీతని గ్రంథములలోనుండి లక్ష్యములుగాఁ గైకొనఁబడిన పద్యములు కానరావు. అట్లు గైకొనఁబడకపోవుట కీతని కవనము లక్షణవిరుద్ధముగా నుండుటయే కారణమయి యుండవచ్చును. కవి తాను రచియించిన గ్రంథములపేళ్ల నుత్తరహరిశ్చంద్రకథలోని యీ క్రిందిపద్యమునఁ జెప్పికొనియున్నాఁడు.—

సీ. తగరదిండితిని మదనమోహినీవిలాసంబు మెప్పుగ యౌవనంబునందు
భక్తిసూర్యతనయా పరిణయంబనెడు ప్రబంధంబుఁ జెప్పితిఁ బ్రౌఢిమమున
నావెన్క విద్యుత్ప్రభావిలాసము వేడ్కఘటియించితిని యక్షగానరీతి
నలువదియేఁడ్లప్రాయమున నుత్తరహరిశ్చంద్రాఖ్యకథయిది సారమతిని
వేంకటేశ్వర శ్రీరామవిభులకెలమి । నంకితంబుగ మును చెప్పినట్టికృతుల
రీతి నిది కృష్ణునకుసమర్పించి యిష్ట । ఙిలను ధన్యుఁడనైతి నార్యులు నుతింప.

వీనిలో మదనమోహినీవిలాసమును, సూర్యతనయాపరిణయమును, ఉత్తరహరిశ్చంద్రకథయు, పద్యకావ్యములనియు, విద్యుత్ప్రభావిలాసము యక్షగానమనియు, పైపద్యమువలననే తెలియవచ్చుచున్నవి ఈకవి నియోగిబ్రాహ్మణుఁడు, హరితసగోత్రుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, చిట్టయ్యపౌత్రుఁడు; వేంకటపతిపుత్రుఁడు. ఈతని తల్లిపేరు సూరమ్మ ఇతనిది రసవంతమైన ప్రౌఢకవిత్వముకాదు; యౌవనకాలమున రచియించిన గ్రంథములలోనే కాక యలువదియేఁడ్లు వచ్చినతరువాత రచియించిన యుత్తర

హరిశ్చంద్రకథలో సహితము లక్షణవిరుద్ధములయిన ప్రయోగము లనేకములు కానఁబడుచున్నవి. ఈతని గ్రంథములలోని రెండేసిపద్యము లిందుదాహరింపఁబడుచున్నవి.–

మదనమోహినీవిలాసము.

ఉ. అక్కట మానివర్యుఁ డమరాధిపుతోఁ బలుకంగనూరకే
గ్రుక్కుననుండలేక ప్రతికూలుఁడనై పరుషంబువల్కి నే
నిక్కడికేలవచ్చితి సహింపఁగరాని వియోగవహ్ని చేఁ
బొక్కఁగనేల దేవవిటపుంగవు లింతకు నవ్వకుందురే.

ఉ. కమ్మనివింటిబోయ యొడికంబుగ సంజమెఱుంగుటగ్గి చే
ఒమ్మకకోకదంపతులపై నడిఁ బుప్పొడిమందుకాల్వ గాఁ
డమ్మితుపాకినాళమున దాచున వెల్వడు నుక్కుగుండ్లునా
దొమ్మిగఁ జిమ్మరేఁగె నలతుమ్మెదలెల్ల సరోవరంబులన్.

సూర్యతనయా పరిణయము.

ఉ. ఒచ్చెములేనిరూప మహిమోన్నతి యాసతికేతగుంగ వా
యచ్చునవొత్తినట్లు వెలయన్ లిఖియింపఁగ నీకెచెల్లుఁగా
కిచ్చెలువన్ వరింపఁగలఁడ్రే యొకఁడెంమను నన్నుఁగన్న యా
పచ్చనిశాటివాఁడె తగుఁ బంకజలోచనఁ బెండ్లియాడఁగన్.— ఆ. ౨.

చ. హరియలధర్మసూతిపురి నప్పటికుండెను వింటిరే రమా
వరుఁ డిటువచ్చునోయనుచు వారకచూచితి మిన్నినాళ్లు నేఁ
డరుదుగ నొక్కమాట విననయ్యె ముకుందుఁడు వేఁటవచ్చె ని
ర్జరవరసానుతోడనని సత్యమొ లేకదియున్ మృషోక్తియో.— ఆ. ౫.


ఉత్తరహరిశ్చంద్రకథ.

చ. జలరుహబాంధవాన్వయనిశాధవ! యోనరనాథ! నేఁడుగా
ఫలితములయ్యె మాక్రతు జపవ్రతహోమతపఃప్రభావముల్
కలఁగి మహోపసర్గఁడది కాంతయు మీరును బుత్రరత్నమున్
వలనుగసర్వరాజ్యవిభవంబు వహింపఁగఁ జూడఁగాంచుటన్.

మ. సకియా! యేనుద్రిశంకుసూనుఁడ హరిశ్చంద్రుండు నాపేరు పా
యక సైన్యావళితోడ ఘోరమృగయావ్యాసక్తచిత్తుండనై
ప్రకటారణ్యగిరీంద్రసానువులు చేరన్వచ్చి వర్తించుచో
నొకక్రోడంబలయించి చిక్కకరుదే నొక్కండఁ దీవ్రంబుగన్.

జంతుస్వభావచరిత్రము.

ఎలుఁగుబంటి.



ఎలుఁగుబంటిని సంస్కృతభాషలో భల్లూకమందురు. భల్లూకములు మాంసమును తినియైన శాకాహారములను భక్షించిగాని బ్రతుకఁగలవు. అంతేగాక యివి యితర మాంసభక్షకజంతువులవలెఁ బ్రపంచమునందలి యొక్కొక్కప్రదేశమందే యుండునవి గాక మనుష్యులవలె నుష్ణదేశములలోను శీతలదేశములలోను సమస్తప్రదేశములలోను వసింపఁదగినవిగా నున్నవి. ఎలుఁగుగొడ్లలో ననేకజాతులుగలవు. ఆయా జాతులనుబట్టి వానివాని పరిమాణములు వేఱుపడియుండును. అన్నిజాతులలోను మగది యాఁడుదానికంటెఁ బెద్దదిగా నుండును. కొన్ని భల్లూకములు పింగవర్ణము కలవిగా నుండును. యూరోపుఖండములోనుండు వానికంటె హిమాలయపర్వతప్రాంతములయందుండు పింగళభల్లూకములు చిన్నవి. ఇవి సామాన్యముగా ముట్టె మొదలుకొని తోఁకవఱకును నాలుగునర యడుగులు మొదలుకొని యైదునర యడుగులదాఁక పొడుగుకలవిగానే యున్నవి, కొన్నికొన్ని యేడునరయడుగుల పొడుగు వఱకునుండును. ఈ హిమాలయభల్లూకములు గ్రీష్మకాలమునందు హిమమండలమునకు సమీపమున నున్నతప్రదేశములయందు వసించుచు, చలికాలములయందు క్రిందికిదిగి యడవులలో సంచరించుచు బయలిమీఁదికి సహితము పోయి యాహారనిమిత్తమయి ఫలములును ధాన్యములును గల గ్రామసామీప్యములకును దఱచుగా వచ్చుచుండును. శీతకాలములో నివి పర్వతగుహలలోఁ జేరి యందు యోగనిద్ర చెంది యొడలెఱుఁగక పడియుండి, ఫాల్గుణమాసాంతమున వసంతఋతుప్రారంభము కాఁగానే మరలఁ దెలివొంది బయలువెడలి మంచుకరఁగిన పర్వతపార్శ్వములయందు గడ్డి మొలకలను భక్షించుచు దుంపలను త్రవ్వుచు పురుగులనుబట్టి తినుటకయి రాళ్ళను తొలుమాటు

చేయుచు చైత్రవైశాఖమాసములలో విచ్చలవిడిగా బయలఁదిరుగుచుండును. లేఁబచ్చికయు, మొక్కలును, దుంపలును వానికప్పుడు ముఖ్యాహారములు, అవి యడవులలో లభించునట్టివి గాని పల్లెలచేరువకుఁబోయి దొంగిలించునట్టివి గాని వివిధఫలములను ధాన్యములనుగూడఁ గడుపుచుగాఁ దినును. అప్పుడప్పుడవి మేఁకలను గొఱ్ఱెలను జంపి తినుటయు, చచ్చిన జంతువుల మాంసమును దినుటయుఁగూడఁగలదు. యూరపుఖండములోనుండు పింగళభల్లూకములు తఱుచుగా మేషాదిజంతువులను హింసించుచుండుటయేకాక కొన్ని సమయములయందు గోవులను గుఱ్ఱములను సహితము చంపి భక్షించును. అక్కడ శాకాదులు విశేషముగా లేకపోవుటచేత మాంసభక్షణ మధికముగా సంభవించుచున్నదిగాని శాకాములు పుష్కలముగాఁగల హిమాలయములయందలి పింగళ భల్లూకములు సామాన్యముగా మాంసభక్షకములుగాక శాకాదులతోనే పొట్టపోసికొనునవిగానున్నవి

ఎలుఁగుబంట్లకు పసిపట్టుశక్తి విస్తారముగానున్నను, దృగ్బలమును శ్రవణశక్తియు మందములుగానున్నవి. కొన్నివేళల భయపడినప్పుడీ యెలుఁగులు వికారముగా పరుగులెత్తుచు వేగముగా పోఁగలిగినను సాధారణముగా మందగమనము కలవిగానున్నవి. చెట్లెక్కఁగలవుగాని హిమాలయ పర్వతములలో వసించెడి యివి యెప్పుడోకాని యెక్కవు. ఈ హిమాలయ పింగళభల్లూకము సాధుజంతువు; ఇది యెప్పుడును మనుష్యులజోలికిరాక గాయపడినప్పుడు సహిత మెన్నఁడోకాని మనుష్యుని నెదిరింపకుండును. ఈ యెలుఁగుబంట్లాశ్వయుజ కార్తికమాసములలో సంభోగించి యాఱుమాసములు చూలుదాల్చి చైత్ర వైశాఖమాసములలో సాధారణముగా రెండేసిపిల్లలఁ జొప్పునఁ బెట్టును. ఈపిల్లలు పుట్టినప్పుడు మిక్కిలి చిన్నవయి పందికొక్కులంత లేసియుండును; వానికప్పుడు దేహమున బొచ్చులేక కన్నులుమూఁతలు పడియుండును. అవి యట్లు నాలుగువారములవఱకును కన్నులు తెఱవకయుండి మూడునాలుగునెలల వయస్సువచ్చినతరువాత తల్లులవెంటఁ దిరుగ నారంభించును. ఈక్రొత్తపిల్లలతోఁడఁగూడ వెనుకటిసంవత్సరములలోఁ బుట్టినపిల్లలు సహితము తల్లులవెంటఁ దిరుగుచుండును. మూడుసంవత్సరములకవి యుక్తవయస్సుకలవయి పెద్దవగును గనుక, అటుతరువాత నవి తల్లినివిడిచి స్వతంత్రముగా సంచరించును. ఈయెలుఁగుగొడ్లను పెంచి మచ్చికచేయవచ్చును. ఇవి యేఁబదిసంవత్సరములవఱకును జీవించును.

ఈ హిమాలయములలోనే యొకజాతి నల్లభల్లూకములును గలవు. ఇవి యంత పెద్దవికావు, వీనిబొచ్చు కుఱుచయయి మెత్తగానుండును, కొంతవఱకు గోళ్లు పొట్టివయినను బలిష్ఠములయి వంపుగానుండును, చెవులు దీర్ఘములయి పొడుగయిన

లతోఁ గప్పఁబడియుండును; నల్లని దేహముమీఁద రొమ్మునందొక తెల్లని
ండును. ఇవి సామాన్యముగా పొడుగునం దయిదడుగులు మొదలుకొని
యడుగులవఱకు నుండును, ఇవి తఱుచుగా నూళ్ళు చేరువకుఁబోయి పొల
ఱ తోఁటలలోను జొచ్చి ధాన్యములను పండ్లను తినిపోవును. ఇవి కొన్ని
ులయందు గ్రామములలోనే చొచ్చి యిండ్లమీఁదఁగాచిన సొరకాయలను
ం రాత్రివేళ భక్షించిపోవును. ఇవి ముఖ్యముగా దుంపలను పండ్లను దిని
ు. చెదలనిమిత్తమయి యివి పింగళభల్లూకములంత విస్తారముగా భూమిని
ోయినను పండ్లనిమిత్తమయి వానికంటె నెక్కువగా వృక్షముల కెగఁబ్రాఁకు
ు ఇవి ప్రాతఃకాలమునందును రాత్రులయందును బలుమాఱు, పండ్లచెట్లమీఁదఁ
ును. తేనె వీని కత్యంతప్రియమగుటచేత, ఇవి చోరవచేసివచ్చి గ్రామము
ట్టిన తేనెపట్లను సాంతము తినిపోవును. వీనికి తేనెయందెంతయిష్టమో
మునందును నంతయిష్టమే. కాఁబట్టి యివి గొఱ్ఱెలను మేఁకలను పెళ్ళను
ుకాక పశువులను గుఱ్ఱములను సహితము చంపి భక్షించును. పింగళ భల్లూక
ెను నీ నల్లభల్లూక మెక్కువ క్రూరమయినదయి చంపియు గాయపఱచియుఁ
మయములయందు మనుష్యులకు సహిత మపాయకరమయినదిగా నుండును.
ాఁతయందధిక ప్రావీణ్యము కలదయి వానకాలమునఁ బొంగి వేగముగాఁ
ుచుండెడి యేళ్ళను సహిత మవలీలగా దాఁటిపోవును.

మన దేశమునం దెల్లయెడలను సామాన్యముగాఁ గానఁబడెడు నల్లభల్లూకము
యెలుఁగుగొడ్డనఁబడును. దీనిబొచ్చు ముతకదయి పొడుగుగానుండి భుజ
స్య మతింతదీర్ఘముగానుండును. దీనికి వర్ణము నల్లగాను, గోళ్లు తెల్లగాను,
ొమ్మున తెల్లని మచ్చయొకటియుండును. తోఁకనుండి తలవద్దకు దీనిపొడుగు
ునర యడుగులు మొదలుకొని యైదునర యడుగులవఱకునుండును; ఎత్తు
ులవద్ద రెండు మొదలుకొని మూడడుగులవఱకు నుండును. ఈజాతిలోని తక్కిన
ిసే యివియు నాఁడవి చిన్నవిగాను, మగవి పెద్దవిగాను, ఉండును. ఆఁడు
చిన్నవి ౧౭౦ పౌనులును, మగవానిలో పెద్దవి ౨౫౯ పౌనులును, తూఁగును.
తఱుచుగా వేఁటగాండ్రు చంపుచుండుటవలన వీనిసంఖ్య మనదేశమునం
ుతకు తగ్గుచువచ్చుచున్నది. పూర్వము నిత్యమును గనఁబడెడి కొన్ని ప్రదేశము
ప్పుడెప్పుడో కాని యెలుఁగులు కానరావు. దుంపలు చీమలు మొదలయినవాని
మయి త్రవ్వెడుగోతులవలనను, తేనె పండ్లు మొదలయినవాని నిమిత్తమయి
ు చెట్లమీఁది గోటిగీఱలవలనను, అవియుండెడు స్థలములను సులభముగాఁ

తెలిసికొనవచ్చును. ఈ యెలుఁగులు సాధారణముగా నొంటిగాఁగాని, రెండు మూఁడు చేరి జతలుగాఁగాని, యుండును జతలుగా నుండునప్పుడం దొకటి తల్లియు మిగిలినవి దాని యెదిగిన పిల్లలునయి యుండును. అవి సాధారణముగా పొదరుటడవిలోను చిట్టడవిలోను గుట్టలలోను వసించుచు, ఎండకాలమునందును వానకాలమునందును పిల్లలను బెట్టుకాలమునందును కొండగుహలలోనికిఁ బోవుచుండును. శీతకాలములోను గుహలు దొరకనిసమయములలోను పగలెల్ల గడ్డిలోను పొదలలోను పేటిగట్లయందలి పల్లములలోను పరుండి, రాత్రులు మేఁతకయి సంచారము వెడలును. నిర్మానుష్య ప్రదేశములందు పగలుజాము ప్రొద్దెక్కువఱకును సంచరించుచుండినను, మనుష్యసంచారముగల చోట్ల పగ లెప్పుడును గనఁబడవు. అయినను మబ్బువేసిన దినములలో నివి పగలంతయు సంచారముచేయును.

దీర్ఘములగు వంకరఱకు వెండ్రుకలనుబట్టియు, నిడుపుముట్టెను బట్టియు, పొట్టివగు వెనుకకాళ్ళనుబట్టియు, ఈ భల్లూకము లన్నిజంతువులలోను వికృతముగా కనఁబడును. ఇవి పర్వతముల ననాయాసముగా నెక్కును. చెట్లనెక్కినప్పుడు నడుమనడుమ జాఱుచువచ్చినట్లు మ్రానిమీఁద గోళ్ళచాఱలు కనఁబడును. ఈ యెలుఁగుల నఖములు మనుష్యుల వ్రేళ్ళంత లేసి పొడుగుండును. ఇవి సామాన్యముగా పండ్లను పురుగులను తినును. రేగుపండ్లు, మారేడుపండ్లు, మఱ్ఱిపండ్లు, మేడిపండ్లు, రేలకాయలు, ఇప్పపువ్వులు మొదలయినవియు, ఉద్దెపురుగులు, చీమలు, చెదలు మొదలయినవియు, వీనికి నిత్యాహారములు. ఇవి రాత్రులు బైలుదేఱి క్రిందనిలుచుండి చెట్లకొమ్మలను వంచిగాని పైకెక్కి శాఖలనుగదల్చిగాని పండ్లురాల్చును; అడుగుననుండు పురుగులకయి రాళ్లు పెల్లగించును; పక్షిగూళ్ళకయి వృక్షాగ్రముల కెగఁబ్రాఁకును, చెదపురుగులకయి భూమిలో లోతుగా పుట్టలుత్రవ్వును. ఇట్లు త్రవ్వఁబడినగోతులు కొన్నిసమయములయందయిదాఱడుగుల లోఁతుకలవయి భల్లూకములచేఁ ద్రవ్వఁబడినవని నఖచిహ్నములచే నానవాలు పట్టఁదగియుండును. లోపలినుండి పయికి గాలిని బలముగా విడుచుటకును పయిగాలిని లోపలికి గట్టిగా పీల్చుటకును వీనికనన్యసాధారణమయిన శక్తికలదు. ఇవి చెదలపుట్టలను జూచినప్పుడు పైపుట్టను గోళ్ళతో త్రవ్వివేసి రంధ్రములలోఁబడిన మన్ను మొదలయిన పదార్థములన్నియుఁ బైకెగిరిపోవునట్లుగా రంధ్రములదాపున ముట్టె పెట్టిగట్టిగా నూఁదివేసి, పిమ్మటపుట్టలోనున్న చెదపురుగులన్నియు నోటిలోనికి వచ్చునట్లుగా లోపలిగాలిని సత్తువకొలఁదిని పీల్చును. ఓగ్గఱగాఁ బీల్చినప్పుడొక్కటియు మిగులక పుట్టలోనట్టడుగుననున్న చీమలు సహితము నోటిలోపలికివచ్చియాచప్పుడిన్నూఱుగజములదూరమువఱకును వినఁబడును.

వచ్చినప్పుడు వెనుకకాళ్ళమీఁద నిలువుగా నిలుచుండి తన విరోధిని ముందటికాళ్ళ గోళ్ళతోఁగీఁటి నెత్తురువఱదలు పాఱునట్లుచేయును. గాయపడనప్పటికంటె గాయపడినతరువాత దానికి పౌరుషము హెచ్చును. బలమైనగాయముతగిలి చచ్చినట్లు పడియున్న స్థితిలో వేఁటగాఁడు తన్ను సమీపింపఁగానే చివాలునలేచి మీఁదఁబడి వానిని వాఁడి నఖములతోఁ జీల్చివేసిన భల్లూకము లనేకములుగలవు. గుండెలలోనో కపాలమునందు మేదస్సులోనో మంచి దెబ్బతగిలినంగాని యది యొకపట్టునఁ జావదు. ఇతరస్థలములలో శరీరమందంతట నీటెపోటులును కత్తివాటులును తగిలి రక్తప్రవాహములు కట్టుచున్నను జావక కొన్నిసమయములయందది యెదిరిని జంపుచువచ్చినది. కాఁబట్టి చేత మంచితుపాకి లేక వట్టిబల్లెముతోను ఖడ్గముతోను దానిని సమీపించుట యపాయకరము.

ఈ భల్లూకములు సాధారణముగా మార్గశిర పుష్యమాసములలో పిల్లలను బెట్టును. పిల్లలకు రెండుమూడుమాసముల ప్రాయము వచ్చినతరువాత తల్లి వానిని తన వీఁపుమీఁద నెక్కించుకొని వెంటఁగొనిపోవుచుండఁగా, అవి తల్లి వెన్నుమీఁది పొడుగుపాటి వెండ్రుకలను గట్టిగా పట్టుకొనియుండును. రెంటిని మోయలేనంత పెద్దవయినప్పు డొకపిల్ల తల్లివీపుమీఁదనుండఁగా రెండవది దానివెంట నడచుచుండును. ఈ భల్లూకములను చిన్నతనములో పట్టుకొని పెంచి వానికి వివిధములయిన యాటలు నేర్పుదురు ఎలుఁగుబంటి కాటలునేర్పి దానిని గ్రామగ్రామమునకును గొనిపోవుచు దానిమూలముననే జీవనముచేయువారు మనదేశములో ననేకులు గలరు అది పెంచినవానియందు ప్రేమగలదయి కుక్కవలె వానివెంటఁ దిరుగును. పెంపుడు భల్లూకములలో నలువదిసంవత్సరములు జీవించినవికలవు

హిమవత్పర్వతములలోనుండునట్టి పింగళభల్లూకములవంటివి సిబీరియాదేశమునందునుగలవు. ఆఁకలిచేత బాధపడుచున్నప్పుడును కోపమువచ్చినప్పుడును గొంతవఱకు క్రూరమయినదిగా నున్నను, ఇతరసమయములయం దీభల్లూక మపాయకరమయిన జంతువుకాదు. అయిదాఱుసంవత్సరముల ప్రాయముగల తమబిడ్డలిద్దఱు తప్పిపోఁగా తల్లిదండ్రు లొకసారి వారిని వెదకుకొనుచుఁబోయినప్పు డాబిడ్డ లొకతోఁటలో నొక పెద్ద యెలుఁగుబంటితో నాడుకొనుచుఁ గానఁబడిరనియు, వారిలో నొకపిల్లవాఁ డెలుఁగునోటిలో పండేదో పెట్టుచుండఁగా రెండవవాఁడు దాని వీఁపుమీఁద నెక్కి యాడుకొనుచుండెననియు, ఆ జననీజనకు లదరిపడి గొల్లున గోలపెట్టఁగా బిడ్డలతో నాటలాడుచున్న యా భల్లూకము వారి నక్కడనే విడిచి తానడవిలోనికి నడిచెననియు, ఒక జంతుచరిత్రకారుఁడు వ్రాయుచున్నాఁడు.

ఘాతుకమృగములన్నియు సామాన్యముగా నిప్పునుజూచి భ చేత, అడవిమార్గమునఁ బోవువారు వానిబాధను తప్పించుకొనుటకయి రా త్రులచుట్టును గొంతదూరమున వలయాకారముగా మంటలువేసికొని తామానడుమ నుండి నిద్రపోవుదురు. మార్గస్థులిట్లుచేయుటచే నితరజంతువులు వారిని జేర సాహసింపకపోయినను, సైబీరియాదేశపు భల్లూకములుమాత్ర మామంటలను సరకుగొనక ముందుగా చేరువ జలాశయములకుఁబోయి యందు మునిఁగి యొడలిబొచ్చునిండ నీరునించుకొనివచ్చి యానీరు మంటమీఁద విదలించియు జలమయమయి నీరుకారుచున్న శరీరముతో సాహసముచేసి మంటమీఁదఁబడి దొర్లియు చిచ్చార్చి యనలావరణము దాఁటివచ్చి యందు శయనించినవారి కపాయముచేయుచువచ్చినవఁట.

అమెరికాదేశమునందు మిక్కిలి బలాఢ్యమయిన యొకజాతి తెల్లని యెలుఁగు గొడ్డుగలదు. అది బలశౌర్యములుగల క్రూరజంతువగుటచేత దానిని జంపుట మహాసాహసకార్యముగా నెంచఁబడి, ఆదేశమునందు దానిని జంపినవారినిగాక మఱి యెవ్వరిని శూరత్వసూచకముగా దానిగోళ్ళతికి చేసిన పతకమును ధరింపనియ్యరు.

పైనిజెప్పిన శీతోష్ణప్రదేశములయందుమాత్రమేకాక సముద్రము గడ్డకట్టుకొని పోవు ధ్రువసమీపములయందలి యతిశీతలప్రదేశములయందు సహితము ధ్రువభల్లూకమనఁబడెడి యొక యెలుఁగుగొడ్డు వాసముచేయును. అది కేవల మాంసభక్షకజంతువు. ఆప్రదేశములయందు ఫలశాకము లేవియు లేనందున నే యది యట్టిది కావలసివచ్చెను. అది సముద్రపుగూడ లనఁబడెడు మెట్టజంతువులను వేఁటాడియు, నీటిలో నీఁది చేపలను బట్టుకొనియు, జీవించును. అది నలువదిమైళ్ళ దూరమైనను సముద్రములో నీఁదఁగలదు. ఆప్రాంతములఁ దిరిగెడి యోడలు మంచుగడ్డలలో నిఱికికొనిపోయినప్పుడీ ధ్రువభల్లూకము లోడలలోనికి దుమికి యందలి మనుష్యులమీఁదఁ బడును. వీనిబొచ్చు తెల్లగా మెత్తగానుండును.

శాకములను మాంసమును దినెడి యీపెద్దజంతువు నింతటవిడిచి యిఁక నింకొకజాతి చిన్నజంతువులకడకు వత్తము. ఈజాతిజంతువులకు పిల్లికివలె గుండ్రముఖ ముండక పొడుగుగానుండు ముట్టె యుండును. ఒక్కముట్టెమాత్రమేకాక శరీరమంతయు వీనికి దీర్ఘముగానేయుండును. వీనికి కాళ్లు కురుచగాను, తోఁక నిడుపుగాను, ఉండును. పిల్లికంటె వీనికి పండ్లు హెచ్చుగానుండును. పునుఁగుపిల్లులు, మ్రానిపిల్లులు, ముంగిసలు మొదలయినవి యీజాతిలోనివి.

జవ్వాజిపిల్లి.



పయిపటమునఁ జూపఁబడినది జవ్వాజిపిల్లి యనఁబడును. జవ్వాజియనఁబడెడు సుగంధద్రవ్య మీజంతువునుండి కలుగుచుగనుక దీనికీపేరుకలిగినది. ఈజంతువులలో ననేకజాతులుగలవు. ఈజంతువులలో నాఁడదానికిని మగదానికినిగూడ తోఁక మొదట పొత్తికడుపులో రెండు మాంసగ్రంథులుండి వానిలో, జవ్వాజి యూరుచుండును. ఆయూరెడి జవ్వాజి సూక్ష్మనాళములదారిని వానిక్రిందనుండు నొక సంచివంటి కోశము లోనికి వచ్చును. కత్తిమొరమూతివలె నిడుపుగానుండు ద్వారమొకటి యాసంచిలో నుండి వెలుపలికుండును. ఈజంతువులు మిక్కిలి సుందరములయి వాఁడికోఱలు గలవయి చుఱుకుఁదనముకలవిగానున్నవి. ఇవి జవ్వాదితీయుటకయి బలవంతముగా పట్టుకొన్నప్పుడు కఱచునుగనుక, ఈజంతువులను బెంచువారాపమయములందు వీనిని వెనుకతిరుగుటకు వీలులేని యిఱుకయిన పొడుగుబోనులలోఁబెట్టి తలుపువేసి వెనుకవైపుననుండు సందులలోనుండి యినుపసలాక పోనిచ్చి దానితో తిత్తిలోని జవ్వాజిని గోకి తీసిం   జవ్వాజి ద్రవపదార్థముగాక వెన్నవలెజిగటుగానుండు వస్తువయి యున్నది. ఇ యొక్కసారి పోకచెక్కంత యుండగా పయికివచ్చును. జవ్వాది యూరెడు రెండుగ్రంథులు నొక్కొకటి రెండంగుళములునర నిడుపును అంగుళమునర వెడల్పునుగలవిగానుండును. ఈదేశమునందు సాధారణముగాఁ గానఁబడు జవ్వాజిపిల్లికి చెవులు గుండ్రముగా చిన్నవిగానుండును; తోఁక దట్టముగా రోమమయమయి యుండును, వీపుమీఁద పొడుగునను నిడుపులయిన నల్లని వెండ్రుకలుండును; రంగు నల్లనిబూడిదవర్ణముగానుండును, శరీరము పొడుగు రెండునరయడుగులుండును; ఎత్తు అడుగుంబావుండును, తోఁక యడుగునరపొడుగుండును, తూనిక పదునెనిమిది మొదలుకొని యిరువదినైదు పౌనులవఱకునుండును.

కుపద్రవము తప్పిపోయినదని ధైర్యము తెచ్చుకొని తనకు ప్రాణ రక్షణము చేసిన ద్రాక్షతీఁగలనే కొఱికి తినమొదలుపెట్టెను ఇంతలో వేఁటగాండ్రు కొంతముందుకు పోయి యక్కడ జింకజాడ గానక మరల వెనుకతిరిగి వచ్చుచు ద్రాక్షతీఁగలు కదలుచుండుటనుబట్టి జింకయందు దాఁగి యుండవచ్చునని యూహించి సమీపమునకు వచ్చి దానిని పట్టుకొని చంపిరి తన్ను రక్షించినదానినే భక్షింప నారంభించిన పాపఫల మనుభవింక తీఱదని మనస్సులో ఖేదపడుచు జింకప్రాణములు విడిచెను

గీ. అవనిలోనఁ గృతఘ్నతయరసిచూడఁ
ఘాతకంబులలో ఘోరపాతకంబు
బాగుచేసినవారికి నోగుచేయు
పాపినెప్పుడు దేవుండె పాడుచేయు

ఆత్మస్తుతిపరాయణుఁడైన యాత్రికుఁడు.

దంభవ్రతుఁడైన యాత్రాపరుఁడొకఁడు బహుతీర్థయాత్రలు సేవించి దేశాటనము చేసివచ్చి తాను దర్శించిన దివ్యక్షేత్రముల మహిమలను తాను నిర్వహించిన యద్భుతకార్యములను తన యూరివారితోఁ దెలుపుచు "ఓమహాజనులారా! రామేశ్వరమువద్ద నేను పంతమువేసి యొక్క యంగతో పెద్దకాలువను దాఁటి యావల పదియడుగుల దూరము దుమికినాను. దక్షిణదేశ మందంతటను మహా బలవంతుఁడని ప్రసిద్ధిగన్న మల్లుఁడు సహితము తనయావచ్ఛక్తిని వినియోగించియు నాతో సమానముగా దుముకలేక నాకంటె తుదకాఱడుగులు తక్కువ దుమికినాఁడు రామేశ్వరము వచ్చినపక్షమున మీకీసంగతి కన్నులార చూచినవారిచేత ఋజువుపలికించెదను" అని యాత్మశ్లాఘ చేసికొనుచుండెను అప్పడాసంఘములోనున్న బుద్ధిమంతుఁ డొకఁడు ముందుకువచ్చి "అయ్యా! సాక్షులనిమిత్తము మనమంతదూరము రామేశ్వరము పోవలసిన పనిలేదు మనయూరే రామేశ్వరమనుకొని మన చిన్నకాలువ నిక్కడనే యొకసారి లంఘించి మీసామర్థ్యమును జూపుఁడు మేమందఱమును ప్రత్యక్షముగాఁ జూచి యానందించెదము" అని పలికి యాతని నోరడఁచెను

గీ. స్వస్తుతులు నసత్యంబులుఁ బలుకువారి
వారల యసత్యవాక్కులే పట్టియిచ్చు
ఘన విరుద్ధవార్తలు తాముకనినయట్లు
చెప్పనెడలఁ జూడక విశ్వసింపరాదు



గడ్డిమేటిలోని కుక్క.

ఒకనాఁడొకయెద్దు మిక్కిలి యాఁకలిగొనివచ్చి గడ్డివామి యొద్దకుఁ బోయి మేయఁబోయెను ఎక్కడనుండియోవచ్చి యాగడ్డి మేటిలో పరుండియున్న చెడు కుక్కయొకటి మొఱుగుచు లేచి యెద్దుమీఁదఁబడి కఱచి దానిని గడ్డి తిననియ్యక తఱిమివేసెను అప్పుడాయెద్దు కుక్కనుజూచి "నామీఁద మొఱుగుటవలన నీదుష్టత్వమును వెల్లడి చేసికొనుటతప్ప నీవిందేమి బావుకొనుచున్నావు? వెఱబొమ్మవలె నిందుఁ గూరుచుండి నీవును తినవు; తినువారిని తిననియ్యవు" అనిపలికి యుస్సురని విచారముతో వెడలిపోయెను

గీ. అల్పులు ధనాదులను దాము ననుభవింప
కితరులనుగూడ భుజియింపనీయకుంద్రు;
పరులకును దమకుపయోగపడెడునట్లు
చేయుదురు సజ్జనుల్ తమసిరులనెపుడు

బంగారము పాతిపెట్టిన లోభి.

ధనికుఁడయిన యొక పిసిఁడినాఁడు తనకున్నసొత్తంతయు బంగారముగామార్చి యాబంగారమంతయు కరఁగి యొకదిమ్మగాఁబోసి యొకనాఁటిచీఁకటిరాత్రి దానిని రహస్యముగాఁ గొనిపోయి తనతోఁటలో నొకమూల పాతిపెట్టి నిత్యమును బోయి దానినొక్కసారి దర్శించుచుండెను. వాఁడక్కడకు తఱుచుగా పోవుచు వచ్చుట చూచి యందేమో యున్నదని కనిపెట్టి యొక దొంగ యొక చీఁకటిరేయిపోయి దానిని త్రవ్వితస్కరించెను కొన్నాళ్ళకాలోభి తనధనముపోయినదని తెలిసికొని తలవీడ బట్టి యూడ ఱొమ్ముబాదుకొని యేడ్చుచు సొమ్మునిమిత్తమయి క్రిందపడి పొరల మొదలు

పెట్టెను ఆయేడుపువిని చేరువతోఁటలోనున్న మిత్రుఁడొకఁ డక్కడకు వచ్చి "చెలికాఁడా! పోయిన బంగారమును తలఁచుకొని యేలవిలపించెదవు? ఇప్పుడు సహితము నీవెప్పుడును దానినుపయోగించి యెఱుఁగక పోవుటచేత నిజముగా నీకది యెప్పుడును లేనట్టే అప్పుడదియున్నట్టు భావించుకొని సంతోషించుచుంటివి నీవిప్పుడు సహితము దానిస్థానమున నొక పెద్దరాయి తెచ్చి పాతిపెట్టి యదియే పోయిన బంగారమనుకొని సంతోషపడవచ్చును పూర్వమాబంగారము నీకెంత యుపయుక్తముగా నుండెనో యిప్పుడీరాయియు నీకంత యుపయుక్తముగా నేయుండును 'అని యోదార్చెను

గీ. లోభికంటెను దరిద్రుండు లోకమునను
వేఱొకండు గలఁడు భోగవిరహమునను
కలిమి గల్గినఫలము లోకంబునకును
దాని నుపయోగపఱుపంగఁ దగుటకాదె



మృగములు, పక్షులు, గబ్బిలము.

పూర్వకాలమునం దొకసారి పక్షులకును మృగములకును యుద్ధము సంభవించినప్పుడు గబ్బిలము తా నేపక్షమును జేరక దేహము దాఁచుకొనటకయి చూచెను ఇట్లుండఁగా మొట్టమొదట యుద్ధములో మృగములకు గెలుపు కలుగునట్లుగా కనఁబడినందున గబ్బిలము వానియొద్దకుఁ బోయి "ఓమృగములారా! నేను మీవాఁడను. నేను పక్షినయిన పక్షమున నానోటిలో రెండువరుసల పండ్లుండునా?" అని

వానిలోఁ జేరెను అటుతరువాతఁ గొంతసేపు ఘోరయుద్ధము జరగిన మీఁదట గరుత్మంతుని పరాక్రమము చేత కట్టకడపట పక్షులకే విజయము కలిగెను అప్పుడు గబ్బిలము మెల్లగా పక్షులవద్దకువచ్చి ‘‘ఓపక్షులారా’ నేను మీవాఁడను నేనుమృగము నయినయెడల నాకీరెక్కలును పయి కెగరఁగల శక్తియుఁ గలుగునా? ’ అని వానితో తన చుట్టఱికమును తెలుపుకొనెను పక్షులు దాని మాటలు నమ్మక కాళ్ళతోఁతన్ని ముక్కులతో పొడిచి దానిని దూరముగా తఱిమివేసెను అంతట గబ్బిలము మరల మృగములయొద్దకుఁ బోఁగా నవియు తమ్ముఁ జేరనీయక దానిని వెడలఁగొట్టెను అందుచేత గబ్బిల మప్పటినుండియు నెవ్వరిలోను గలియక పక్షులును మృగములునుకూడ నిద్రపోవు కాలములో రాత్రిమాత్రము లేచి తిరుగసాగెను.

గీ॥ ఎల్లరకు మంచివారుగా నెదనుగోరి
యిచ్చకములాడుచును నీతి యెడలితిరుగు
స్వప్రయోజన ధూర్వహుల్ సర్వగతుల
భ్రష్టులగుదు రెరికి మంచివారుగాక



చెట్టుక్రిందశయనించిన బాటసారి.

ఒక మార్గస్థుఁడు బహుదూరము నడిచి యలసివచ్చి చల్లనిమఱ్ఱినీడను విశ్రమించి, చేరువనుప్రాఁకి కడవలంతలేనికాయలతోనున్న గుమ్మడి తీఁగనుజూచితనలో తానిట్లు చింతింప మొదలుపెట్టెను— ‘‘భగవంతుఁడు వట్టి బుద్ధిహీనుఁడుగా నున్నాఁడు బలిష్ఠమయిన యీమఱ్ఱిచెట్టుకు కుంకుడు గింజలంతలేని చిన్నకాయలు పెట్టి, దుర్బలమయిన గుమ్మడితీఁగెకు బానలంతలేని పెద్దకాయలు పెట్టినాఁడు ఈ

చిన్నమఱ్ఱికాయ లీగుమ్మడి తీఁగకును, ఈపెద్దగుమ్మడికాయ లీమఱ్ఱిచెట్టునకును బెట్టి యుండిన యెడల, దేవుని బుద్ధి యెంతశ్లాఘాపాత్రముగా నుండును! " అని యాలోచించుచు హాయిగా నిద్రపోయెను ఇంతలో పెద్దగాలివీచి మఱ్ఱి కాయలు కొన్ని మీఁదరాలినందున మెలఁకువ రాఁగా, ఆబాటసారి కన్నులు తెఱచిచూచి ' అయ్యో! ఈపెద్దకాయలు మఱ్ఱిచెట్టుననే యుండి గాలికి నామీఁద పడియుండిన పక్షమున నే నీపాటి తలవ్రక్కలయి చచ్చిపోదునుగదా! అజ్ఞానముచేత నిష్కారణముగా సర్వజ్ఞుఁడయిన యీశ్వరునియెడ లోపమారోపించి పాపముకట్టుకొన్నాను " అని పశ్చాత్తాపపడుచు తనదారినిపోయెను

గీ. మూఢజనములు తమయల్పబుద్ధిచేతఁ
దత్త్వమెఱుఁగ కొనర్తురు దైవనింద
తమకుఁ దోఁచినదెల్లను దథ్యమనక
సృష్టిమహిమలెల్ల నెఱుంగనెన్నవలయు



ఇంద్రుఁడు, గొల్లవాఁడు.

ఒకగొల్లవాఁడుతనమందలోని గిత్తయొకటి యాకస్మికముగా కనఁబడకపోఁగా దానినిమిత్తమయి యడవియంతయు వెదకెనుగాని దాని జాడ యెక్కడను తెలియరాలేదు అంతటవాఁడు మనుష్యప్రయత్నమువలన కార్యము లేదని యెంచుకొని "నా గిత్తను దొంగిలిన దొంగ నొక్కసారి నాకంటికిఁ గనఁబఱచిన పక్షమున నీకొక మేకను బలియిచ్చెదను " అని యింద్రునకు మ్రొక్కుకొనెను ఇట్లు మ్రొక్కుకొని వాఁడరణ్యములో ముందుకు కొన్నియడుగులు నడువఁగానే యొక పొదలో వాని

గిత్తను దొంగిలించిన చోరుఁడు వానికన్నులయెదుట ప్రత్యక్షమయ్యెను. అప్పుడా వంకను గొల్లవాఁడు చూడఁగానే గిత్తను దొంగిలినది రెండుకాళ్ళ దొంగ కాక నాలుగుకాళ్ళ దొంగయయ్యెను. ఎర్రని నోటఁ గఱచుకొని సింహమొకటి కన్నుల యెదుట కనఁబడఁగానే భయముచేత వానిప్రాణములు పయికెగసి పోయినవి. ఇట్లు కొంతసేపు వాఁడు చిత్రప్రతిమవలె నిశ్చేష్టితుఁడయి యుండి కొంత తడవునకు తెలివితెచ్చుకొని ప్రాణభీతిచేత దేహము వడవడవడఁక గద్గదస్వరముతో "ఓ భగవంతుఁడా! నాకిప్పుడు నీవీదొంగను మరల కనఁబడకుండఁ జేసిన పక్షమున, నేను నాప్రాణములు దక్కించుకొని యిల్లుచేరఁగానే యీసారనీకు మేకపోతును గాక యాఁబోతును బలియిచ్చెదను" అని దేవేంద్రునకు మరల మ్రొక్కుకొనెను.

గీ. ఇలను మనకోరు కోరికలెల్ల దేవుఁ
డొసఁగునేనియు మనకెంతొ దొసఁగుపొసఁగు
కాన, నిహలోకవస్తువుల్ కాంక్షచేయ
కాత్మసుఖమునై భగవంతునడుగవలయు

నక్క, గాడిద.

సింహచర్మమొకటి కనఁబడఁగా దానిని పైనికప్పుకొని యొకగాడిదవనములో విచ్చలవిడిగాఁ దిరుగుచు రూపాటోపముచేత మృగములనన్నిటిని బెదరించుచుండెను. ఇట్లుకొంతసేపు విహరించిన తరువాత దాని కంటికొక నక్క కనఁబడఁగా, తక్కిన మృగములవలెనే దానినికూడ భయపెట్టవలెనని తలఁచి సింహనాదము చేయుచుఁ బోయి దానిమీఁదికి భయంకరముగా దుమికెను. కంఠస్వరముచేత నక్క దానిని గుఱుతుపట్టి "ఓహోహో! గార్దభస్వాములా తమరు? ఏలినవారు కొంచెముసేపు మౌనముద్రధరించి నోరువిప్పకుండినపక్షమున తక్కినమృగములవలెనేనేనును దేవరవారిని సింహముగా భ్రమించియుందును. ప్రభువారా గౌరవముకాపాడుకోక నోరు తెఱచుటచేత నిప్పుడు తమరెవరో గుట్టుతెలిసిపోయినది." అని పరిహాసము చేసెను.

గీ. నరుఁడుచేసెడు సంభాషణంబు వలన
నెట్టిగుణవంతుఁడో వాని నెఱుఁగవచ్చు
భూషణాంబరములుదాల్చి మూఢజనుఁడు
పెదవియెత్తనందాఁకె శోభిల్లుఁగాదె?

మృచ్ఛకటికము. (౩౯౨-పుట శేషము.)

అధి—ఆర్య! చారుదత్తా! నిర్ణయమందు మేము ప్రమాణము! శేషమందు రాజు! అయినను శోధనకా! పాలకరాజుగారితో నిట్లని విజ్ఞాపించునది!

జలదము॥ పాతకివిప్రుఁడీతఁ డని పట్టువడెన్
ఘాతము చేయఁ గామనువు గాదనియొన్
నీతిని నేలనుండి చన నెట్టవలెన్
బ్రాతిని ముట్టరాని విభవంబులతో

శోధ—తమయాజ్ఞ (అనివెడలి చని తిరిగివచ్చి కన్నీరొలుక) అయ్యా! వెళ్ళితి నక్కడకు పాలకరాజుగారిట్లని యాజ్ఞయొసంగి నారండీ! "అర్థకల్యవర్తము కారణముగా నెవ్వనిచే వసంతసేన వ్యాపాదిత యయ్యెనో యవ్వానిని దదాభరణములే గొంతుకకుఁ గట్టి డిండిమవాద్యము బిట్టులియ దక్షిణశ్మశానమునకుం గొంపోయి శూలమునఁ గొఱతవేయుఁడి! ఇట్టియకార్య మింకెవ్వఁ డేనియనుష్ఠింపఁ దెగినచో నట్టివాని కెల్లప్రడీ సరికారదండమె విధింపవలయునని యస్మచ్ఛాసనము."

చారు—అహహా! పాలకరాజు మిగుల నవిమృశ్యకారిగదా! కనుక నే

క॥ ఈదృగ్వ్యవహారాగ్నిం
బాముగఁ బడఁద్రోయఁబడుచు మంత్రులచేతం
భూదయితులధికృపణం
బౌదశఁ బొందుదురు చూడ నదితగవెగదా!

మరియు,

తే॥గీ॥ రాజశాసన దూషకులైజరిగెదు
శ్వేతకాకీయులౌనిట్టి వారివలనఁ
బృథ్వీమీఁదన పాపులు వేనవేలు
గూలుచున్నారు—మరిమున్ను కూలినారు!

సఖీ! మైత్రేయా! పొమ్మి! మాయమ్మగారితో నిదేయపశ్చిమంబగు నాయభివాదనమని మనవిచేయుమీ! నాపుత్రుఁడగు రోహసేను నింబరిపాలింపుమీ!

విదూ—మూలము ఛిన్నముగాఁ గాఁబాదపమునకుం బాలనమెక్కడ?

చారు—కాదు! అట్లుకాదు!

క॥ లోకాంత రస్థవరులకుఁ
బ్రాకటముగ నిందుమేని ప్రతికృతి సుతుఁడౌ
నీకే స్నేహము నాపెసఁ
బైకొనునదె రోహసేనుపైఁ గూర్పఁదగున్.

విదూ—ఓయీ! వయస్యా! నీకుఁ బ్రియవయస్యుఁడనగు నేనుమాత్రము నీవు లేకుండఁ బ్రాణములు నిల్పుకొనెదనా?

చారు—రోహసేను నొక్కతేపఁ జూపింపలేవుగా!

విదూ—సరె! అదియుక్తమే!

అధి—భద్రా! శోధనకా!—ఈవటువునవతలఁ దొలఁగింపురా! (వాఁడట్లు చేయుచున్నాఁడు)

ఎవ్వరెవ్వరురా అక్కడ!—చాండాలురకాదేశమీయఁ బడుంగాత!
(అనిచారుదత్తుని వదలి రాజపురుషులందఱు నిష్క్రమించిరి.)

శోధ—అయ్యా! ఇటురండీ!

చారు—(సకరుణముగా)

శా॥ దాసెంగావలె నేలొకో(మొదలగు వెనుకటిదె పలికెను)
(ఆకాశముకై తిరిగి)

ఉ॥ నాదువిచారమున్ విషమునందులమీఁద జలాగ్నులందుని
ష్పాదము చేయకిర్యొడలు పట్టునఱంపము వాతఁబెట్టెదో
పోదుసుమీ! దురాత్ముఁడు రిపుప్రతిబోధను బ్రాహ్మణున్ననున్
బూదికొసంగినారకముఁ బుత్రుల పౌత్రులతోడఁగూడవే!
ఇదె వచ్చినవాఁడనైతిని. (అందఱు నిష్క్రమించిరి.)

గద్య ఇది శ్రీమదిష్ట దేవతా వరప్రసాదాసాదిత కవితావనితా ధురంధర సౌజన్య బంధురాపస్తంబసూత్ర పవిత్రత్ర్యార్షేయ హారితగోత్ర సమస్తమండల తోష్టూయమాణ వావిలాలాహ్వయత్రిలింగజ వైదికాన్వయ కమలాకర ప్రభాకరాయమాణ శ్రీమహాలక్ష్మీపడాప్పయ్య శాస్త్రీశ్వర ద్వితీయపుత్ర సకలగురుజనసదాశీఃపాత్ర వాసుదేవ శాస్త్రిచే ననూదితంబగు మృచ్ఛకటికమున ‘వ్యవహార’ మను నవమాంకము ముగిసెను.

మృచ్ఛకటికము.

దశమాంకము.

[ఇంతట నిరువురు చండాలురచే ననుగమ్యమానుఁడై చారుదత్తుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

ఇరు—క॥ నవవధ బంధన గణమున
నవగమనము గల్గకేదఁటయ్యా నిపుణుల్
మివులం గౌశలిగలమే
మవునెతలల్ ద్రెంపి శూలమారోపింపన్॥

ఓ అయ్యా! అవతలఁబొండి! అవతలఁ బొండి! ఇఁడుగో! చారుదత్తయ్య

క॥ కరవీరపుఁ జేరిఁబడి
యిరువురమగు వధ్యపురుషు లిటుత్రోలంగా
సరిత మఱు లేని దివ్వియ
కరఁశినతి స్తోకముగను క్షయమొంగాంచున్॥

చారు—(సవిషాదముగా)

చ॥ చొటచొటఁ గన్గొలఁకులను బొబ్బిలు నోడికముంచియెత్తను
ద్ఘటమగుపాంసువుల్ పరుషభావముగూర్పఁ గమేనికిట్లుసం
కటపడుచన్ శ్మశాన సుమకల్పితభూషత నెట్టిపూఁతమై
రటనములార్చెడున్ విరసరాగముతోడుత వాయసంబులిం
తటిబలిభుక్తులం దమకుఁదక్కెనటుంచు వితర్కితంబులై॥

ఇద్ద—చాం—అవతల జరుగుండి! అయ్యా! అవలజరుగుండి!

క॥ ఎంచఁ గనేలిటఁ జూతురు?
మంచిపురుషుఁ గాలపరశు మండితధారల్
గొంచక సజ్జన పక్షులఁ
జెంచిన సద్ద్రుమము నఱికి ద్రెళ్చెదమిపుడే!
రారా! ఓరీ! చారుదత్తా! రారా!

చారు—పురుష భాగ్యములకుఁగల వ్యాపారము లచింత్యములుగదా! కనుకనే నన్నీ దృశదశయను ప్రాపించినది!

తే॥గీ॥ రక్తచందన హస్తముల్ వ్రాసియెల్ల
మేననలఁదియుఁ జూర్ణముంబిష్టములను
గాంచోదితపురుషుఁ జండాలురిట్లు
కృపదొఱంగి—ననుబహూకరించినారు!

(ఎక్కుడునిరూపించి) ఆహా! నరులకుఁగల తారతమ్యము! (సకరుణముగా)

మ॥ సౌరిదిన్నాడెస నాల్కబీటపువులం జూడంగఁ గన్రానివా
రిఱగో! ధిక్కని కన్గొలంకఁ జెలమత్ పెంచ్చా అమర్త్యన్నమం
బరిరక్షింప నశక్తులైర కతనన్ "స్వర్గంబు నీకశ్వేదం
ద్వర" నంచున్నను నూఱడించెదరు మాపౌరుల్ పరాధీనులై॥

ఇ—చాం—ఆవలఁబొండి! అయ్యలారా! ఆవలంబొండి! ఏమిచూచెదరు?

క॥ నాలుగివి చూడరానివి
బైలున కింద్రునిసిడఁబుఁ బంపుటతిక్కల్
రాలుట యాలీనుటమరి
శీలోత్తపురుషుని - యుసురుఛేదించుటయున్॥

అండొకఁడు—అరీ! ఆహింతా! చూడు! చూడురా!

క॥ కొమరాలు ప్రోలిపెద్దయె
జమునానతిచేతనేఁడు చంపఁబడంగాఁ
గమలుచు నేడ్చెడు మిన్నలు
నిముసములోఁ బిడుగుపడియె నేమొయు లేదీ?

రెండవవాఁడు—అరీ! గోషః!

క॥ దబ్బాటున మిన్నేద్వడు
మబ్బులు లేకుండఁ బిడుగుమాటలు సున్నే
బిబ్బోకవతీ మేఘము
గొబ్బున నయనాంబువృష్టి గురియునుజడిగా!

ఇదేకాక—

క॥ పెనుద్రోవవేఁట గొజీయుం
గొఁనిపోవంజూచియేడ్చు గుంపులకన్నీ
రునలెస్స దడిసినదిపో
లెను దెరువున దుమ్ము పైకి లేవదుగంటే!

చారు—(నిరూపించి సకరుణముగా)

ఉ॥ పౌరపురీవధూమణులు వెక్కి విని స్స్రుత వక్త్రభావలై
సారణగండ్లలోసగము చూచిన నున్వెలివాండ్రుడోలఁగాఁ
బేరునఁ జారుదత్తయని పిల్చుచు నిల్చుచు జాలిబాష్పలై
చేరిచిబాష్పధారలలఁ జిమ్మఁగఁ గొట్టములందుఁ గావలెన్

చాం—(జనాంతికముగా) రారా! ఓరె! చారుదత్తా! రారా! ఇదేరా! ఘోషణా స్థానము! డిండిమము వాయించరా! ఘోషణము చాటించరా! (ప్రకాశముగా) అయ్యలారా! అందఱు వినఁడయ్యా! వీఁడు సార్థవాహుఁడగు వినయదత్తునికి నప్త—సాగరదత్తునికిఁ బుత్రకుఁడు—ఆర్య—చారుదత్తుఁడని పేరు—వీఁడంటూ అకార్యము చేయఁజొచ్చి వసంతసేనయను గణికను శూన్యమగు పుష్పకరండక జీర్ణోద్యానము నందున్నదానిని బాహుపాశబలాత్కారము చేత నర్థకల్యవర్త కారణమునఁ జావఁగొట్టినాఁడంట! కనకనే యూచచ్చిన దాని సొమ్ము మెడంజుట్టి వీనిం బట్టి తెచ్చినాము! తనకుఁదానే యొప్పుకొన్నాఁడు!—కావున వీనింగొఱతఁ గొట్టి పొరివుచ్చమాకుఁ బాలకరాజుగారి యాజ్ఞయయినది. మరియెవ్వరైన నిత్తెఱఁగున నుభయలోక విరుద్ధమగు నకార్యముంచేసితిరేని యట్టివారిఁ గూడఁ బాలకరాజుగారిట్లె శాసించెదరుసుడీ!

చారు—(నిర్విణ్ణుఁడైతనలో)

చ॥ క్రతుశతపూతమై యశసుగాంచెను గోత్రము నాదిమున్న-సం
తతముసదస్సులో నిగమనాదము చైత్యము లంకృతమాయఁగా
మృతిదశయందుఁ బాపుసమృద్ధిఁదే డిటులక్కటక్కటా!
పెతకుడువంగఁ గావలసె పెట్టిమనుష్యులు చాటితెల్పఁగా॥

(ఎగువఁజూచి చెవులుమూసికొని) ఓసీ! ప్రియా! వసంతసేనా!

చ॥ సువిమల చాంద్రదీధితుల జొబ్బిలుచుండెడు దంతపఙ్క్తిలో
బవడపుసౌరుతోఁదగు పంతములాడెడు మోవిజున్నులో
నవుదలఁగూడు నీదువదనామృతముంగడు పాఱఁగ్రోలినేఁ
డవశతఁ బుచ్చుకోవలసె నక్కట నేనయశోవిషంబిటుల్॥

ఇద్ద—అవతలంబొండీ! అయ్యా! అవతలంబొండీ!

క॥ గనిగుణ రత్నములకు స
జ్జనదుఃఖోత్తరణమునకుఁ జనుసేతువు-చూ
డను బైడిలేనిరవణము
ఘననగరము వెలికి నీవ్వఁగాఁ బడెనిఁడుగో!

ఇంకొకటి—

కII లోకములో సుఖముండెడు
లోకులకందఱును వేగోలుపుదురు సుఖముల్
చీకాకు వడ్డసరులను
దోకొను ప్రియకారియింక దొరకఁడుసుండీ!

చారు—(అన్నివైపులంగాంచి)

తే॥గీ॥ వలువయంచుల మాటిడి వక్త్రిపాళి
నరిగెదరు దొలనాకు వయస్యులరుగొ!
శుభసమస్థితిఁ బరఁచునుజుట్టమగును
విషమగతినాఁడు మిత్రమ్మువింటిపువ్వు॥

చాం—పౌరులందూరమునకుం బుచ్చితిమి రాజమార్గము వివిక్తమయ్యె. కనుక వధ్యచిహ్నముంగొన్న వీనింగొంపోదమురా!

చారు—(నిట్టూర్చి-దాసుఁగావలె మొందిలిరిగి చదువుచున్నాఁడు)

తెఱలో—ఓ! నాయనా! ఓ! నా ప్రియవయస్యా!

చారు—(వినిజాలివడి)—ఓయీ! స్వజాతిమహత్తరుఁడా! నీవలనఁబ్రతిగ్రహ మొందువేడు కొందును జుమ్మీ!

చాం—ఏమిటయ్యా మాచేతనీవు ప్రతిగ్రహముగాఁ గొనఁ దలఁచినది?

చారు—ఏమీపుణ్యము! దురాచారుఁడగు పాలకునివలె నీచాండాలుఁడపరీక్ష్య కారి గాఁడుగదా కనుక—పరలోకార్థము పుత్రముఖముందర్శింపనీయ నర్థించెదను.

చాం—ఇట్లు చేయవచ్చును!

తెఱలో—ఓరినాయనా? ఓతండ్రీ!

చారు—(వినిజాలింగూరి ‘‘ఓయీ! స్వజాతి’’ మొ॥ ది అడుగుచున్నాఁడు)

చాం—ఓపౌరులారా! క్షణమోపిక చేసి యెడమిండి! చారుదత్తయ్య పుత్రుని ముఖముఁ జూచునంట (తెఱకైచూచి) అయ్యా! ఇటు! ఇటు! ఓరీ! అబ్బాయీ! ఇటురా! ఇటురా! (ఇంతటఁ బిల్లనింగొని విదూషకుఁడుప్రవేశించుచున్నాఁడు)

విదూ—ఓరీ! భద్రముఖా! వడిగానడు! వడిగానడు! మీనాయనను జంపుటకైకొంపోవుచున్నారు!

పిల్ల—ఓరీనాయనా! ఓతండ్రీ!

విదూ—ఓయీ! ప్రియవయస్యా! నిన్నెక్కడఁ జూడఁగలను?

చారు—(పుత్రుని మిత్రునిఁజూచి) హా! పుత్రా! హా! మైత్రేయా! (దుఃఖము పొంగి) అహహా! ఎంతకష్టము!

క॥ పరలోకమందివంతటఁ
జిరకాలము దప్పిచేతఁ జెడ్డదుసుఁజుమీ
ధగనాసఁగఁబడు నివాప
స్వరూపజల భోజనములు చాలవు మాకున్॥

అబ్బాయి కేమి యిత్తును? (తనయొడలి కైతిరిగి జన్నిదముంజూచి) ఔను! ఇదొక్కటి యున్నదిగదా నాకు!

క॥ ముత్తెములు గ్రువ్వకుండఁగ
హత్తింపక పైఁడి తొడుగు లబ్బవదిదివి
ప్రోత్తముల సొమ్ముదీనం
జొత్తిలునరి దేవతలకుఁ జూ! పితరులకున్॥

(అని యజ్ఞోపవీత మిచ్చుచున్నాఁడు)

చాం—రా! రా! ఓరీ! చారుదత్తా! రా!

చాం—౨. ఓరి! చారుదత్తయ్యను గౌరవంపుఁ బేరులేకుండఁ బిలిచెదవేలరా? ఓరీ! చూడుం!

చ॥ అహసులరాత్రులందనక యభ్యుదయంబు కడన్ ముగింపులో
నహతపథంబుగాని యతి యాడుచునందఱ కన్నిరూపులై
విహితసుదామదాటి ప్రభవించెను నేనుఁగు కెంటిగున్నయా
త్మహితసమాగమంబునకుఁ దా బెడు తీరున నిష్టమందెడున్॥

మఱియొండు,

తే॥గీ॥ వీనివ్యపదేశములు శుష్కమైనఁ బ్రణతి
మస్తకముతోడఁ జేయంగ మనకుఁదగదె?
వందనీయుఁడెగద జనపదమునకును
జందమామ రాహువుచేత సడలికూడ॥

చాం—ఓరీ! చండాలులారా! ఎక్కడికిరా మా నాయనను గొంపోవుచున్నారు?

చారు—వత్సా!

క॥ కరవీర మాలమూపున
నురుశోకంబెదను శూలమొగిస్కంధమునం

బారిఁదాల్చి కొఱతచోటికి
జరిగెడు యజ్ఞపశువువలె శామిత్రమునకై ॥

చాం—ఓపిల్లఁడా!

క॥ చండాలవాటిఁబుట్టిన
జండాలురమేముగాము చక్రానరయఁగా
నిండైన సాధునాఱసెడు
చండచరితులైనవారె చండాలురగా ॥

పిల్ల—అయితే మానాయనగారి నెందుకుఁ జంపుచున్నారు?

చాం—ఓయీ దీర్ఘాయుష్మంతుఁడా! ఇందులో రాజనియోగముది తప్పగాని మాదిగాదయ్యా!

పిల్ల—నన్నుఁజంపుండి! మానాయనను వదలుండి!

చాం—ఓయబ్బాయీ! ఇట్లన్నందుకై నాప్రాణాలుగూడఁ బోసికొని తడవు బ్రదుకుమీ!

చా—(కన్నీరు చోటచోటరాలఁ బుత్రుని మెడకాయ పట్టియెత్తుకొని)

తే॥గీ॥ స్నేహసర్వస్వమిదిగదా నిచ్చఁబుత్రు
స్పర్శమాధ్యదరిద్రతా సమముజగతి
మంచిగంధము పట్టిపేళ్ళించలేక
లీలఁగొల్పెడు హృదయాను లేపనమ్ము ॥

("కరవీరమాల మొ॥ నది తిరిగిచదువుకొనుచుదిక్కులుచూచితనలోవలువేయంచుల మాటిడి" మొ॥ ది హెచ్చరించుచున్నాఁడు)

విదూ—ఓరీ! మాలవాండ్రారా! మీరు మంచివాండ్రుగాని నన్నుఁజంపుకొని మాప్రియవయస్యుని విడిచిపెట్టుండిరా!

చారు—అకటకటా! ఎంతటిపాపమువచ్చె! (చూచినంతలో)—ఇప్పుడు తెలిసినది! శుభసమస్థితిమొంది చదువుకొంచుఁ బ్రకాశముగా 'వీరె పురీవభూషణులు' మొ॥ ది చదువుచున్నాఁడు.

చాం—(జరుగుండి! అయ్యా! అవతల జరుగుండి!

క॥ అయశోవశమున జీవా
శయడంగిన సత్పురుషుని సచిత్రాడు దెగం
బఱుఁడి కడవబావి మునుఁగు
క్రియబానింజూచుచుఁ దలరింపనిదెలా?

సంజీవరాయచరిత్రము. (౪౦౦-పుట శేషము.)

అట్లు, నేను సెలవుఁబుచ్చుకొనక తీఱదు. సెలవుఁదీసికొనిన పొరములన్నియు మించిపోవును." అని యనేకప్రకారంబుల నాతఁడు తన స్నేహితుఁడైన నారాయణ మూర్తితోఁ జెప్పకొన, నాతఁడు "మనమెన్నియనుకొన్నను మనవాళ్ళమూర్ఖత వదలదు. ఐన నొకసారి రేపటియాదివారమురోజున నింటికివెళ్ళి వారితోఁజెప్పి బొత్తిగా మూర్ఖులైయున్నయెడల నొప్పకో. ఏమిచెయ్యను. మఱి- ఒప్పకొనక తీఱదు." అనిచెప్పి వారిద్దఱివిషయమై యాలోచించుకొనుచు రాత్రి యేడుగంటలకింటికిఁజేరిరి

ఆఱవ ప్రకరణము.

కం. బ్రాహ్మణుఁ డింద్రియ వశగతి
జిహ్మచరణైక నిపుణచిత్తజనిశితా
జిహ్మగముపాలై చెడు
బ్రహ్మనందాధిరాజ్యపదవీచ్యుతుడై. మనుచరిత్ర.

అట్లుశివరామశాస్త్రులుగారియొద్ద సెలవుపుచ్చుకొని వెంకటావధానులుగారును లచ్చయ్యశాస్త్రులుగారును ఆరాత్రికి తణుకుగ్రామముఁజేరి తమకు ఖర్చునకై శివరామ శాస్త్రులుగారొసఁగిన సొమ్మును పదిలపరచి, యారాత్రి యెవరియింటియొద్ద భోజనముఁజేయుదమాయని యాలోచించి యూరంతయుఁదిరిగి తుదకెక్కడను వసతి కుదరక యొక యంగడికిఁబోయి బియ్యము మొదలయినవన్నియుఁగొని తీసికొనివచ్చి యొకరియింటివద్ద కృత్యాద్యవస్థమీద వంటచేసికొని భోజనముఁ జేయుచుండఁగా, ఆయింటివీధి తలుపుకడ "తలుపుదీయుఁడు"ను నొకమాటవినవచ్చినది. ఆమాటవినగానే ఆ యింటివారు మాటఆనవాలుపట్టి, "పెనుగొండనుంచి మనపేరయ్యశాస్త్రుల్లుగారొబోలు వచ్చినాడు తలుపుతియ్యండి" అని ఆయింటి యజమానుఁడుచెప్పగా తలుపుఁదీసిరి. తలుపుఁదెఱువగానే యొకనల్లని పొడుగాటి బలమైన విగ్రహమొకటి యింటిలోనికి వచ్చి కొంచెము దాహమిమ్మనియడిగెను. అతనిమెడలోని జందెమతనిని బ్రాహ్మణు డనియు, ఇంటిలోనికిఁ జొరవగా బ్రవేశించుటవల్ల నతడెవరో వారిబంధువుడనియు, వారు మంచినీళ్ళడుగక మునుగానే దాహమనుటవల్ల నతఁడెక్కడినుండియో దూరమునుండి శ్రమపడివచ్చెననియు, స్పష్టముగ దెలిసినది. తరువాత వారిప్రస్తావనలో నతఁడాగృహయజమానుని వదినెగారికుమారుడో, మఱదలికుమారుఁడో, అయియుండవచ్చునన వీలుకలిగినది. ఆయన సుమారు ముప్పదిసంవత్సరముల వయస్సు వాఁడు. అతఁడింటికివచ్చునటికు రాత్రి పదిగంటలయినది. అప్పటికప్పుడే యింటిలోని

వారందఱి భోజనములైపోయినవి. అది బస్తీయగుటవలన గుప్పెడు మెతుకులు మాధుకరమునకైన మిగిలినవికావు. అప్పుడాగృహయజమానురాలు వెంటనేలేచి తిరిగి యతనినిమిత్తమై వంటఁజేయ పదునొకండుగంటల లోపుగా భోజనమైనది. తరువాత నీబ్రాహ్మణులిద్దఱును బ్రక్కవసారాలో భోజనముచేసి "శేషేగ్రామము వెళ్లుద"మని యాలోచించుకొనుచుండగా, ఆవసారలోనుండి మాటవినవచ్చినందున వారెవరని యాతఁడింటివారినడిగెను. తరువాత వారెవరో పరదేశవాసులు వంటచేసికొన స్థ మిమ్మని యడిగిననిచ్చితిమన, వారెవ్వరో తెలిసికొందమని యావసారాలోపలికతఁడు వెళ్లి వారినడిగి యావత్సమాచారముఁ దెలిసికొని వారు సంబంధమువిషయమై శేషేగ్రామము వెళ్ళదలచుకున్నారని యెఱిగ వారింతవఱకు సేగ్రామమునకు వెళ్లుటకు సంబంధము ఆచోకీదొరకలేదనియు, ఆయనకేమైన సంబంధమువిషయమై దెలయునా యనియు, అడిగిరి. అంతనతఁడు తనప్రియమిత్రుఁడైన అద్దేపల్లి పార్వతీశమునకు కళత్ర వియోగమైనసంగతియు, నతఁడు మరల వివాహప్రయత్నములో నున్నసంగతియు, స్ఫురణకు దెచ్చుకొని యేలాగునకైన మాయోపాయములుపన్ని ఆపిల్లనతనికిప్పించి వివాహము చేయించవలయునని మనస్సున దృఢముగ నిశ్చయించుకొని వారితో నిప్పుడు సంబంధములు కుదురుట బహుకష్టమనియు తా నెరింగిన సంబంధమెక్కడను తన మనస్సునకు పొడకట్టలేదనియు, చెప్పి కొంచెమునేపెద్దియో మఱచినవానివలె నాకాశము వంకకుఁదిరిగి యాలోచించి, "ఆ. చక్కగా జ్ఞాపకమువచ్చినది. శాస్త్రుల్లుగారూ మీరు ఆట్టే శ్రమపడనక్కఱలేదు- మంచిసంబంధం జ్ఞాపకమువచ్చినది. మీరునక్కను త్రొక్కివచ్చినారు" అనువరకు లచ్చయ్యశాస్త్రులాత్రముతో తొందరగా "యెక్కడ యెక్కడ' నని యడిగెను.

బ్రాహ్మ—వారిది పెనుగొండ. వారింటిపేరుఅద్దేపల్లి వారు. ఆయనపేరుపార్వతీశం.

వెంక.—వారిస్థితిగతులుయేలాటివి? కొంచెమేమయినా వసతివాడలుకలవారేనా?

బ్రాహ్మ— ఆయనస్థితిగతులసంగతి మీరడుగనక్కరలేదు. మీరు వారింటికివెళ్ళడంతోనే మీకే విశదమవుతుంది. నేను వేరే మీతో మనవిచెయ్యనవసరంలేదు. ఆయనకు కళత్ర వియోగమయిననాటనుంచీ యిదివరకనేక సంబంధములు వస్తున్నవి. ఆయన విచారముచేత యెక్కడను మాటయియ్యక వూరుకున్నాడు.

లచ్చ— ఆయనకు ద్వితీయవివాహమాయేమిటి?

బ్రాహ్మ— ద్వితీయవివాహమయితేనేమండి. ఆలాటిసంబంధం మనం అయిదువేల సంవత్సరములు తిరిగినా దొరకదు. బహుశా ఆసంబంధమిదివరకే దాటిపోయి యుండవచ్చును.

వెంక— ఆయనకు యెన్ని సంవత్సరములు వయస్సువుంటుందండి

బ్రాహ్మ— ఆయనకు వయస్సెంతండీ? పాపం. కొన్నటివాడండి. ఆయన గ్రహచారస్థితి అలాపట్టినది గాని ఆయనకిచ్చిన మనుపటిసంబంధం యేలాటిదండీ ఏమిటో ఆయనవిషయమై ఆలోచిస్తే యెంతో విచారముగా వుంటుంది. ఆచిన్నదెంతగుణవంతురాలండీ? తల్చుకుంటే యిప్పుడు నాకన్నులముందరున్నట్టున్నది. ఆయనకు నాకు వొకటిరెండుసంవత్సరముల తేడా. యింకా నాభార్య కాపురమునకు రానేలేదు. ఆయనంటే మహారాజుగనుక ౧౫వ సంవత్సరమునందే ౧౨ సంవత్సరములపిల్లను పెళ్ళిచేసినారు. వెంటనే కాపురమునకువచ్చినది. యేమి ఆయిదారుసంవత్సరములు కాపురము చేసింపోగాని అది అంతయు కలలోవార్త అయిపోయినది.

వెంక— అవి మనకు సంప్రాప్తమయేమార్గమెట్లాగునసెూ కొంచెం శలవు యివ్వవలెను.

బ్రాహ్మ— చెప్పటకేమున్నది. ఆయనకు సిద్ధాంతంలో మేనమామలున్నారు. ఆయనకు మేనమామ యెంతచెపితే అంత. ఆయననుగనుక మీరువెళ్ళి ముందుగా చూస్తే ఆసంబంధం తప్పకుండా సానుకూలపడుతుంది.

లక్ష్మ— ఇదివరకు వారెవరికిని మాటయిచ్చియుండరుగనుక.

బ్రాహ్మ— మొన్న శుక్రవారమునాడే నేను ఆయననుచూచివచ్చినాను. అప్పటివరకు యింకాఫయిసలుకాలేదు. బహుశా యింకా ఫయిసలయియుండదు. గనుక మీరు సిద్ధాంతం యీతెల్లవారఝామున బయలుదేరివెళ్ళండి.

అని ఆప్రకారముగా వారిద్దరు మగ్గురునుకూర్చుండి రాత్రి యొంటిగంటవరకు మాటాడి, అటువంటి సంబంధము కుదరవచ్చునని వారును తనస్నేహితునికి సంబంధం కుదర్చనందుకు ఆబ్రాహ్మణుడును సంతోషముతో స్వేచ్ఛగా నిద్రబోయిరి.

తరువాత వెంకటావధానులుగారును లక్ష్మయ్యశాస్త్రులుగారును తెల్లవాటి నాలుగుగంటలకులేచి సిద్ధాంతము వెళ్ళవలెనని బయలుదేరి పెరవలి వెళ్లువరకు సూర్యోదయముకాగా, అక్కడ ప్రాతఃకాలస్నాన సంధ్యాద్యనుష్ఠానంబులానరించి, అనంతరంబా గ్రామము పదిగంటలవఱకు ప్రవేశించి, ఆయన మేనమామలయింటికివెళ్ళి వారితో యావత్సంగతులు సవిస్తరముగ దెలిపి, ఆమాధ్యాహ్నికమక్కడగడేపి బాను ప్రొద్దువేర బయలుదేరి పెనుగొండ ఆరుగంటలకుచేరిరి.

వీరందరు పెనుగొండచేరి పార్వతీశముగారి లోపలికి వెళ్లువరకే పార్వతీశము గారింటివద్దలేరు ఇంటివద్దనున్న అతని తమ్ముడింటికెవరో తన మేనమామతోకూడ బంధువులువచ్చిరనియెంచి యింటిలోనికి తీసికొనివెళ్ళి చావడిలో ఆదివరకు గోడదరని

వైచియున్న తుంగచాపపైని గదిలో కుర్చీపైననున్న తివాచియొకటి తీసికొనివచ్చి వైచి దయచెయ్యుమని వారితోఁ జెప్పి లోపలినుండి రెండిత్తడిచెంబులతో పాదప్రక్షాళనోదకము తీసికొనివచ్చి వారిని పాదప్రక్షాళనముచేసి కొండనితిరిగి లోపలికివెళ్ళి యొక కంచుచెంబుల జోడుతో మంచితీర్థము తీసికొనివచ్చి వారివద్దనుంచెను తరువాత మేనమామయు నతఁడును లోపలికివెళ్ళి అన్నయ్య యెక్కడకు వెళ్ళెనని యడుగగా నతఁడు వీధిలోనెక్కడికో సికారుగ నప్పుడే వెళ్ళెననియు వెంటనేవచ్చుననియు చెప్పెను. వీరిరువురు నిట్లు మాటాడుకొనుచుండగా వీధిలోనుండి కిఱ్ఱుచెప్పులజోడు శబ్దము వినఁబడినది. అంతటనతనితమ్ముఁడు అన్నయ్యవచ్చుచున్నాడని మేనమామతోఁ చెప్పి వారిద్దరును వెంకటావధానులుగారును లచ్చయ్యశాస్త్రులుగారున్న స్థలమునకే తిరిగివెళ్ళి కూర్చుండిరి.

ఇంతలో కిఱ్ఱుచెప్పులజోడు తొడుగుకొని లోపలికెవరో యిద్దరు ముగ్గురు తన యీడుస్నేహితులతో నొకచామనిచాయ విగ్రహముప్రవేశించెను. విగ్రహము మిగుల పొడవయినదియుఁ గాదు. మిగుల పొట్టిదియునుఁ గాదు. యథాస్థితిగనుండె. అతడింటిలోనికివచ్చునప్పుడు కొంచెము నీరుకావిరంగు కలిగిన అంగవస్త్రము ధరియించి పయినొకతీగంచు ఉత్తరీయము చాకలిది యుదికితీసికొనివచ్చిన మడత అప్పుడే విప్పి పైనివలెవాటుగా వైచుకొనియెను. కుడిచేతి చూపుడువ్రేలునకు రెండు తగ్గనియుంగరములును, అనామికకొక లోహపుటుంగరమును, చిటికెనవ్రేలునకొక చెన్నపట్టణపుంగరమునున్నవి. చెవులనున్న బంగారపు ఎఱ్ఱరాళ్ళ తమ్మెట్ల జతయునుకొనజంపు కాడయును ఉన్నవి. అవిచిన్నతనమున తలిదండ్రులు కుట్టించినవియేయయినను జంపు కాడమాత్రము తిరుగ బాగుచేయించినట్టు స్పష్టముగ కనఁబడుచున్నది. మెడలో కొంచెము పుష్టిగానున్న యజ్ఞోపవీతములతనికి వివాహమయినట్టును తనతోకూడ వచ్చినవారిని చాపపయినిఁ గూర్చుండుడ నియమించి, తాను క్రిందఁ గూర్చుండుటవలన నతఁడు గృహయజమానియేయనియును స్పష్టమయినది. అతఁడన్నివిధములను కొంచెము రూపవంతుఁడుగానేయున్నను నతనిమొగమునఁ గొన్ని స్ఫోటకపుమచ్చలును శరీరము కన్నను మొగము కొంచెము నల్లగనుండుటయును నతనికున్న యందమంతయును వెల్లడించినవికావు.

ఇట్టి పురుషుఁడు లోపలికి రాఁగానే వీరందరును లేచి వారినిఁ గారవించి కూర్చుండుడని నియమించి నలుగురును ఇష్టాగోష్ఠిని కొంచెముసేపు కాలముఁ గడిపిరి. తరువాత అయిదారు నిమిషములయిన వెనుక తనతోఁ గూడవచ్చిన స్నేహితులిద్దరు ముగ్గురునుఁ గూడ వెళ్ళిపోయినవెనుక మేనమామనుతాను పరుండెడి గదిలోనికిఁ బిలిచి

వాశేశ్వరనియడిగి యాతనివలన ప్రత్యుత్తరమువడసి లోపలికివెళ్లి తల్లితో పెళ్లివారు వచ్చిరిగనుక ఏవో రెండుకూరలు, పచ్చళ్లు చేయుమనిచెప్పి తమ్మునిఁబిల్చి ఒక అర్ధణా పెరుగు తెప్పించుమనిచెప్పి గదిలో పరుపుక్రిందనున్న డబ్బులుతీసికొనివచ్చి యతనిచేత నిచ్చిపంపెను. తరువాత మేనమామవల్ల ఆబ్రాహ్మణులు తనవివాహము నిమిత్తమైవచ్చి రనియు, వారువచ్చియొక అరగంటయైనదనియు, వారు మధ్యాహ్నమునకు తనగ్రామము వచ్చినారనియు, అక్కడనుండి యిక్కడకువచ్చితిమనియు మేనమామచెప్పఁగా విని తరువాత భోజనముచేసినతరువాత మాటాడుదమనిచెప్పి వారు భోజనమునకు లేచు నిమిత్తముఉదకము పాదప్రక్షాళనకు తెప్పించెను

ఈ పార్వతీశముగారి తలిదండ్రులిద్దరును ఆగ్రామము సమీపమునందున్న యొడలిగ్రామములో కాపురమున్నవారు. వీరి అసలు నివాసస్థలమక్కడనే. ఈయన తల్లి వాసస్థలమీ పెనుగొండ. ఆమెకు పుత్రసంతానములేక దౌహిత్రుఁడయిన యీ పార్వతీశమును పెంచుకొని యీమెకు కలిగియున్న యావదాస్తియు నితనికివ్రాసి యిచ్చినది. ఈయన చిన్నతనమునుండియు నీమెయొద్దనేయుండి పాలుకు నాలుగు వందలరూపాయీల యాస్తిగలవాఁడౌటవలన తనపెద్దలు సంపాదించిన ఆశ్రమము లన్నియు వదిలివేసి వైదికవృత్తిమాని లౌకికవ్యవహారమందు సంచరించుచున్నవాఁడు. వీరుముగ్గురన్నదమ్ములు. నలుగురక్కచెల్లెండ్రు. అందు పెద్దవాఁడీపార్వతీశముగారే. వీరును కుటుంబాస్తి విస్తారముగ కలిఁగియున్నవారే యయినను వివేకచంద్రికలో నుదాహరింపఁబడిన రాజశేఖరునిగారివలె ఆయము తెలియక వ్యయము చేయుటవలన రెండువేలరూపాయీలవరకును ఋణముచేసి తమకున్న యావదాస్తియును అప్పుల వారిపాలుచేసి కొంచెమాదాయముమాత్రమును వచ్చుభూములను వారిస్వాధీనమందుంచు కొని ఆసొమ్ము వ్యయమునకుచాలక కుటుంబము పెద్దదియగుటవలన చాలకష్టముల ననుభవించుచు, తమరు పూర్వము చేసిన లోపములన్నిటిని తలపోసికొనుచు, దైవమును నిందించుచు నేదోయొకరీతిని ఆయాదాయముతోనే కాలముగడుపుచున్న వారు. ఇఁక పార్వతీశముగారు మాతామహిదత్తము చేసికొనినప్పటినుండియు నామె యింటియొద్దనేయుండి పదిపదునెనిమిదిసంవత్సరములు వచ్చినదిమొదలు తనకువచ్చు నాదాయమంతయు విచ్చలవిడిగ వెచ్చపెట్టుచు, తనచెలికాండ్రఁ గొందఱంగూడి క్రూరకృత్యములనెన్నియో యొనర్చుచు నాకవెలయాలినుంచి యామెకై తనరొక్కంబంతయు వెక్కసంబుగ వ్యయపఱచుచు కుర్చీలు, బల్లలు, పందిరిపట్టెమంచము మొదలయినవియు, కొన్ని అద్దపుపటములు మొదలయినవియు నామెకైకొనుచు నామె యింటనుంచుచు తనయింటిపెత్తనంబంతయు నావెలయాలిచేతిమీఁదుగ నడిపించుచు

నామె పెట్టినదిభిక్షముగ తన యావత్కార్యములు నామె యిచ్ఛారాజ్యముగ జరుపు నటుల నామెకు స్వాధీనముఁజేసె అయన యెన్నిసంగతులయందెన్ని యప్రమాణ ములుచేసి యెన్నియబద్ధములాడిన, నింకుమాత్రమట్టివణుమాత్రము జరుగనీక యామె యనుమతి నామెచిత్తమతనకు చట్టముగనేర్పర్చుకొని, 'తలిదండ్రులు మొదలయిన వారెన్నిచెప్పినను, తగుపెద్దమనుష్యులెవ్వరేమన్నను, వారిమాటఁ బాటిగనెంచక, యకాంతంగూడి సంతసమున యౌవనంబంతయు నెంతో వింతగగడిపె. భార్య యెంతసౌందర్యవతియైనను, నామె యౌవనంబంతయు నడవిగాచినవెన్నెలయై, పతి వలన నిరాదరణంగాంచి, యకాంత దురంత చింతాక్రాంత స్వాంతయైయెలజవ్వ నంబుననివ్వటిలి, తన పతివ్రతామహిమంబు లోకంబంతయుఁ బ్రస్తుతింప, నాతండట్టి దుర్గుణంబులకునికిపట్టైన నాతనినె దైవంబని యెంచుకొని, యామెకాలంబంతయు మనోవ్యథపాలుచేసి, యామె యిరువదియయిదవయేట మరణంబునొందెను. ఆమె పోవుటకొకటిరెండు వత్సరంబులు ముందితనిచేతనున్న సొమ్మంతయు నిర్మూలంబయిన తనకున్న భూములన్నియు చాలభాగమప్పులవాండ్రతనఖాలలోనుండెను. అట్టిసమయ మందు పార్వతీశముగారియొద్ద ద్రవ్యమంతయుఁ దనచేతఁ జిక్కెననియు, నికనాయన చెలిమిఁజేసిన ఫలమేమియు లేదనియు, నావెలయాలుద్దేశించి, యాయనను నిరాదరణ నొనరింపసాగె. అంతంగొన్నిదివసంబులకామె మరియొకని చెట్టఁబట్టియుండుటం గాంచి, పార్వతీశముగారు "పయిసాలేనివాఁడు పరస్త్రీవర్జితుఁడు" అనియెడి లోకోక్తినిజముగ నిప్పుడేమియు ధనములేనివాఁడగుట, నితరులగుమ్మమైనఁ ద్రొక్క జూడఁడయ్యె అట్టిసమయమందు భార్యకూడ నతనిని భంగపుచ్చె అందులకతఁడు మిగులవగలనొగిలి, దిగులుపడి, మరల వివాహముఁజేసికొనవలెనన్న యూహమాత్రము కలవాఁడైనను అట్టి యూహఁజెల్లించువారెవ్వరునుఁ గన్పడరైరి. అట్టిదుర్దశలో వీరు తనకు పిల్లనిచ్చెదమని వచ్చుటకుడెందంబున పరమానందంబునొందె. వెంకటావ ధానుల గారికీసంబంధమునకైసలహానిచ్చినది యితని ప్రియమిత్రులలోనొకఁడు. వాఁడీత నింటికివచ్చువఱకు, కుర్చీలు, చాపలు, మొదలగు విలువసామానులతడు కొంచెము ధనికుఁడుగానున్నట్లు లగుపడఁజేసినవి వారిద్దరునువిచూడఁగానే యీసంబంధము మన మాణిక్యాంబకుఁగుదిరినయెడ ననుకూలముగనుండు నని యెంచిరి. ఆయనవయసు సుమారు ముప్పదియైదువత్సరములున్నను, కాయశరీరముఁ గలవాఁడగుటవలన ముప్పది వత్సరములున్నవానివలె నగుపడుచున్నాడు. వారాయనవయసునకించుకయు నాలో చింపక "చిన్నవానికిఁబెండ్లిజేసినను, వారిపూర్వజన్మసంచితార్థమువలన, వారుమాత్రము వైధవ్యమునుఁ బొందుటలేదా? వారి పూర్వజన్మమునందు దళము వేసికొని పుట్టినయెడల

వారికి మంచిదశ సంప్రాప్తమగును." అనియెంచి యేలాగునైన వారాసంబంధమును గుదుర్చుకొని వెళ్ళవలెనని యాలోచించుకొనుచుండిరి.

వారందరును భోజనమునకులేచి, భోజనముఁజేసి, లేచినతరువాత, తిరిగిచావడిలోనికందరునుఁజేరి సంబంధవిషయమై పార్వతీశముగారును వారును మాటాడుటలో నాయన మేనమామ, వారిని వాకిటిలోనికిఁదీసికొనివెళ్ళి "మిమ్మున సంతుష్టిపరచెదము, కన్యప్రదాతద్వితీయకళత్రుఁడని యాలోచింపకుండ నీతనికాకన్యక నిచ్చునట్లుచేసిన మీకేఁబదిరూప్యములనిచ్చెదము' అని వారికాకాంక్షఁ గలుగఁజేసిరి. ఆబ్రాహ్మణులీయన గుట్టుమట్టులనెరిగినవారుఁ గాకపోవుటవలన నీసంబంధము మంచిదేయని వారెంచి, స్వలాభముఁగూడ సంప్రాప్తమైనందుకు పరమానందభరితులై, తిరుగ చావడిలోనికి వచ్చి పార్వతీశముగారును, వారునుఁ గొంతవరకు ముచ్చటించి యనంతరము మేనమామగారు తొందరగా వివాహమగుటకు సాధనమాలోచింపుడని వారితోఁజెప్పి వారు వినునట్టుగ మేనల్లునితో నిదివరకున్న నగలకుతోడు ఇంకొక నాలుగైదువందల రూపాయీలవస్తువులఁ జేయించుమనిచెప్పెను. వారీమాటలువిని, మిగులసంతసించి వివాహము లీమాసములో జరిగింపయత్నించెదమనియు, నింటికివెళ్ళినవెంటనే కన్యప్రదాతతోఁజెప్పి, జేమారుకట్టుకొనునిమిత్తమై, తిరుగఁదామెవచ్చెదమనియు, నప్పటికిఁదమ కిచ్చెదమన్న యేబదిరూప్యంబులును సిద్ధపరుపుడనియుఁ, జెప్పి యారాత్రి యక్కడఁ బరుండి, తెల్లవారుజామున బయలుదేరి మాధ్యాహ్నికమునకుఁ జచ్చిచెడి యింటికిఁ బ్రవేశించిరి.

ఏడవ ప్రకరణము.

సంజీవరావుతండ్రివ్రాసిన యుత్తరముఁజూచుకొని, తనస్నేహితులతో నీసంగతి ముచ్చటించి, తరువాత శనివారమునాడు బయలుదేరి, తల్లిదండ్రులతో తన యభిప్రాయముఁ దెలిపి వివాహమేలాగునైన ప్రస్తుతమాపివేయవలయునని యూహించి, ఆరోజుమధ్యాహ్నము వుండి, కాలువపడవయెక్కి, సాయంకాలమేడుగంటలకు పడవదిగి, యింటికివచ్చి భోజనముఁజేసి, తరువాత తండ్రియును తానునుమాటాడుటలో—

సంజీ — నాన్నగారు! ఎవరోచిన్నదాని నిచ్చెదమని వచ్చినారని వుత్తరం వ్రాయించినారు. వారెవరండి? వారిదేగ్రామం? వారింటిపేరెవరు? వారివృత్తియెట్టిది?

శివ — మొన్న అత్తిలినుంచి శ్రీపాది కృష్ణశాస్త్రుల్లుగారు తనకుమార్తెనిచ్చెదమని వర్తమానము పంపించినారు.

సంజీ— అందుకు మీరు తిరుగ నేమని ప్రత్యుత్తరమిచ్చితిరి.

శివ— మన మాణిక్యాంబకు వివాహమునిమిత్తమై, బ్రాహ్మణులను పంపితిమనియు, ఆ సంబంధము నిశ్చయమైన వెనుక, ఆముహూర్తమున్ను, యీముహూర్తమున్ను, కలిసివచ్చేటట్టుగావుంచి వెనుకనుంచి వర్తమానం పంపిస్తామనియు జెప్పినాను.

సంజీ— మీరు నాకు ముందు తెలియజేయకుండ యెందుకు మాటయిచ్చినారు. మన హిందువులలో యిదేనండి, దురాచారం. వధూవరుల యిష్టము లేకుండా వుభయ పక్షములను, వారితలిదండ్రులే సంబంధనిశ్చయంచేస్తారు. అంతేగాక ఆడపిల్ల చను బాలుత్రాగుచున్నను, యెవరైనను కావలసినవారిలో కొంచెముడబ్బువున్నసంబంధము వుండి, వాడు యేబదిసంవత్సరముల వయసువాడైనను, రెండవవివాహమువాడైనను, అతనిని బలవంతపరచి యేదోయొకవిధముగ, ఆపసిపిల్లను వివాహముం జేయుదురు. ఆమెకు యుక్తవయస్సు వచ్చేలోపుగా, వరుడు పెద్దవాడై, కూర్చుని లేవలేక యున్నప్పుడు, ఆమె పతివ్రతాధర్మమంతయువిడిచి, కులటయై, తిరుగుచుండును. ఒకవేళ యీవరుడుపోయిన, పిన్నతనముననే వితంతువై, అనేక నరమేధయాగములు చేయుచుండును. వధూవరులు తమయిష్టమైనవారినికోరి, యుక్తవయస్సువచ్చిన తరువాత వివాహమాడినయెడల, నిట్టిఘోరకృత్యములు జరుగునా? అట్టివెప్పుడును జరగనేరవు.

శివ— అయితే, యిప్పుడు నీయభిప్రాయమేమిటి? ఇదివరకు వారికి వర్తమానము పంపించినాను, అందుకు తిరిగి వారికేమని వర్తమానం పంపుమన్నావు.

సంజీ— ఇప్పుడాచిన్నదాని కెన్నిసంవత్సరములున్నవి ఆమె రూపురేఖావిలాసాదులెట్టివి. ఆచిన్నదానినెవరు చూచివచ్చినారు.

శివ— ఆచిన్నదానికి పదిసంవత్సరములున్నవి. వెనక నాలుగుసంవత్సరముల క్రితం, మనవూరికమ్మవారితో పెళ్ళికివెళ్ళినప్పుడు, ఆచిన్నదానిని నేనేచూచినాను. ఆచిన్నదాని రూపురేఖలకేమిగాని, వారి సాంప్రదాయం బహుమంచిది కులమింటి కోతియయిన మేలుగని మనపెద్దలాడికొను వాడికవినుటలేదా? నలుపునకేమి, యెఱుపునకేమి, నాలుగుకాయలు కాయడంప్రధానం "భార్యారూపవతీశత్రుః" అని శాస్త్రప్రమాణమేయున్నది. అయిన నామె కురూపిమాత్రముగాదు. వారిది మొదటినుంచి మంచి సాంప్రదాయం. ఆచారవ్యవహారములయందు వారినిం జెప్పి యితరులం జెప్పవలె.

సంజీ— మన మాణిక్యాంబకుకూడా యీసంవత్సరమే వివాహముసేయ నిశ్చయించినారా?

440 (సశేషము) తల్లాప్రగడ-సూర్యనారాయణ.

సత్యరాజాపూర్వదేశయాత్రలు. (౪౦౮-పుట శేషము.)

ఏడవ ప్రకరణము.

ఆపెట్టెలో నేనొక బట్టమడతమీఁదఁ గూరుచుండి పైనిచెప్పినట్లు నాలో నేనాలోచించుకొనుచుండఁగా నేదో తేలుకుట్టినట్లు నానడ్డిమీఁద నొకపోటు పొడిచినది ఆపోటుతో నా ధ్యానమంతయు చెడినందున నిప్పుత్రొక్కిన క్రోఁతివలె నొక్క యెగురెగిరి యులికిపడిలేచి నాలుగుమూలలను గంతులువైచుచు నిది యేదుస్స్వప్న ఫలమని భయపడుచు ముందుకు తిరిగిచూచునప్పటికి నాకన్నులయెదుట మనమూషక మంతజంతువొకటి మహాభయంకరముగా కానఁబడెను. అదియెలుకవలెనున్నను దానికి తోకగాని వెనుకవైపున కాళ్ళుగాని యేమియులేవు; అవయవరహితమై తోలుగప్పిన యెముకలులేని నల్లనిమాంసపుముద్దవలెనున్నయాచరమకాయమే దానిశరీరములోనాలు గింట మూడువంతులున్నది, ద్రాక్షసారాయముపోసిన తోలుతిత్తివలెనుబ్బి మెత్తగా నున్న యాచరమకాయమునకంటి దానిలో చతుర్థాంశమంతయున్న పూర్వకాయ మున్నది; ఆపూర్వకాయమునకు ప్రక్కకు మూఁడేసిచొప్పున రావణాసురుని భుజములవలె నాఱుకాళ్ళున్నవి, దక్షప్రజాపతిమెడ కతికించిన మేషశిరస్సువలె చిన్నదిగానున్నదాని శిరస్సున కిరుపార్శ్వములయందును పట్టుకారులవలె రెండుడెక్కలున్నవి, దానిదేహ చ్ఛాయ యమవాహనమైన మహిషచ్ఛాయనుబోలి నామనస్సునకప్పుడంధకాసురుని స్మరణకు తెచ్చినది నాకన్నులయెదుట నట్లు నిశ్చయముగా నిలువఁబడిన యాజంతువు పయికి మత్కుణమువలె కానఁబడినను, అది కామరూప ప్రభావముచేత నట్టిరూప మునువహించిన ఘోరరాక్షసుఁడయినందుకు సందేహములేదు. విద్వన్మహాసభలో నేనట్లు ప్రతిపక్షులనోడించి జ్యోతిశ్శాస్త్రము నా చంద్రార్కముగా నిలువఁబెట్టిన నాఁటినుండియు పరాజితులయిన క్రూరరాక్షసులు నామీఁద పగపట్టి నానావిధ మాయవేషములచేత నాకపాయముచేయఁ జూచుచున్నారు ఆదేశమునందలి జ్యోతి శ్శాస్త్రమహిమచేత నేఁటిరాత్రి నేనీపెట్టెలోనుందునని ముందుగాఁదెలిసికొని నాకు హానిచేయవలెనన్న ద్రోహబుద్ధితోవచ్చి యెవ్వఁడోయొక రాక్షసుఁడు నాకంటె ముందుగానే పెట్టెచొచ్చి దాగియున్నాఁడు అట్లుకానియెడల తాళమువేసిన పెట్టె లోనికాజంతువెట్లువచ్చును? వచ్చినను మత్కుణరూపము నేలధరించును? ధరించినను నేనువచ్చినదాఁక దాఁగియుండి దొంగవలె నేమఱుపాటున మీఁదఁబడి సన్నేలకఱచును? ఇన్నిహేతువులనుబట్టి యాజంతువు రాక్షసుఁడగుట నిశ్చయము అయినను నాకిప్పుడీరాక్షసునిపేరు తెలియనందున నిజమైనపేరు బయలఁబడువఱకును మన కథాంశమునిమిత్తము నేనాతనిని మత్కుణాసురుఁడని పిలిచెదను నేను భూదేవుఁడ

యంతయు మీకు తెలిసినదేకదా? దేవతలు రాక్షసులను తారసిల్లినప్పుడు మహా యుద్ధము సంభవించుననియు మీరెఱుఁగుదురు మనుష్యాశనుఁడగుటచేత నన్ను మ్రింగ వలెనని యారాక్షసుఁడే మొట్టమొదట నామీఁదఁబడెనో దుష్టశిక్షణము చేయవలె నని నేనే మొట్టమొదట రాక్షససంహారమునకు పూనితినో వీరావేశపరవశుఁడనయి యుండుటచేత నేను నిశ్చయముగాఁ జెప్పలేనుగాని మాయిరువురకును జరిగిన యుద్ధము దేవాసురయుద్ధమును మించినదనిమాత్రము దృఢముగాఁ జెప్పఁగలను ఆరంభదశలో కొంతసేపు మాయిరువురకును బాహాబాహిని నఖానఖిని దంతా దంతిని ఘోరయుద్ధము జరిగినది నాగకుమారునిమీఁదికి దుముకుగరుత్మంతుని వలె నేనా రాక్షసునిమీఁదికి కుప్పించి యుఱికి నా రెండుబాహువులతోను వాని బాహువొకటి యొడిసిపట్టి శ్రీకృష్ణులవారు గోవర్ధనగిరియెత్తినట్టు పయికెత్తి గిరగిర త్రిప్పి నేలమీఁదవేసి కొట్టఁబోయితిని కాని యారాక్షసుఁడు క్రిందఁబడక మాయచేసి తన బాహువులతో నాచేయి గట్టిగాపట్టుకొని వదలక కత్తులవంటి తన డెక్కలతో నాకుత్తుక కత్తిరించవలెననియో యమపాశములవంటి తన బాహుపాశముల నాయింటిని నామెడకొక్కసారిగా చుట్టి బిగించి యూపిరివెడలనీయక ప్రాణములు గొన వలెననియో దక్షిణభుజముమీఁదుగా నాకంఠసమీపమునకు ప్రాకఁ జొచ్చెనుగాని నేనింతలో మెలఁకువపడి మోచేతివద్దికి పరుగెత్తునప్పటికే యెడమచేతితో నేనా రాక్షసుని కాలుపట్టుకొని నేలమీఁదమోది సింహనాదముచేసితిని నాసింహనాదము యొక్క దారుణధ్వనిచేత దిగ్గజముల చెవులకు చెవుడుపట్టియుండును; ఆకాశము నుండి గవ్వలవలె నక్షత్రములన్నియు నేలమీఁద రాలియుండును నేనప్పుడా పెట్టెలో [illegible]చ్చి చూడలేకపోయితినిగాని లేనియెడల క్రింద రాలిన నక్షత్రములను [illegible] మూటగట్టితెచ్చి నామాటకు నిదర్శనముగాను నా పౌరుషప్రకటనమగునట్లుగాను మీకుఁజూపి మీకద్భుతము కలిగించియుందును నేను విసరివైచినప్పుడా రాక్షసుఁడు పర్వతమువలె నేలఁగూలియు చావక బట్టమడత మీఁదపడి మరలలేచి మహావేగముతో నావంక పరుగెత్తుకొని రాఁజొచ్చెను నేనెదురుగాఁబోయి కుంజరముమీఁదికి కుప్పించు సింహమువలె రాక్షసునిమీఁదికి లంఘించి కాలికొనఁదిని నెక్కతన్ను తన్నితిని ఆతన్ను తగిలియున్నయెడల వాఁడు పొట్టపగిలి చావవలసినవాఁడేకాని యారాక్షసుఁడు తన మాయాబలముచేత నా పాదఘాతమును తప్పించుకొని ప్రక్కకు తొలఁగెను ఆ పదతలాఘాతముచేత పెట్టెయంతయు నదిరి పర్వతగుహవలె మాఱుమ్రోసెను నా కాలితాఁకున పెట్టెక్రిందికిదిగి పెట్టెతోఁగూడ భూమిపాతాళమంట క్రుంగుటచేత నాఁడు శేషునితలల కెంతో నొప్పికలిగియుండును.

అతఁడా దుర్భరవేదనచేత శిరసు కదల్చినప్పుడు భూకంపము కలుగక యున్నదా. ఓ భరతఖండవాసులారా! హూణశకము ౧౮౭౭ వ సంవత్సరము మార్చి నెల యేడవ తేదిని గాని దానికి కొన్నిదినములీవలావలను గాని భూకంపము కలిగిన దేమో స్మరణకుఁ దెచ్చుకొనుఁడు ఆకాలమునందెక్కడనైనను భూకంపము కలిగినట్లు మీకు జ్ఞప్తికి వచ్చినను వార్తాపత్రికలయందు చదివినను పెద్దలవలన వినినను స్వప్నములయందుఁ జూచినను, అది నాపాదతాడనముచేతనే యైనదని గ్రహింపుఁడు ఎన్నివిధములచేత విచారించినను మీకా భూకంపవార్త గోచరము కానిపక్షమున, మీరు మన పంచాంగములను జటిషి వానియందైనను జూచి జ్యోతిషశాస్త్ర మహిమకు సంతోషింపుఁడు ప్రక్కకు తొలఁగిన యా రాక్షసుఁడు ఒట్టుమడత చివరవఱకును పరుగెత్తి యక్కడనుండి మరలి మరల నావంకకు నడువ నారంభింపఁగా నేను వెనుకకుఁబోయి పార్శ్వభాగమునకు వచ్చి యొక్క కాలొడిసి పట్టి ద్వంద్వయుద్ధమున కారంభించితిని భీమదుర్యోధనులకు జరిగిన ద్వంద్వయుద్ధమువలె మాపోరాటము మహాఘోరముగాఁగా రాక్షసుఁడు ధర్మయుద్ధమున నన్ను గెలువలేక యధర్మయుద్ధమున కారంభించి నా కాలు కఱువఁబోయెను నేనా కాటునకు భయపడక ధైర్యము విడువక పట్టినపట్టు వదలక నట్టుగదలక విష్ణుమూర్తి యొక్క పంచాయుధములవంటి నఖములతోఁ జీల్చి వాని వజ్రకాయమును ఛేదింపలేక తుదకు వాఁడుపదేశించిన మార్గమునే యవలంబించి దంతములుపయోగించి తన గదాఘాతమున భీముఁడు సుయోధనుని తొడలు విఱుగఁగొట్టినట్లు కఱుక్కున కొఱికి నా మునిపండ్లతో వాని కాలొక్కటి తొడవఱకు రెండు ఖండములు చేసితిని. ఈప్రకారముగా యుద్ధము నంతయు వర్ణించినపక్షమున భారతరామాయణములంత గ్రంథము పెరుగునని భయపడి యా పనిని పురాణకర్తలకు విడిచి నేనిక్కడ మా సమరపర్యవసానమును మాత్రము చెప్పెదను శ్రీరాములవారు రావణాసురుని వింశతి బాహువులను నఱికినట్లును శ్రీకృష్ణులవారు బాణాసురుని సహస్రబాహువులు నఱికినట్లును నేనా మత్కుణాసురుని యాఱు బాహువులను దంతాదంతిని నఖానఖిని యుద్ధముచేసి నఱికి నా యసహాయ శూరత్వమును జూపితిని అప్పుడా రాక్షసుఁడు దేవేంద్రుని వజ్రాయుధముచేత ఱెక్కలు తెగిపడిన పర్వతమువలె కదలమెదలనేరక కూలఁబడెను ఈలోపల ప్రభాత సమయమగుచుండెను అది రాక్షసులకు మంచిసమయము కాదని యెఱిఁగినవాఁడనయి వెంటనే మీఁదఁబడి కాలికొలఁదిని పొట్టమీఁద త్రొక్కితిని ఆదెబ్బతో మనుష్య రక్తపానముచేసి బలిసియున్న వాని పొట్టపగిలి చిమ్మనగొట్టములతోఁ గొట్టినట్లు బుస్సుమని రక్తధారలు పయికెగసి నా మొగమునఁబడెను. పరశురామునివలె క్షాత్రమును పూని శత్రుసంహారము చేసి పెట్టెలో నెత్తురుమడుగులు చేసినను, ఆ రక్తము కంటఁబడఁ

గానే బ్రాహ్మణధర్మమైన దయాగుణము మరలవచ్చి నన్ను క్షణకాలము మూర్ఛలో ముంచెనుగాని నేనంతలో తెలివితెచ్చుకొని మరల శత్రువుఁ జూచితిని శత్రువప్ప టికిని జావక తనడెక్కల నాడించుచుండెను అగ్నిశేషమును ఋణశేషమును శత్రు శేషమును నుండఁగూడదని రాజనీతివేత్తలు చెప్పుట స్మరణకుఁ దెచ్చుకొని నేనప్పుడు నారెండుచేతులతోను రాక్షసుని రెండుడెక్కలనుబట్టుకొని శ్రీకృష్ణులవారు బకాసు రుని చీల్చినట్లునిలువునఁ జీలఁజూచితినిగాని యీలోపలనే నా భుజబలాతిశయముచేత వానిడెక్కలునడిమికి విఱిగిపోయినవి అంతట రాక్షసుఁడు విగతాసుఁడయినాఁడు అప్పుడు దేవతలు నామీఁద పుష్పవర్షము కురిసియుందురుగాని పెట్టెలోనుండుటచే దానినిజూచి యనుభవించు భాగ్యము నాకన్నులకు కలిగినదికాదు మహాపుణ్యప్రదమైన యీ మత్కుణాసురవిజయకధను శ్రద్ధతోఁజదివినవారును భక్తితో విన్నవారును పద్య కావ్యమును గారచించి లోకమున ప్రసిద్ధిపఱిచినవారును మూఁడులోకములయందును మత్కుణబాధనుండి విముక్తులగుదురు

శ్లో. మవర్ణాది మకారాంతమ్
సతమ్ కువర్ణసంయుతమ్
అదంతణకారోపేతమ్
ఏతన్మంత్రం విమర్బుధాః

పరమగోప్యమైన యీ మత్కుణ మహామంత్రమును పరమవిశ్వాసముతో నిత్య మును జపించువారికి సమస్తవిషబాధలును తొలఁగును

మత్కుణాసురవధానంతరము రాక్షసునిదేహమునుండి యొకవిధమయినదుర్గం ధము బయలువెడలి నా ఘ్రాణేంద్రియమునకు దుస్సహము కాఁజొచ్చెను ఆదుర్గంధ సముద్రమునుండి వెలువడు సాధనమెట్లాయని నాలో నేనాలోచించుచుండఁగా నింతలో మా రణకోలాహలముచేత మేలుకువవచ్చియో పెట్టెలోని బట్టను దేనినైన తీసికొనవలసివచ్చియో మఱి యేహేతువుచేతనో త్రిజట మంచము దిగివచ్చి పెట్టె తాళముతీసి మూతపయికెత్తెను అందువలన పయినున్న వాయుదేవుఁడు లోపలికివచ్చి దుర్వాసనను కొంతతొలఁగించి భక్తుఁడనైన నాకపరిమిత సుఖప్రదాయకుఁడయ్యెను ఇంతలో త్రిజట పెట్టెవద్దఁ గూరుచుండి లోపలతొంగిచూచి బట్టమడతమీఁద మడుగు కట్టియున్న రాక్షసుని రక్తప్రవాహమునుగని యీ యెఱ్ఱమఱక యెట్లయినదని వాసన చూచి యూ నల్లిపోతుదని పలుకుచు మత్కుణాసురుని కళేబరముతీసి దూరముగా విసరివైచెను ఆమెవిగ్రహమునుజూచి భయపడి యొకమూలనొదిగియున్న నన్ను చేతితోఁ బట్టుకొని కొంచెము పయికెత్తి "ఓ వాలఖిల్యా! ఇంతటివాఁడవైనను నీవు

స్థూలరూపమును ధరించి నా మనోరథము సఫలము చేయుము రాక్షసాంగనాపరి గ్రహమువలన నీకు పాపములేదు. పూర్వము మీ భూలోకములో చంద్రవంశపు రాజు యయాతి వృషపర్వుడను రాక్షసరాజు కూఁతురైన శర్మిష్ఠను వరించి వంశకర్తయైన పూరుఁడులోనుగాఁగల కొడుకులనుగన్నవార్త మీపురాణములయందు వినలేదా? మాఱు పలుకవేమి?' అని తన వ్రేళ్ళతో నా ప్రక్కలు నొక్కెను నేనా బాధను తాళలేక యింతకుముందే మత్కుణాసురునితోడి సంగరమునందు నఖానఖిని దంతాదంతిని పోరాడి గడిదేఱియున్న రసికుఁడనగుటచే నాకన్యయొక్క పాణిగ్రహణము చేసి యామృదుహస్తనుమీఁద నఖక్షత దంతక్షతములను జేసిలిని నవోఢయగుటచే నాసుందరి నారసికత్వమును గ్రహింపలేక కెవ్వున కేకవేసి చేతిలోనున్న నన్ను క్రిందవిడిచిపెట్టెను. భాగ్యముచేత నేను బట్టమీఁదపడఁబట్టి గాని 'యంతయెత్తునుండి పెట్టెకొయ్యమీఁదనే పడుట తటస్థించినపక్షమున నాతల రెండువ్రక్కలయియుండును ఆగిన్నది కెవ్వున కేకవేయఁగానే లోపలినుండి యెవ్వరో "అమ్మాయీ' అట్లు కేకవేసితివేమి?" అని యడిగిరి "ఏమియులేదు ఎలుక' అని త్రిజట యుత్తరమిచ్చెను "ఎలుక నిన్ను కఱచినదా యేమి? ఎలుక కాటువలన విషమెక్కును ఎక్కడ కఱచినది?" అని పలుకుచు నొకయంగన లోపలికివచ్చెను ఆమెవచ్చుటచూచి వెంటనే పెట్టెమూఁత వైచి తాళమువేసి త్రిజట "అమ్మా! ఎలుక నన్ను కఱవలేదు నాచీరనిమిత్తము పెట్టె మూఁతతీయఁగా పెట్టెమీఁదనున్న యెలుక నాచేతిమీఁదినుండి ప్రాఁకి యీపెట్టెలో నుఱికినది నేను భయపడి కేకవేసి పెట్టెమూఁత వేసినాను" అని చెప్పెను "మంచిపని చేసినావు ఎలుకలబాధ మనయింట విస్తారముగానున్నది ఎక్కడిదో చూరెలుక యొకటి మనగదిలో ప్రవేశించి దండెముమీఁది బట్టలన్నియు కొట్టివేయుచున్నది నేఁటికి దానికాయువు మూఁడి పెట్టెలో దూఱినది పాఱిపోవునేమో పెట్టెతలుపుతీయకు. పెట్టె నెత్తిమీఁదఁబెట్టి మనతాటకచేత నావలికిఁబంపెదను." అని యారెండవసుందరి చెప్పెను వారిసంభాషణమువలన నేనాకాంత త్రిజట తల్లియని గ్రహించితిని అప్పుడు తల్లిబిడ్డలకు మఱియు నీక్రిందిరీతిని ప్రసంగము జరగెను

బిడ్డ — అమ్మా! ఈ పెట్టె తాటకచేత పంపరాదు అది యిందులోని యెలుకను చంపివేయును

తల్లి—అమ్మాయీ! నీకిష్టములేనియెడల చంపక దీనిని దూరముగాఁగొనిపోయి యూరిబైల విడిచిరమ్మని నేను తాటకతో గట్టిగా చెప్పెదనులే

బిడ్డ—నీవెన్ని చెప్పినను తాటక దీనిని చంపకమానదు అది క్రూరురాలు దాని మాట నేననమ్మను నాసఖియైన హిడింబినికూడ వెంటఁబంపి దూరముగా వదిలి

పెట్టించెదను — ఓ హిడింబీ! ఓ హిడింబీ! వేగిరముగ రా.

తల్లి— ఇష్టమున్నయెడల హిడింబిని చూడఁ బోవచ్చును — ఓ తాటకా! నీ చీపురుగట్టవిడిచి యిటురా వీధి యరుగులు తరువాత తుడవవచ్చునులే

"అమ్మా! వచ్చుచున్నాను" అని దూరమునుండి యొకధ్వని వినవచ్చినది. "త్వరగా నీవిటురా నీపని తరువాతచేసికోవచ్చునులే." అని మరల త్రిజటతల్లి దానినిపిలిచెను "పనికావచ్చినది చేసికొనివచ్చెదను." అని దూరమునుండి మరల ధ్వనివినవచ్చెను "అది యెంతటిసేపటికిని రాకున్నది నేనుపోయి తీసికొనివచ్చెదను" అని త్రిజటతల్లి నడచెను ఆమె కాలిచప్పుడు వినఁబడఁగానే నాకు భయ మధికముగాఁ జొచ్చినది ఇంతలో నెవ్వరో లోపలికి వచ్చుచున్నట్టు మరల కాళ్ల చప్పుడయినది ఆ యడుగులచప్పుడు చెవినిబడఁగానే నా పాలిటికి మృత్యుదేవతయైన తాటకయే వచ్చుచున్నదని నాగుండెలు తటతటకొట్టుకొన నారంభించినవి అప్పు డెవ్వరో యిద్దఱు గుసగుసలాడుచున్నట్టు మాటలు వినఁబడఁజొచ్చినవి అది రాక్షసుల కేకాంతమైనను వారి గుసగుసలు సూక్ష్మశబ్దగ్రహణశక్తిగల మనుష్యుల శ్రవణేంద్రియములకు స్పష్టముగా వినఁబడుచునేయుండును అందుచేత నేను చెవియొగ్గి వారిమాటల నాలింప మొదలుపెట్టితిని

"ఓ హిడింబీ! రాత్రినీవుతెచ్చిన వాలఖిల్యుఁడీపెట్టెలో నున్నాఁడు అమ్మతో నిందున్నది యెలుకయని నేను బొంకితిని"

"ఇప్పుడు నేనేమిచేయవలెను?"

"ఇతని కపాయము కలుగకుండ కాపాడి యేలాగునైనను నీవీతనిని నాకడ మరలఁ జేర్పవలెను నాఁటిరాత్రి తెచ్చుట తెచ్చుటగాదు. నేఁటిపగలుతెచ్చి నీప్రాణ సఖియైన త్రిజట ప్రాణములు నిలుపవలెను"

"ఓ త్రిజటా! నీనిమిత్తమయి నాప్రాణములయిన నిచ్చెదను. ఆరాక్షసిముండ కన్నులుగప్పి మరలతెచ్చి నీప్రియవల్లభుని నీకెట్లు సమర్పింపఁగలుగుదునో నాకు తోఁచకున్నది"

"అమ్మ తాటకను తీసికొనివచ్చుచున్నది ఇక మాటలకవకాశములేదు ఇదిగో పెట్టెతాళముచెవి ఇది నీవు దానిచేతికియ్యక పదిలముగా నీయొద్దనుంచుకొని యేదో మాయోపాయముచేత దానిని దూరముగా పంపివేసి పెట్టెతీసి యీ వాలఖిల్యుని నీ యొడిలోవేసికొని తీసికొనిరా"

"త్రోవలో నేదో యుపాయమాలోచించెదను."

అనుచుండఁగానే మరల పాదములచప్పుడు వినఁబడినది ఇఁక నాకు ప్రాణ

భయములేదని నాగుండెలు కొంతకుదుటపడినవి "ఈపెట్టె దీనినెత్తిమీఁదికెత్తు" అను శబ్దముతోనే పెట్టె కదలనారంభించెను ఆపెట్టెలో నాకప్పుడు కలిగిన యనుభవైకవేద్యమయిన సౌఖ్యము మనదేశమునందలి మోటుబండ్లలో నెక్కి యెత్తుపల్లములుగల దారులలో ప్రయాణములుచేసి మోకాళ్లకును మోచేతులకును శిరస్సులకును దెబ్బలు తగిలించుకొన్నవారికిఁ దక్క మఱియెవ్వరికిని దెలియదు హృదయైకవేద్యమయిన యాభోగమును గొంతసేపనుభవించినతరువాత పెట్టె భూమిమీఁద మోపినట్టయి యాకాంతల సంభాషణమారంభమయ్యెను

"ఓ హిడింబీ! ఈయెలుకనేమిచేయుదము?"

"ఓ తాటకా! చేయుటకేమున్నది? ఈపొదలచేరువను విడిచిపెట్టుదము దీనిని చంపవలదని త్రిజటచెప్పినమాట నీవు వినలేదా?"

"త్రిజటమాటలకేమిలే. మనము దీనినిచంపక విడువరాదు మొన్న నాయలుకు గుడ్డ కన్నములోని కీడ్చుకొనిపోయినది యీయెలుకే"

"మంచిది ఆలాగుననే చేయుదము నీవాశ్మశానములవద్దికిఁబోయి యొకకఱ్ఱతీసికొనిరా నేను పెట్టెమూఁతతీయఁగానే కఱ్ఱతో నీవీయెలుకను చావమోదుదుగానిలే"

"ఈయాలోచన దివ్యముగానున్నది కాలుచున్న కాష్ఠములలోనుండి యొక కఱ్ఱనుగొని యిక్కడనున్నట్టే వచ్చెదను"

ఈమాటలు చెవినిబడఁగానే నేనదివఱకు పెట్టెకుదుపువలనఁగలిగిన గాయముల బాధను మఱచిపోయి ప్రాణభీతిచేత మానసికమైన మరణవేదనను పొందనారంభించినాను ఈమనోవేదనముందఱ నాశరీరవేదన పర్వతములో పరమాణువంతగానైనను తోఁచలేదు ఏమియు పాలుపోక యుక్లారాటపడుచున్న సమయములో హిడింబి పెట్టెమూఁతతీసి నన్ను పైకితీసినది ఇంతలో నెవ్వరో దూరమునుండి "హిడింబీ! హిడింబీ!" అనిపిలువఁజొచ్చిరి "అయ్యో! ఈవాలఖిల్యుని నాయొడిలోఁ బెట్టుకొని నాబట్ట సవరించుకొనుటకైన నవకాశములేకపోయినది! కానీ! ఇతని నిప్పటికీపొదలలో దాఁచి వారిని సాగనంపి మరలవచ్చి యొడిలోఁ బెట్టుకొనిపోయి నాచెలికి సమర్పించెదను ఈలోపల తాటకవచ్చి యడిగినయెడల పెట్టెతీయఁగానే యెలుక పాఱిపోయి యేదో కలుఁగులోదూఱినదని బొంకెదను" అని తాననుకొనుచు నన్ను చేరువ పొదలోఁబెట్టి తానావచ్చెడివారికెదురుగాఁ బోయెను నేను దూరముగానున్నను వారిమాటలు నాకు వినఁబడుచునేయుండెను.

ఆవచ్చినపురుషులలో నొక్కఁడు— ఓ హిడింబీ! రాత్రి వాలఖిల్యమహర్షి నెవ్వరో యెత్తుకొనిపోయినారఁట! అతనిని వెతకుటకయి మహాకాయుఁడుగారు

మమ్ముఁ(?)ంపినారు అతనిజాడ నీకేమియు తెలియలేదు? దా?

హిడిం— తెలియలేదుగాని నేనొక్కమాటవిన్నాను ఎవ్వఁడో యంగుష్ఠ మాత్ర శరీరుఁడైన పురుషుఁడొక్కఁడు జ్యోతిశ్శాస్త్ర ప్రతిపక్షులైన నవనాగరికుల సభలోనున్నాఁడని విన్నాను

పురు— ఆసభయెక్కడనో మాకుకొంచెమానవాలు చెప్పఁగలవా?

హిడిం— ఇక్కడకు నాలుగుయోజనముల దూరములోనున్న తోఁటలో నున్నది దారిచూపెదనరండి

అని వారిని తీసికొని హిడింబి ప్రక్కసందునకుతిరిగి యదృశ్యమైనది "మీరనుకొన్న వాలఖిల్యుఁడనునేనే నాపేరు సత్యరాజాచార్యులు" అని నేనుమహాకాయుని భృత్యులను పేరుపెట్టిపిలిచి గొంతుపగులునట్లుగా నఱచితినిగాని నామాట వారు వినిపించుకొన్నవారుకారు పొదనుండివెడలి వారివెంట పరుగెత్తుటకు తాటక కత్తి గొనివచ్చి యెక్కడచావమోదునోయన్న భీతిచేత నాకు సాహసములేకపోయినది

ఎనిమిదవ ప్రకరణము.

హిడింబి నన్ను పొదలోఁగూరుచుండఁబెట్టి పోయినతరువాత మనస్సులో పరిపరిలాగులనాలోచనలు కలుగఁజొచ్చినవి తాటక కత్తిగొనివచ్చి చావఁగొట్టునేమో యన్న భయము మొట్టమొదటపుట్టినదిగాని యారక్షసి పెట్టెలోనున్నది యెలుక యనుకొని యెలుకను చావమోదునిమిత్తము కత్తికొఱకు వెళ్లినదన్నమాట స్మరణకువచ్చిన తరువాత భయనివారణమయినది ఇంతలో హిడింబివచ్చి నన్నుపట్టుకొనియేమిచేయునో యన్నభయము మఱియొకటివచ్చి నామనస్సును మఱింతబాధింపఁజొచ్చినది హిడింబి చేతిలో మరలఁజిక్కుకొన్నపక్షమున నాకు మరణవేదనకన్నను క్రూరతరమయినబాధ సంభవించును అది నన్నొడిలోఁ బెట్టుకొనిపోయి తనచెలిమైన త్రిజటకు మరల సమర్పించినపక్షమున, త్రిజట నన్నేమిబాములఁబెట్టునో! మరల నేపెట్టెలోనో పఱుపు క్రిందనోపెట్టి త్రిజట నన్ను దాచినపక్షమున నేనీసారి యూపిరివెడలక యజ్ఞపశువువలె చావవలసివచ్చును. అని యాలోచించుకొని హిడింబివచ్చులోపలనే పొదవిడిచి పాఱిపోవలెనని నిశ్చయించుకొని నేనుమెల్లగా పయికివెడలివచ్చి యొక చెట్టుచాటునకు నడిచితిని ఇట్లొక చెట్టుమొదలుచేరి నలుదిక్కులకును చూడ్కినిగుడించునప్పటికొక దిక్కునుండి తాటక చేతకత్తిధరించి మృత్యుదేవతవలె నావంకకేవచ్చుచుండెను మఱియొకదిక్కునుండి శ్మశానములుదాటి పెద్దవానరమొకటి నావంకకేవచ్చుచుండెను

ధర్మవతీవిలాసము. (౩౭౬-పుట శేషము.)

అదిచూచి యాజాలరులు "ఈచెట్టే కొంపదీసినది. తెప్ప అడుగున యిది తగులుటచేతనే కుండలుపగిలిపోయినవి" అని విచారించుచు తమప్రాణములు దక్కించుకొని యొడ్డుచేరిరి. బండివాడిదియంతయు జూచుచున్నాడుగాని తానుజేయు సహాయము లేకపోవుటచే నెడ్లనుమాత్రము దోలుకొని రెండవయొడ్డుజేరి, నెత్తినోరు గొట్టుకొని యేడ్చుచు నక్కడనొకగ్రామమునందా యెడ్లనుగట్టియుంచి తానా యేటియొడ్డు కొంతమట్టుకు వెదకి శవములనైన గానక విసిగి తుదకు మరియేమిచేయగలనని దుఃఖించుచు మరునాడా యెడ్లను దీసికొని బయలుదేరి స్వగ్రామముజేరి యీ ఘోరవర్తమానము మల్లయ్యగారితో జెప్పెను. ఇంటియందున్న వారందరు గొల్లునయేడ్చిరి. మల్లయ్యగారు తన కుమారునికిని కోడలికి నుత్తరక్రియలుగూడ నెరవేర్చిరి.

అట్లు భీమారావు నదియందు గొట్టుకొనిపోవుచు దైవవశమున కొంతదూరము పోగా నక్కడ నదియొక్క యుత్తరపుతీరముననున్న యొకడొంకకు తగులుకొని యారాత్రియంతయు తెల్లవారుదాక నట్లుండి మరునాడుదయమున మెల్లన కరచరణాదులల్లార్చి లేచి యిటునటుజూచి తనప్రాణనాయకినిదలచి యిట్లని విలపించెను. హా దైవమా! యెంతకష్టము తెచ్చిపెట్టితివి. నాబహిఃప్రాణము లేకున్న నా ప్రాణములుమాత్రముండునా? అయ్యో! నావలెనదియు నెక్కడనైన చిక్కుకొనియుండును. అని యా యొడ్డంతయు వెదకివెదకి యొకచోట నొకశవమునుజూచెను. దానిపై చర్మము బొత్తిగా శిథిలమై మాంసము జంతువులచే భక్షింపబడి, కొన్ని నరములును అక్కడక్కడ కొంచెముమాంసమునుమాత్రముండెను. ఎముకల సంధులుమాత్ర మూడలేదు. భీమారావు ఆకట్టెనుబట్టుకొని తనభార్యయేయని యూహించి "హా దైవమా నా మనోహారినిట్లుచేసి నన్నుమాత్రము విడిచితివి. ఎంత యధర్మము జేసితివి? (శవమును జూచుచు) హా ప్రాణనాయకీ! నీవులేని గడియ యుగమై తోచునుగదా. నీతోడిదే యీలోకము. ఇదిగో నీతోవచ్చెదనుజూడుము. నాకు సిద్ధముగానున్న ఖైదునుండి తప్పించి నాప్రాణములనురక్షించిన నిన్నుజూచి చూచి యీ యేటికొప్పగించి యింకను ప్రాణాలతోనున్న నా మొండితనానికేమందును. అనుచు గుండెగొట్టుకొనుచు మొత్తుకొనుచు పెద్దపెట్టున నేడ్చెను. ఇట్లు కొంత తడవునకు కొంచెము తెలివితెచ్చుకొని యీయరణ్యరోదనముతో నేమికార్యమున్నదని దగ్గర యూరికిబోయి కొందరిసహాయమువల్ల నాశవమునకు దహనసంస్కారమాచరించి యక్కడనుండి బయలుదేరి నరసన్నపేట యను గ్రామముజేరి అక్కడ తన చేతి మురుగులమ్మి యొక బ్రాహ్మణ గృహమునందు ప్రవేశించి తనభార్యకుత్తరక్రియలుచేసి మిక్కిలి విచారముచేత మతి యింటికిపోక బైరాగియై మతిపోయినవానివలె నూరూరు దిరుగుచుండెను.

ధర్మవతియు నానదికి దక్షిణకూలమున నొక యిసుకమేటిపై జిక్కుకొని మూర్ఛ దేరి మెల్లన కాలుచేతులాడించి యారాత్రియెల్ల నానాశ్రమలునొందుచు నిట్లని చింతించెను. "దైవమా నిన్నెంతో వేడుకొని వేడుకొని నీదయనొందిన నాకు నేగోరినపురుషుని నాకు నీవే దయచేసి యిప్పుడు నీవేపుచ్చుకొంటివి. ఎప్పటికైన నాకాముఖము గనపడునా? అట్లు గనపడకున్న నాజన్మమేల." అని యనేకవిధముల విచారించుచు తెల్లవారినతరువాత లేచి తనవలె తనభర్తయు జీవించి యెక్కడనైననుండునాయని విచారించుచు నొక యుపాయమున్నెను. సమీపముననొక చాకలిరేవు గనపడగా నక్కడకుబోయి యొక పొదచాటున డాగియుండి యీచాకలిదెప్పుడు వచ్చునాయని చూచుచుండ నదృష్టముచేత చాకలిదే యొక పెద్దగుడ్డలమూట తలకెత్తుకొని చేత నొకకుండలదొంతియుండిన చిక్కముబట్టి వెనుక దానికూతురొక యగ్గివెంటబెట్టుకొని వచ్చుచుండగా నేమో పెద్దగొంతుతో గొణగొణమాటలాడుచువచ్చి చాకిపొయ్యివద్ద గుభీమని గుడ్డలమూట నెత్తివేసి నిలువబడెను.

ధ— (లేచివచ్చి) ఏవూరే చాకలీనిది.

చా— అమ్మా మాది కలింగపట్టం. మీరెవురమ్మా?

ధ— నేనెవరైతేనేంగాని నాకు ఒక ఉపకారంచేస్తావా నీకు మహాపుణ్యాం వుంటుంది.

చా— ఏంటిశయ్యాలమ్మా సెప్పండి. తప్పకుండా శాస్తాను.

ధ— నావైపు చూశావా? నాక్కట్టుకోడానికి గడ్డలేదు. నీక్కావలసినంత సొమ్మిస్తానుగాని మొగవాళ్లు కట్టుకోడానికితగిన మంచిపంచె, వోణీమంచివి రెండం గీలూ వొకతలపాగా చేతిరుమాలూ మడతచేసినవి తెచ్చియిస్తావా?

చా— ఇస్తానుగాని యేటిస్తావు. పిడికెడు రోపాలిస్తావా?

ధ— అలాగే యిస్తానుగాని ఎవరితోటీ చెప్పవుగదా—

చా— అమ్మయ్యా యెందుకు సెబుతానమ్మా—

ధ— ఈసంగతి ఎవ్వరికీ చెప్పనని నీచాకి బల్లపట్టుకోమ్మా—

చా—(అట్లా చాపరాయిపట్టుకొని) ఓనారాయణమూర్తీ' తంగ్రీ యీమాట యెవ్వళ్ళతోను సెప్పను—

ధ— అయితే తీసుకురా. నేనుచెప్పినట్టులు- వేగిరం—

చాకలిది మంచిదేయని యింటికిబోయెను. అప్పుడు ధర్మవతి తన మొలనున్న రూపాయలుతీసి చేతబట్టుకొని చాకలిది తెచ్చినట్టులు పుచ్చుకొని యా రూపాయలలో చాకలిదానిని పిడికెడు రూపాయీలుపుచ్చుకొమ్మనెను. అవి యట్లు తనపిడి

కెమ్ము రూపాయలు పుచ్చుకొని మిక్కిలి సంతోషమును పొందెను. ధర్మవతి మిగిలిన అయిదురూపాయలును ముందువలెనే జాగ్రతచేసికొని, ఆబట్టలుకట్టుకొని పురుష రూపముతో బయలుదేరి యెక్కడనైన తనకాంతు డగుపడునాయని యూరూరు దిరుగుచుండెను. మూడువంతులు తనకాంతుడు జీవించియుండడను నపనమ్మకము చేతను జీవించియున్నను తనవద్ద లేకపోవుటచే తన యలంకారములు వ్యర్థములని యెంచియు ముక్కునందును చెవులందునున్నట్టి యాభరణములును చేతులయందలి గాజులు మొదలగునవియు కాళ్ళయందలి కడియములు మట్టియలు మొదలగునవియు మెడలోని కుత్తుగంటు మొదలగువస్తువులెల్ల తీసి జాగ్రతగాదాచెను. అయినను నిశ్చయముగా తనభర్త సంగతి తెలియనందున మంగళసూత్రము మాత్రముంచెను. ఇట్లు ధర్మవతి పురుషరూపముతో నూరూరుదిరుగుచు నొకరోజున పాలకొండయను పురము జేరి సాయంతనము మెరుగుమెరుగు ప్రొద్దుండగా రాజమార్గమునబోవుచు నొకగొప్ప శృంగారమగు నిల్లుచూచెను. ఆయింటివీధిగుమ్మములో నొక స్త్రీ నిలువబడజూచి యామె బ్రాహ్మణస్త్రీయని యూహించి యాయింట బసచేయవలయునని యాగుమ్మమున కెదురుగా వీధిలోనిలిచి చూచుచుండెను. ఆయింటి యజమానురాలు గిరుక్కున తిరిగి లోపలికివెళ్లిపోయెను. ధర్మవతి యింకను ఆలోచించుచు నిలిచియుండగా అదివిని లోపలినుండి యొకదాసివచ్చి "పంతులుగారూ లోపలికి దయసెయ్యమన్నారు" అనెను. అదివినిలోపలికివెళ్ళగా దాసిది తిన్నగా గదిలోనికి త్రోవజూపెను. గదిలో నొకకుర్చీ మీద గూర్చుండియుండగా మొదటజూచిన స్త్రీ వచ్చి పళ్ళెమునందు పండాను మొదలగునవియుంచి తెచ్చి యక్కడనున్నబల్లపైబెట్టి తాంబూలముచుట్టుచు "బహుకాలమునకు తమదర్శనం" అనెను.

ధర్మవతి అంతయుజూచి యది సానియని తెలిసికొనుటయేగాక, తనవంటి వాడొకడు దీనిస్నేహితుడున్నాడనియు నూహించి, తానట్టిస్థలమున బ్రవేశించినందుకుమనమున కొంచెమువిచారించి, అయిననేమాయెనని ధైర్యమవలంబించి, "అవును" అనెను.

సా — అయినా నన్ను యీపాటికి మరిచిపోయియుంటారు (చిన్ననవ్వుతో) నాలాటివాళ్ల సెందఱని చూసుంటారోమిరు.

ధ — ఆc! ఎందుకు మరచిపోతాను. మరచిపోతే యిప్పుడు నీయింటికెందుకొస్తాను. నేనాలాగు మరవనుసుమా.

సా — మీకెళ్లికి నేను మేళంవచ్చేసరికి మీరు బాల్యులు. అయినా నాతో పరిచయంమాత్రం చేశారు నాకుకూడా అప్పటికి చిన్నతనమేసుమండీ. అయితే అప్పటినుంచీ నేను "ఈయన యెప్పటికైనా పెద్దవాడయి నన్నను గ్రహించునా. యీ

నాకోర్కె యెప్పటికి నెరవేరుతుంది?" అని అనేకవిధాల దైవాన్ని ప్రార్థిస్తూవుండగా యీనాటికి మీకు దయ నామీదకలిగింది.

ధ— (దానిమాటలవల్లనే అది యపోహపడ్డసంగతి స్పష్టముగా తెలిసికొని) అవును నేనుకూడా అలాగేయూహించి నీమీది మనస్సుతిప్పలేకపోవడంచేత యీనాటికి నీయింటికి వెళిపోయివచ్చినాను

సా— మీపూళ్ళో వెంకటరావుపంతులుగారు బాగావున్నారా. కళింగపట్నం రెప్పుడు బయలుదేరినారు.

ధ— నేను బయలుదేరి నాలుగురోజులైనది. వెంకట్రావు బాగావున్నాడు.

సా— నాకేమైనా కబురులుచెప్పినారా (అని తాంబూలమందిచ్చెను)

ధ— నేనాయనతో చెప్పివచ్చినాననుకున్నావాయేమిటి. నాటినుంచీ నీమీద మనస్సుతగిలియుండడంచేత నావాళ్ళతోగూడా చెప్పకుండాదొంగతనంగా పారిపోయి వచ్చినాను. నేను వచ్చినానన్నసంగతి యెవరితోను చెప్పకుమా. మరివకసంగతి. (తిరిగి చూచి) యిక్కడ యెవరూ లేరుగదా. ఆదియెవరు మీతల్లికాబోలును. అవతలికి వెళ్ళమను. (అది వెళ్ళిపోయినతరువాత) ఇలారా (దగ్గరకురానిచ్చి, చెవిలో) నేను యిప్పుడు శక్తిపూజ చేస్తూవున్నాను. ఎందుకా, నీకోసమేసుమా. యీపూజ సాంతమయితే యీరాజుగారిదగ్గిర దివాన్గిరీ అవుతుంది. అప్పుడు నువ్వూనేనూగూడి అతి ఖులాసాగావుండవచ్చును. యీసంగతి యెక్కడైనా బయలుపడితే నీకొంపములిగిపోతుంది.

సా—అమ్మయ్యో! తెలియనిస్తానా అయితేమీకు దివాన్గిరీ నిజంగాఅవుతుందా? అయితే నన్నేలాగ ఆదరిస్తారో చూతాం—

ధ— అయ్యో నువ్వునాబహిఃప్రాణమవు. నిన్నువిడుతును. మరియొకసంగతి. నీవు నాకొకయిల్లు జాగ్రతచెయ్యవలెను. ఆయింటి పెరటిగోడలు మిక్కిలి యెత్తుగా నుండవలెను. ఆపెరటిలో మంచి బ్లవుయ్యి యుండవలెను. పెరటిలో మరుగుదొడ్డి యుండవలెను శక్తిపూజసంబంధమయిన కార్యములు పెరటిలోగాని యింట్లోగాని యేమిచేసినా రెండోవాళ్ళకు తెలియకుండావుండవలెను. వీధికొకసావిడివుండవలెను వీధితలుపు ఒక్కటి లోపలగడియబెడితే యిల్లూ పెరడూ అంతాజాగ్రతపడిపోవలెను.

సా— ఓ ఆలాటియిల్లు నూంపొరుగునేవుంది. దాని అద్దె యెంతైనా నేనే యిస్తాను. యీ దీక్షచేతేనా, తలపెంచుకున్నారు.

ధ— అవును. యిప్పుడు తాంబూలంకూడా వేసుకోను. రేపటికీయిల్లు తయారు అవుతుందా. యీరాత్రి యెలాగో ఒకలాగు మీసావిట్లోనే పడుకుంటాను. తెల్లవారేసరికి ఆయింట్లో ప్రవేశిస్తాను.

సా— అలాగే యిప్పుడే ఆయిల్లు నూట్లాండుతాను.

అని మైకివెళ్ళి యాయింటితాళము తెచ్చి - నౌకరులచేతికిచ్చి యిల్లుబాగుచేయు డని నియమించెను

సా— పంతులుగారూ. యీరాత్రి మీభోజనమాటే?

ధ— నేను దీక్షలోవున్నాను. రెండవపూట భోజనం చెయ్యను ప్రస్తుతము స్త్రీలనుముట్టను. నన్నుముట్టకు కొంతకాలము తాళు. మీసావిటిలో యీరోజుమాత్రం నాకు పక్క వేయించు.

ఆట్లు సావిడియందు పక్కవేయించుకొని ధర్మవతి పండుకొనెను. పాని యింటి లోనికిబోయి భోజనముచేసివచ్చి పంతులుగారివద్ద గూర్చుండెను.

ధ— నేను నీపేరుమాత్రం మరచిపోయినానుసుమా. క్షమించు.

సా— అయితేనేమి. నాపేరు ఇందువదన అప్పుడు చిమ్మచ్చి పెళ్లికొడుకు పెళ్లికొడుకు అనడమేకాని మీపేరు వాడుకలేదు అందుచేత మీపేరు నేనెరుగను సుమండీ. క్షమించండి.

ధ— నాపేరు ధర్మారావు. యీగ్రామం విశేషాలు చెప్పుమా.

సా— యీపట్నపు రాజగారు మహామంచివారు. గాని వ్యవహారం అంతా దివానేచెయ్యడం. ఆయన చిత్తానికి కోపంవస్తేసరి యెంతమంచివాడైనా బుర్ర తీయించివేస్తాడు.

ధ— దివాను యెవరు. వారింటిపేరేమి?

సా— వారు మీపంతుళ్ళవారే భమిడిపాటి గోపాలరావు పంతులుగారు. ఆయనకొమార్తె రాజగారికొమార్తెకూడా మన యింటియెదురుగా వున్న కామశాస్త్రులుగారింటికి చదువుకునేటందుకువస్తారు. రేపు మీరు చూడవచ్చును. ఆపిల్ల లిద్దరూకూడా మహాబాగుంటారండీ.

ధ— రాజగారికెందరుపిల్లలు. దివానుకెందరుపిల్లలు.

సా— రాజగారికొకకొమార్తె ఆవెనుక చిన్నపిల్లవాడొకడు. దివానుగారికి వొక్కకుమార్తెమాత్రమే. పాపం ఆపిల్లతల్లి మహాయోగ్యురాలు. ఆవిడెనుచూస్తే పెనిమిటికి కిట్టను. యిప్పుడు రెండోపెళ్లి భార్యా వచ్చినతరువాత బొత్తిగా పెద్దభార్య మొగంచూడడం సహా మానివేశాడు.

ధ— ఆపిల్లనుచూస్తే తండ్రికిసమానమేనా.

సా— యేమిటో సాధారణం. సమాధానంలేనట్టే.

ధ— యిద్దరు భార్యలనేమని పెళ్ళాడుతారో మూర్ఖులు.

సా— యిద్దఱుభార్యలేమిటి. ఆయన చెరపనిసంసారిలేను. సంసారులేగాని సానులంటే ఆయనకు సమాధానములేదు. రాజుగారు మంచిరసికులు. సానులనేగాని సంపాదించుకొనుచుండురు. ఆవేపుకన్నెత్తిచూడరు.

ఈరీతిగా నిద్దరు కొంతరాత్రివరకు మాటలాడుచుండిరి. గ్రామము వృత్తాంతమంతయుజెప్పి యాభోగముది సెలవుపుచ్చుకొని తనగదికిబోయెను. అట్టి స్త్రీలకు దెలియని గ్రామవృత్తాంతముబుండదుగదా.

మరునాడుదయమున సాని చూపించిన గృహమునందు ధర్మారావు అను కపటి ప్రవేశించి యదిపంపించుచున్న సామానులతో వంటచేసికొని భోజనముచేయుచు కొంతకాలముండెను. రాజమంత్రులకొమార్తె లిద్దరును తమ గురువుగారింటికివచ్చుచు విద్యాభ్యాసము చేయుచుండ టకనిపెట్టుచుండెను. ఒకరోజున ధర్మారావు భోజనము చేసి కొంచెముసేపు పండుకొనిలేచి తనసీధిసావిడియందు గూర్చుండియుండగా ముందున్న యింటిసావిడియందొక మధురస్వరముతో రుక్మిణీకళ్యాణమందలి పద్యములు వినవచ్చెను. అవి విని మిక్కిలి యానందమొంది చదువుచున్నది రాజకుమారి యని గ్రహించి యామె చదివివిడచినపద్యము తరువాత పద్యము మిక్కిలిరమ్యమగు కంఠస్వరముతో జదివెను. అదివిని రాజమంత్రిపుత్రికలు ఆశ్చర్యమునొంది అప్పుడు తమగురువుదగ్గర లేనందున పైకివచ్చి ఎవరుచదివిరో యనుకొనుచు నిటునటు జూచుచుండిరి ధర్మవతి యనియెరిగి మరియొకపద్యము జదివెను. ఆపడుచులాపద్యమువిని మరియక్కడ నిలువలేక తిన్నగా ధర్మవతివద్దకువచ్చి గూర్చుండిరి. ధర్మవతి యాకన్యలను బుజ్జగించి వారభ్యసించుచున్న విద్యయందు కొంతప్రసంగముచేసెను ఈబోధలకు ఆకన్యలు మిక్కిలి సంతసించి యంతటినుండి ప్రతిదినమును ఆసమయమునందేవచ్చి కూర్చుండుచుండిరి ఇట్లు ధర్మవతికిని ఆకన్యలకును అతిమైత్రి సంభవించెను. ఒకరోజున ఆపిల్లలిచ్చిటికివచ్చుటకాటంకమయినయెడల ఎంతో విచారించుచు మరునాడు వేగముగావచ్చి క్షమార్పణచేసికొందురు. ఇట్లు కొంతకాలము గడచెను. రాచకొమార్తెకు యౌవనము వచ్చుచుండుటజూచి యామెతల్లి కొమార్తెనుబిలిచి "అమ్మా యిక నీవభ్యంతరమందిరప్రవేశముగమ్ము. గురువుగారికి గురుదక్షిణయిమ్ము" అనిచెప్పెను. అందుకు రాచకొమార్తె తండ్రిగారియనుజ్ఞనుబొంది మరునాడుదయమున గురువుగారికై యొక పళ్ళెరమున చీరె పంచెలచాపు మొదలగువస్త్రములుంచి యాచీరెపై రుగ్గులుంచి పట్టించుకొని వెనుక దివానుకూతురు వచ్చుచుండ వేంచేసి గురువుగారికి సమర్పించి, తనకు తనవారుచెప్పినసంగతినివేదించి, నమస్కరించి, యాయనచేయు నాశీర్వచనములకానందించి, ధర్మవతియింటికరుదెంచి, సావిడియందు గూర్చుండి పిలి

చెను ధర్మవతి పైకివచ్చి కూర్చుండి యిట్లనెను

ధ— ఇదేమి. యీరోజున నిట్టిసమయమందువచ్చినారు.

రా॥ కు- అయ్యా యేమనిచెప్పను. మాతలిదండ్రులు నన్నంతఃపురమందు ప్రవేశింపుమన్నారు. మాగురువు గారి గురుదక్షిణ యిప్పుడే సమర్పించినాను. ఇంతటి నుండి తనుదర్శనము దొరకదని యెంతయు విచారించుచున్నాను. ఇందుకాలోచన యేమియు పాలుపోదు.

ధ— అయినచో నాకయుపాయము చెప్పెదనట్లుచేయుము (అనియొకయుపాయము పవిస్తరముగాజెప్పి మంత్రికుమారినిజూచి) నీవుచిన్నపిల్లవు. ఎక్కడనైన దెలియనిచ్చెదవుసుమా.

మం- కు- అమ్మయ్యా. యిలాటిమాటలు చెబ్తారా.

రా- కు- అయ్యా యీపిల్ల నాప్రాణసమాన- మీయెడల నేనెంతటి భక్తిగలదాననో అంతకంటె యెక్కువభక్తి యీమెకుగలదు. చిన్నపిల్లయైనను మంచి బుద్ధిమంతురాలు. ఈరహస్యము బయలుచేయదు.

ఇట్లు మగ్గురునుకూడ బలుకుకొని సంతోషించుచు లేచి యెవరియిండ్లకు వారు చనిరి. ధర్మారాయుడుగారి శక్తిపూజ యొకనాటికొకనాడు వృద్ధియగుచుండెను. రోజుకు రెండణ్ణలకుంకుమయు పావుసేరుగుగ్గులమును నాలుగైదుతులముల కర్పూరము మొదలగునవియు వ్యయపడుచుండెను. ఎప్పుడు చూచినను ఉదయమును సాయంకాలము నాయింటిలోనుండి గుప్పున గుగ్గులధూమవాసనలు వచ్చుచుండు. ఆయా వేళలయందు జేగంట ఆడంబరముగా మ్రోగుచుండును. ధర్మారాయుడుగారుపైకివచ్చినప్పుడు ముఖమందలి కెద్దబత్తెగానుండు రక్తచందనపు రేఖలును భ్రూమధ్యమున పెద్ద కుంకుమబొట్టునుజూచి లోకులందరు నీయన యెంతగొప్పవాడోయని మంత్రించిన భస్మముతీసికొని వెళ్లువారును, శక్తిపూజచేసిన కుంకుమ పుచ్చుకొని పోవువారును, రక్షరేకులు వ్రాయించుకొని పోవువారును, పాలుతెచ్చియిచ్చువారును, గుగ్గులము, హారతికర్పూరము, రక్తపుష్పములు, పత్రియుదెచ్చి సమర్పించువారును, తమకార్యములవిషయమై ప్రశ్నలడుగువారునైయుండిరి. ఇందువదన మాత్రము ప్రతిదినమును రాత్రి యెవ్వరికిని దెలియకుండవచ్చి దర్శనముచేసి "వేగము దీక్షసమాప్తిచేయండి. మనము తలంచినకార్యం కావలెనుసుమండీ" యని జెప్పుచుండును. "చూచుకొమ్ము కొద్దికాలములోనే కానున్నది కాకపోవునా" అని ధర్మవతి చెప్పుచుండును. ఇట్లు కొన్నిరోజులు గడచినతరువాత రాజుగారి కుమార్తెకు వెఱ్ఱియెత్తినదని యొక వాడుక పుట్టెను. నగరములోని కనేకవైద్యులును భూతవైద్యులును వెళ్ళుచు చూచి మాచేత

గాదని తిరిగివచ్చువారును, కొందరు కుదుర్తుమని పూనుకొని తుదకు వ్యర్థులనిపించుకొని వచ్చువారును, ఇట్టికోగ మెప్పుడును జూడలేదనువారును నైయుండిరి. ఆగ్రామమందు "సర్వజ్ఞుఁడు" అని యర్థమిచ్చెడు 'సర్బజోనా' యని పేరుపెట్టుకొని, భూతములను వదలగొట్టుట ప్రశ్నలుచెప్పుట మొదలగువానివల్ల కాలముగడుపుచు ధనమార్జించుచుండు నొక వోత్రబ్రాహ్మణుఁడుగలఁడు. వారింటకొకరోజున ఆగ్రామమందలి దుర్మార్గులు కొందరువచ్చి అయ్యా మీకొక్క యుపకారముచేసెదము రండని పిలిచి కొన్ని రహస్యములుచెప్పి యందుకుదగిన ప్రయత్నము మేము చెయించితిమని చెప్పి పోయిరి ఆమరునాఁడు రాజుగారి దాసి యొకతె చేటలో రెండడ్డలు బియ్యముబోసి యెఱ్ఱనూలు నల్లనూలు పచ్చనూలు తెల్లనూలును ఒకడబ్బునందుంచి తెచ్చి సర్బజోనా గారింటికివచ్చి యిట్లనెను.

దాసి—(తెచ్చినచేటనాయనయెదుటదించిసాగిలపడి) అయ్యాసోదినీత్తరించండి.

సర్బ— హూం (అని యేమోగొణుగుచు పెద్దపప్పునవ్వి) యిదా? రాజుగారి కూతురికి జొంత్రొ (ప్రయోగము) చేశాడు- అన్న- దివానూ- రాజన్నంతిని ఆయనమీదికే తలపడ్డావా?

దా— యేమిసామి- దివానుగారే గిల్లంగిపెట్టినారా.

సర్బ— అల్లబయిరాగిచేత పెట్టించినాడు.

ఇదియంతయు విని దాసి మిక్కిలి యాశ్చర్యమొంది నగరునకుబోయి రాణిగారితోచెప్పెను ఆమాట రాజుగారితోగూడ ఆమెచెప్పెను. రాజుగారాశ్చర్యము పొంది కొంతదడవుయోచించి యిది అబద్ధముగాని నిజముకాదని నిశ్చయించి మిక్కిలి కోపముతో సర్బజోనా యింటికిపోయి—

రా— యేమయ్యా- యెవరు ప్రయోగముచేశారు? సర్బజోనా యూరకుండెను అతనికిదివరలో సలహాయిచ్చినవారు ఆహా తప్పివచ్చెగదాయని కొంతగుగ్గలముతెచ్చి పొగవేసి యాపొగ సర్బజోనాయొక్క శరీరమంతయు ఒత్తించి వెనుకవెల్లగా గోరుతోగీచుచు పురికొల్పగానతడు హుం హుం హుం అనుచులేచి తల విసరుచు పెద్దపెద్ద కేకలువేయనారంభించెను.

రా— (దగ్గరనున్నవారితో) ఇప్పుడషగుడూ. ఆసంగతి.

పరిచారకుఁడు. (సర్బజోనాతో) స్వామియేమి, యేమిటి.

సర్బ— నేనెవరో యెరగరా. హుం, నేను ఘుంసరాసత్తిని- హీం, కుల్లాపభగ్గోదేవిని

పరిచా— రాజుగారికూతు—

464 (సశేషము) ఖండవల్లి రామచంద్రుఁడు.

ధర్మవతీవిలాసము. (౩౨౬-పుట శేషము.)

అదిచూచి యాజాలరులు "ఈ చెట్టే కొంపదీసినది. తెప్ప అడుగున యిది తగులుటచేతనే కుండలుపగిలిపోయినవి" అని విచారించుచు తమ ప్రాణములు దక్కించుకొని యొడ్డుచేరిరి. బండివాడిదియంతయు జూచుచున్నాడుగాని తానుజేయు నుపాయము లేకపోవుటచే నెడ్లనుమాత్రము దోలుకొని రెండవయొడ్డుజేరి, నెత్తినోరు గొట్టుకొని యేడ్చుచు నక్కడ నొకగ్రామమునందా యెడ్లనుగట్టియుంచి తానా యేటియొడ్డు కొంతమట్టుకు వెదకి శవములనైన గానక విసిగి తుదకు మరియేమిచేయగలనని దుఃఖించుచు మరునాడా యెడ్లను దీసికొని బయలుదేరి స్వగ్రామముజేరి యీ ఘోర వర్తమానము మల్లయ్యగారితో జెప్పెను. ఇంటియందున్న వారందరు గొల్లునయేడ్చిరి. మల్లయ్యగారు తన కుమారునికిని కోడలికి నుత్తరక్రియలుగూడ నెరవేర్చిరి.

అట్లు భీమారావు నదియందు గొట్టుకొనిపోవుచు దైవవశమున కొంతదూరము పోగా నక్కడ నదియొక్క యుత్తరపుతీరముననున్న యొకదొంకకు తగులుకొని యారోజంతయు తెల్లవారుదాక నట్లుండి మరునాడుదయమున మెల్లన కరచరణాదులల్లార్చి లేచి యిసుకనుజూచి తనప్రాణనాయకినిదలచి యిట్లని విలపించెను. హా దైవమా! యెంతకష్టము తెచ్చిపెట్టితివి. నాబహిః ప్రాణము లేకున్న నా ప్రాణములుమాత్ర ముండునా? అయ్యో! నావలెనదియు నెక్కడనైన చిక్కుకొనియుండును. అని యా యొడ్డంతయు వెదకివెదకి యొకచోట నొకశవమునుజూచెను. దానిపై చర్మము బొత్తిగా శిథిలమై మాంసము జంతువులచే భక్షింపబడి, కొన్ని నరములును అక్కడక్కడ కొంచెముమాంసమునుమాత్రముండెను. ఎముకల సంధులుమాత్ర మూడలేదు. భీమారావు ఆకట్టెనుబట్టుకొని తనభార్యయేయని యూహించి "హా దైవమా నా మనోహరినిట్లుచేసి నన్నుమాత్రము విడిచితివి. ఎంత యధర్మము జేసితివి? (శవమును జూచుచు) హా ప్రాణనాయకీ! నీవులేని గడియ యుగమై తోచునుగదా. నీతోడిదే యీలోకము. ఇదిగో నీతోవచ్చెదనుజూడుము. నాకు సిద్ధముగానున్న మైదునుండి తప్పించి నాప్రాణములనురక్షించిన నిన్నుజూచి చూచి యీ యేటికొప్పగించి యింకను బ్రాణాలతోనున్న నా మొండితనానికేమందును. అనుచు గుండెగొట్టుకొనుచు మొత్తుకొనుచు పెద్దపెట్టున నేడ్చెను. ఇట్లు కొంత తడవునకు కొంచెము తెలివిదెచ్చుకొని యీ యరణ్యరోదనముతో నేమికార్యమున్నదని దగ్గర యూరికిబోయి కొందరిసహాయమువల్ల నా శవమునకు దహనసంస్కారమాచరించి యక్కడనుండి బయలుదేరి నరసన్నపేట యను గ్రామముజేరి అక్కడ తన చేతి మురుగులమ్మి యొక బ్రాహ్మణ గృహమునందు బ్రవేశించి తనభార్యకుత్తరక్రియలుచేసి మిక్కిలి విచారముచేత మతి యించుకపోక వైరాగియై మతిపోయినవానివలె నూరూరు దిరుగుచుండెను.

ధర్మవతియు నానదికి దక్షిణకూలమున నొక యిసుకమేటిపై జిక్కుకొని మూర్ఛదేరి మెల్లన కాలుచేతులాడించి యారాత్రియెల్ల నానాశ్రమలనొందుచు నిట్లువిచింతించెను. "దైవమా నిన్నెంతో వేడుకొని వేడుకొని నీదయనొందిననాకు నేగోరినపురుషుని నాడు నీవే దయచేసి యిప్పుడు నీవేపుచ్చుకొంటివి. ఎప్పటికైన నాకాముఖము గనపడునా? అట్లు గనపడకున్న నాజన్మమేల." అని యనేకవిధముల విచారించుచు తెల్లవారినతరువాతలేచి తనవలె తనభర్తయు జీవించి యెక్కడనైననుండునాయని విచారించుచు నొక యుపాయమునుపన్నెను. సమీపముననొక చాకలిరేవు గనపడగా నక్కడకుబోయి యొక పొదచాటున డాగియుండి యీచాకలిదెప్పుడు వచ్చునాయని చూచుచుండ నదృష్టముచేత చాకలిదే యొక పెద్దగుడ్డలమూట తలకెత్తుకొని చేత నొకకుండలదొంతియుండిన చిక్కముబట్టి వెనుక దానికూతురొక యగ్గివెంటబెట్టుకొని వచ్చుచుండగా నేమో పెద్దగొంతుతో గొణగొణమాటలాడుచువచ్చి చాకిపొయ్యివద్ద గుభీమని గుడ్డలమూట నెత్తివేసి నిలువబడెను.

ధ— (లేచివచ్చి) ఏవూరే చాకలీనీది.

చా— అమ్మా మాది కలింగపట్టం. మీరెవురమ్మా?

ధ— నేనెవరైతేనేంగాని నాకు ఒక ఉపకారంచేస్తావా నీకు మహాపుణ్యాం వుంటుంది.

చా— ఏంటికాయ్యాలమ్మా సెప్పండి. తప్పకుండా శాస్తాను.

ధ— నావైపు చూశావా? నాక్కట్టుకోడానికి గుడ్డలేదు. నీకాకావలసినంత సొమ్మిస్తానుగాని మొగవాళ్లు కట్టుకోడానికితగిన మంచిపంచె, వోణీమంచివి రెండంగీలూ వొకతలపాగా చేతిరుమాలూ మడతచేసినవి తెచ్చియిస్తావా?

చా— ఇస్తానుగాని యేటిస్తావు. పిడికెడు రోపాలిస్తావా?

ధ— అలాగే యిస్తానుగాని ఎవరితోటీ చెప్పవుగదా—

చా— అమ్మయ్యా యెందుకు సెబుతానమ్మా—

ధ— ఈసంగతి ఎవ్వరికీ చెప్పనని నీచాకి ఒల్లపట్టుకోమ్మా—

చా—(అట్లా చాపరాయిపట్టుకొని) ఓనారాయణమూర్తీ! తండ్రీ యీమాట యెవ్వాళ్ళతోను సెప్పను—

ధ— అయితే తీసుకురా. నేనుచెప్పినబట్టలు- వేగిరం—

చాకలిది మంచిదేయని యింటికిబోయెను. అప్పుడు ధర్మవతి తన మొలనున్న రూపాయలుతీసి చేతబట్టుకొని చాకలిది తెచ్చినబట్టలు పుచ్చుకొని యా రూపాయలలో చాకలిదానిని పిడికెడు రూపాయిలుపుచ్చుకొమ్మనెను. అని యట్లు తనపిడి

కెడ్డు రూపాయలు పుచ్చుకొని మిక్కిలి సంతోషమును పొందెను. ధర్మవతి మిగిలిన అయిదురూపాయలును ముందువలెనే జాగ్రతచేసికొని, ఆబట్టలుకట్టుకొని పురుష రూపముతో బయలుదేరి యెక్కడనైన తనకాంతు డగుపడునాయని యూరూరు దిరుగుచుండెను. మూడువంతులు తనకాంతుడు జీవించియుండడను నపనమ్మకము చేతను జీవించియున్నను తనవద్ద లేకపోవుటచే తన యలంకారములు వ్యర్థములని యెంచియు ముక్కునందును చెవులందునున్నట్టి యాభరణములును చేతులయందలి గాజులు మొదలగునవియు కాళ్ళయందలి కడియములు మట్టియలు మొదలగునవియు మెడలోని కుత్తిగంటు మొదలగువస్తువులెల్ల తీసి జాగ్రతగాదాచెను. అయినను నిశ్చయముగా తనభర్త సంగతి తెలియనందున మంగళసూత్రము మాత్రముంచెను. ఇట్లు ధర్మవతి పురుషరూపముతో నూరూరుదిరుగుచు నొకరోజున పాలకొండయను పురము జేరి సాయంతనము మెరుగుమెరుగు ప్రొద్దుండగా రాజమార్గమునబోవుచు నొకగొప్ప శృంగారమగు నిల్లుచూచెను. ఆయింటివీధిగుమ్మములో నొక స్త్రీ నిలువబడజూచి యామె బ్రాహ్మణస్త్రీయని యూహించి యాయింట బసచేయవలయునని యాగుమ్మమునకెదురుగా వీధిలోనిలిచి చూచుచుండెను. ఆయింటి యజమానురాలు గిరుక్కున తిరిగి లోపలికివెళ్ళిపోయెను. ధర్మవతి యింకను ఆలోచించుచు నిలిచియుండగా అదివిని లోపలినుండి యొకదాసివచ్చి "పంతులుగారూ లోపలికి దయసెయ్యమన్నారు" అనెను. అదివినిలోపలికివెళ్ళగా దాసిది తిన్నగా గదిలోనికి త్రోవజూపెను. గదిలో నొకకుర్చీ మీద గూర్చుండియుండగా మొదటజూచిన స్త్రీవచ్చి పళ్ళెమునందు పాందాను మొదలగునవియుంచి తెచ్చి యక్కడనున్నబల్లపైబెట్టి తాంబూలముచుట్టుచు "బహుకాలమునకు తమదర్శనం" అనెను.

ధర్మవతి అంతయుజూచి యది సానియని తెలిసికొనుటయేగాక, తనవంటి వాడొకడు దీనిస్నేహితుడున్నాడనియు నూహించి, తానట్టిస్థలమున ప్రవేశించినందుకుమనమున కొంచెమువిచారించి, అయిననేమాయెనని ధైర్యమవలంబించి, "అవును" అనెను.

సా — అయినా నన్ను యీపాటి మరచిపోయియుంటారు. (చిన్ననవ్వుతో) నాలాటివాళ్ల నెందఱని చూసుంటారోమీరు.

ధ— ఆఁ! ఎందుకు మరచిపోతాను. మరచిపోతే యిప్పుడు నీయింటికెందుకొస్తాను. నేనాలాగు మరవనుసుమా.

సా— మీపెళ్ళికి నేను మేళంవచ్చేసరికి మీరు బాల్యులు. అయినా నాతో పరిచయంమాత్రం చేశారు. నాకుకూడా అప్పటికి చిన్నతనమేసుమండీ. అయితే అప్పటినుంచీ నేను "ఈయన యెప్పటికైనా పెద్దవాడయి నన్ననుగ్రహించునా. యీ

నాకోర్కె యెప్పటికి నెరవేరుతుంది?" అని అనేకవిధాల దైవాన్ని ప్రార్థిస్తూవుండగా యీనాటికి మీకు దయ నామీదకలిగింది.

ధ— (దానిమాటలవల్లనే అది యపోహపడ్డసంగతి స్పష్టముగా తెలిసికొని) అవును నేనుకూడా అలాగేయూహించి నీమీది మనస్సుతిప్పలేకపోవడంచేత యీనాటికి నీయింటికి వెళిపోయివచ్చినాను

సా— మీవూళ్ళో వెంకటరావుపంతులుగారు బాగావున్నారా. కళింగపట్నం యెప్పుడు బయలుదేరినారు.

ధ— నేను బయలుదేరి నాలుగురోజులైనది. వెంకట్రావు బాగావున్నాడు.

సా— నాకేమైనా కబురులుచెప్పినారా (అని తాంబూలమందిచ్చెను)

ధ— నేనాయనతో చెప్పివచ్చినాననుకున్నావా యేమిటి. నాటినుంచీ నీమీద మనస్సుతగిలియుండడంచేత నావాళ్ళతోగూడా చెప్పకండాదొంగతనంగాపారిపోయి వచ్చినాను. నేను వచ్చినానన్నసంగతి యెవరితోను చెప్పకుమా. మరివకసంగతి. (తిరిగి చూచి) యిక్కడ యెవరూ లేరుగదా. అదియెవరు మీతల్లికాబోలును. అవతలికి వెళ్ళమను. (అది వెళ్ళిపోయినతరువాత) ఇలారా (దగ్గరకురానిచ్చి, చెవిలో) నేను యిప్పుడు శక్తిపూజ చేస్తూవున్నాను. ఎందుకా, నీకోసమేసుమా. యీపూజ సాంతమయితే యీరాజుగారిదగ్గిర దివాన్గిరీ అవుతుంది. అప్పుడు నువ్వూనేనూగూడి అతి ఖులాసాగావుండవచ్చును యీసంగతి యెక్కడైనా బయలుపడితే నీకొంపమునిగిపోతుంది.

సా— అమ్మయ్యో! తెలియనిస్తానా అయితేమీకు దివాన్గీ నిజంగాఅవుతుందా? అయితే నన్నేలాగ ఆదరిస్తారో చూతాం—

ధ— అయ్యో నువ్వునాబహిఃప్రాణమవు. నిన్నువిడువను. మరియొకసంగతి. నీవు నాకొకయిల్లు జాగ్రతచెయ్యవలెను. ఆయింటి పెరటిగోడలు మిక్కిలి యెత్తుగా నుండవలెను. ఆపెరటిలో మంచి నీళ్ళనుయ్యి యుండవలెను. పెరటిలో మరుగుదొడ్డియుండవలెను శక్తిపూజసంబంధమయిన కార్యములు పెరటిలోగాని యింట్లోగాని యేమిచేసినా రెండోవాళ్ళకు తెలియకుండావుండవలెను. వీధికొకసావిడివుండవలెను వీధితలుపు ఒక్కటి లోపలగడియవేసితే యిల్లూ పెరడూ అంతాజాగ్రతపడిపోవలెను.

సా— ఓ ఆలాటియిల్లు నూపొరుగుసేవుంది. దాని అద్దె యెంతైనా నేనే యిస్తాను. యీ దీక్షచేతేనా, తలపెంచుకున్నారు.

ధ— అవును. యిప్పుడు తాంబూలంకూడా వేసుకోను. రేపటికీయిల్లు తయారు అవుతుందా. యీరాత్రి యెలాగో ఒకలాగు మీసావిట్లోనే పడుకుంటాను. తెల్లవారేసరికి ఆయింట్లో ప్రవేశిస్తాను.

సా— అలాగే యిప్పుడే ఆయిల్లు మాట్లాడుతాను.

అని పైకివెళ్ళి యీయింటితాళముతెచ్చి నౌకరులచేతికిచ్చి యిల్లుబాగుచేయుడని నియమించెను

సా— పంతులుగారూ. యీరాత్రి మీభోజనంమాటే?

ధ— నేను దీక్షలోవున్నాను. రెండవపూట భోజనంచెయ్యను ప్రస్తుతము స్త్రీలనుముట్టను. నన్నుముట్టుకు కొంతకాలముతాళు. మీసావిటిలో యీరోజుమాత్రం నాకు పక్క వేయించు.

అట్లు సావిడియందు పక్కవేయించుకొని ధర్మవతి పండుకొనెను. సాని యింటిలోనికిబోయి భోజనముచేసివచ్చి పంతులుగారివద్ద గూర్చుండెను.

ధ— నేను నీపేరుమాత్రం మరచిపోయినానుసుమా. క్షమించు.

సా— అయితేనేమి. నాపేరు ఇందువదన. అప్పుడు మిమ్మల్ని పెళ్లికొడుకు పెళ్లికొడుకు అనడమేకాని మీపేరు వాడుకలేదు. అందుచేత మీపేరు నేనెరుగను సుమండీ. క్షమించండి.

ధ— నాపేరు ధర్మారావు. యీగ్రామం విశేషాలు చెప్పుమా.

సా— యీపట్నపు రాజుగారు మహామంచివారు. గాని వ్యవహారం అంతా దివానేచెయ్యడం. ఆయన చిత్తానికి కోపంవస్తేసరి యెంతమంచివాడినైనా బట్ట తీయించివేస్తాడు.

ధ— దివాను యెవరు. వారింటిపేరేమి?

సా— వారు మీపంతుళ్ళవారే భమిడిపాటి గోపాలరావు పంతులుగారు. ఆయనకొమార్తె రాజుగారికొమార్తెకూడా మన యింటియెదురుగా వున్న కామశాస్త్రులుగారింటికి చదువుకునేటందుకువస్తారు. రేపు మీరు చూడవచ్చును. ఆపిల్ల లిద్దరూకూడా మహాబాగుంటారండీ.

ధ— రాజుగారికెందరుపిల్లలు. దివానుకెందరుపిల్లలు.

సా— రాజుగారికొకకొమార్తె. ఆవెనుక చిన్నపిల్లవాడొకడు. దివానుగారికి వొక్కకుమార్తెమాత్రమే. పాపం ఆపిల్లతల్లి మహాయోగ్యురాలు. ఆవిడెనుచూస్తే పెనిమిటికి కిట్టదు. యిప్పుడు రెండోపెళ్లిభార్యా వచ్చినతరువాత బొత్తిగా పెద్దభార్య మొగంచూడడం సహా మానివేశాడు.

ధ— ఆపిల్లనుచూస్తే తండ్రికిసమాధానమేనా.

సా— యేమిటో సాధారణం. సమాధానంలేనట్టే

ధ— యిద్దరు భార్యలనేమని పెళ్ళాడుతారో మూర్ఖులు.

సా— యిద్దరుభార్యలేమిటి. ఆయన చెరపనిసంసారిలేడు. సంసార్లేగాని సానులంటే ఆయనకు సమాధానంలేదు. రాజుగారు మంచిరసికులు. సానులనేగాని సంసార్లనుముట్టరు. ఆవేపుకన్నెత్తిచూడరు.

ఈరీతిగా నిద్దరు కొంతరాత్రివరకు మాటలాడుచుండిరి. గ్రామము వృత్తాంత మంతయుజెప్పి యాబోగముది సెలవుపుచ్చుకొని తనగదికిబోయెను. అట్టి స్త్రీలకు దెలియని గ్రామవృత్తాంతములుండవుగదా.

మరునాడుదయమున సాని చూపించిన గృహమునందు ధర్మారావు అను కపటి ప్రవేశించి యదిపంపించుచున్న సామానులతో వంటచేసికొని భోజనముచేయుచు కొంతకాలముండెను. రాజమంత్రులకొమార్తె లిద్దరును తమ గురువుగారింటికివచ్చుచు విద్యాభ్యాసము చేయుచుండుటకనిపెట్టుచుండెను. ఒకరోజున ధర్మారావు భోజనము చేసి కొంచెముసేపు పండుకొనిలేచి తనకిదిసావిడియందు గూర్చుండియుండగా ముందున్న యింటిసావిడియందొక మధురస్వరముతో రుక్మిణీకళ్యాణమందలి పద్యములు వినవచ్చెను. అవి విని మిక్కిలి యానందమొంది చదువుచున్నది రాజకుమారి యని గ్రహించి యామె చదివివిడచినపద్యము తరువాత పద్యము మిక్కిలిరమ్యమగు కంఠస్వరముతో జదివెను. అదివిని రాజమంత్రిపుత్రికలు ఆశ్చర్యమునొంది అప్పుడు తమగురువుదగ్గరలేనందున పైకివచ్చి ఎవరుచదివిరో యనుకొనుచు నిటునటు జూచు చుండిరి ధర్మవతి యదియెరిగి మరియొకపద్యము జదివెను. ఆపడుచులాపద్యమువిని మరియక్కడ నిలువలేక తిన్నగా ధర్మవతివద్దకువచ్చి గూర్చుండిరి. ధర్మవతి యాకన్యలను బుజ్జగించి వారభ్యసించుచున్న విద్యయందు కొంతప్రసంగముచేసెను. ఈబోధలకు ఆకన్యలు మిక్కిలి సంతసించి యంతటినుండి ప్రతిదినమును ఆసమయమునందేవచ్చి కూర్చుండుచుండిరి ఇట్లు ధర్మవతికిని ఆకన్యలకును అతిమైత్రి సంభవించెను. ఒక రోజున ఆపిల్లలిచ్చటికివచ్చుటకాటంకమయినయెడల ఎంతో విచారించుచు మరునాడు వేగముగావచ్చి క్షమార్పణచేసికొందురు. ఇట్లు కొంతకాలము గడచెను. రాచకొమార్తెకు యౌవనము వచ్చుచుండుటజూచి యామెతల్లి కొమార్తెనుబిలిచి “అమ్మా యిక నీవభ్యంతరమందిరప్రవేశముగమ్ము. గురువుగారికి గురుదక్షిణయిమ్ము’ అనిచెప్పెను. అందుకు రాచకొమార్తె తండ్రిగారియనుజ్ఞయుబొంది మరునాడుదయమున గురువు గారికై యొక పళ్ళెరమున చీరె పంచెలచాపు మొదలగువస్త్రములుంచి యాచీరెపై రు ౧౧౬లుంచి పట్టించుకొని వెనుక దివానుకూతురు వచ్చుచుండ నేతెంచి గురువుగారికి సమర్పించి, తనకు తనవారుచెప్పినసంగతినివేదించి, నమస్కరించి, యాయనచేయు నాశీర్వచనములకానందించి, ధర్మవతియింటికరుదెంచి, సావిడియందు గూర్చుండి పిలి

చ్చెను ధర్మవతి పైకివచ్చి కూర్చుండి యిట్లనెను

ధ— ఇదేమి. యీరోజున నిట్టిసమయమందువచ్చినారు.

రా- కు- అయ్యా యేమనిచెప్పను. మా తలిదండ్రులు నన్నంతఃపురమందు ప్రవేశింపుమన్నారు. మాగురువుగారి గురుదక్షిణ యిప్పుడే సమర్పించినాను. ఇంతటి నుండి తమదర్శనము దొరకదని యెంతయు విచారించుచున్నాను. ఇందుకాలోచన యేమియు పాలుపోదు.

ధ— అయినచో నొకయుపాయము చెప్పెదనట్లుచేయుము (అనియొకయుపాయము సవిస్తరముగాజెప్పి మంత్రికుమారినిజూచి) నీవుచిన్నపిల్లవు. ఎక్కడనైన దెలియనిచ్చెదవుసుమా.

మం- కు- అమ్మయ్యా. యిలాటిమాటలు చెబ్తానా.

రా- కు- అయ్యా యీపిల్ల నాప్రాణసమాన- మీయెడల నేనెంతటి భక్తిగల దాననో అంతకంటె యెక్కువభక్తి యీమెకుగలదు. చిన్నపిల్లయైనను మంచి బుద్ధిమంతురాలు. ఈరహస్యము బయలుచేయదు.

ఇట్లు ముగ్గురున్నుకూడ బలుకుకొని సంతోషించుచు లేచి యెవరియిండ్లకు వారు చనిరి. ధర్మారాయుడుగారి శక్తిపూజ యొకనాటికొకనాడు వృద్ధియగుచుండెను. రోజుకు రెండడ్డలకుంకుమయు పావుసేరుగుగ్గులమును నాలుగైదుతులముల కర్పూరము మొదలగునవియు వ్యయపడుచుండెను. ఎప్పుడు చూచినను ఉదయమును సాయంకాలము నాయింటిలోనుండి గుప్పున గుగ్గులధూమవాసనలు వచ్చుచుండు. ఆయా వేళలయందు జేగంట ఆడంబరముగా మ్రోగుచుండును. ధర్మారాయుడుగారుపైకివచ్చునప్పుడు ముఖమందలి పెద్దబత్తెగానుండు రక్తచందనపు రేఖలును భ్రూమధ్యమున పెద్ద కుంకుమబొట్టునుజూచి లోకులందరు నీయన యెంతగొప్పవాడోయని మంత్రించిన భస్మముతీసికొని వెళ్లువారును, శక్తిపూజచేసిన కుంకుమ పుచ్చుకొని పోవువారును, రక్షరేకులు వ్రాయించుకొని పోవువారును, పాలుతెచ్చియిచ్చువారును, గుగ్గులము, హారతికర్పూరము, రక్తపుష్పములు, పత్రియుదెచ్చి సమర్పించువారును, తమకార్యములవిషయమై ప్రశ్నలడుగువారునైయుండిరి. ఇందువదన మాత్రము ప్రతిదినమును రాత్రి యెవ్వరికిని దెలియకుండవచ్చి దర్శనముచేసి "వేగము దీక్షసమాప్తిచేయండి. మనము తలంచినకార్యం కావలెనుసుమండీ" యని జెప్పుచుండును. "చూచుకొమ్ము కొద్దికాలములోనే కానున్నది కాకపోవునా" అని ధర్మవతి చెప్పుచుండును. ఇట్లు కొన్నిరోజులు గడచినతరువాత, రాజుగారి కుమార్తెకు వెఱ్ఱియెత్తినదని యొక వాడుక పుట్టెను. నగరులోని కనేకవైద్యులను భూతవైద్యులను వెళ్ళుచు చూచి మాచేత

గావని తిరిగివచ్చువారును, కొందరు కుమర్తమని పూనకొని తుదకు వ్యర్థులనిపించుకొని వచ్చువారును, ఇట్టిరోగమెప్పుడును జూడలేదనువారునునైయుండిరి ఆగ్రామమున ను “సర్వజ్ఞుడు” అని యర్థమిచ్చెడు ‘సర్వజోణా’ యని పేరుపెట్టుకొని, భూతములను వదలగొట్టుట ప్రశ్నలుచెప్పుట మొదలగువానివల్ల కాలముగడుపుచు ధనమార్జించుచుండు నొక వైదికబ్రాహ్మణుడుగలడు. వారింటికొకరోజున ఆగ్రామమందలి దుర్మార్గులు కొందరువచ్చి అయ్యా మీకొక్క యుపకారము చేసెదము రండని పిలిచి కొన్ని రహస్యములుచెప్పి యందుకుదగిన ప్రయత్నము మేము చేయించితిమని చెప్పి పోయిరి ఆమరునాడు రాజుగారి దాసి యొకతె చేటలో రెండడ్లు బియ్యముబోసి యెఱ్ఱపూలు నల్లపూలు పచ్చపూలు తెల్లపూలును ఒకడజనునందుంచి తెచ్చి సర్వజోణాగారింటికివచ్చి యిట్లనెను.

దాసి—(తెచ్చినచేటనాయన యెదుటుంచి సాగిలపడి) అయ్యా సోదిచిత్తగించండి.

సర్వ— హూం (అని యేమోగొణుగుచు పెద్దనవ్వునవ్వి) యిదా? రాజుగారి కూతురికి జోంగ్రో (ప్రయోగము) చేశాడు- అన్న- దివానూ- రాజన్నంటిని ఆయనమీదికే తలపడ్డావా?

దా— యేమిసామి- దివానుగారే పిల్లంగి పెట్టినారా.

సర్వ— అల్లబయిరాగిచేత పెట్టించినాడు.

ఇదియంతయు విని దాసి మిక్కిలి యాశ్చర్యమొంది నగరుకుబోయి రాణిగారితోచెప్పెను. ఆమాట రాజుగారితోగూడ ఆమెచెప్పెను. రాజుగారాశ్చర్యము పొంది కొంతవడవుయోచించి యిది అబద్ధముగాని నిజముకాదని నిశ్చయించి మిక్కిలి కోపముతో సర్వజోణా యింటికిపోయి—

రా— యేమయ్యా- యెవరు ప్రయోగముచేశారు? సర్వజోణా యూరకుండెను అతనికిదివరలో సలహాయిచ్చినవారు ఆహా తప్పివచ్చెగదాయని కొంతగుగ్గులముతెచ్చి పొగవేసి యాపొగ సర్వజోణాయొక్క శరీరమంతయు పట్టించి వెనుక వెల్లగా గోరుతోగీచుచు పుటకొల్పగానతడు హుం హుం హుం అనుచులేచి తల విసరుచు పెద్దపెద్ద కేకలువేయనారంభించెను.

రా— (దగ్గిరనున్నవారితో) ఇప్పుడడుగుడు ఆసంగతి.

పరిచారకుడు. (సర్వజోణాతో) స్వామీయేమి, యేమిటి.

సర్వ— నేనెవరో యెరుగుదు హుం, నేను ఘుంసరాసత్తిని- హిం, కల్లాడ భగ్గోదేవిని

పరిచా— రాజుగారికూతు—

464 (సశేషము) ఖండవల్లి రామచంద్రుడు.